



19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

శనివారం 03-01-2026 పేజీలు : 20


2వ పేజీలో

## స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల జీతాలకు ఎసరు?



- జీతాల విషయంలో యాజమాన్యం నిర్ణయంపై ఆగ్రహం
- జనవరి నెల వేతనాల విషయంలో ఆసక్తికర పరిణామాలు
- యాజమాన్యం నిర్దేశించిన ప్రకారం వంద శాతం ఉత్పత్తి చేసిన జీతాల కోత..!
- ఉద్యోగుల పట్ల కక్ష సాధింపు ధోరణి పై మండిపాటు

## ప్రాణాలకు కాపలా....!

- వైజాగ్ బీచ్‌కు సరికొత్త రక్షణ కవచం
- సేఫ్ బీచ్ - సేఫ్ వైజాగ్ మిషన్లు ఏర్పాటు
- పర్యాటకుల కు భద్రత మాకు ముఖ్యం

\- సీపీ శంఖబత్రబాగ్చి



6వ పేజీలో




## భీమిలి టీడీపీలో భగ్గుమన్న విభేదాలు!!

- పెదనాగమయ్యపాలెంలో ఇరు పార్టీల మధ్య ముదిరిన వివాదం!
- ఎమ్మెల్యే గంటా ముందు పెట్టిన పంచాయతీలు

2వ పేజీలో

## స్టాండింగ్ కమిటీలో అభివృద్ధి పనులకు ఆమోదం



6వ పేజీలో

## బెల్టుకు బెండు తీస్తున్న టాస్క్‌ఫోర్సు

- మధురవాడ అడ్డాగా బెల్ట్ జోరు..
- 24/7 మద్యం కు మందుబాబు ల క్యూ..!

3లో





## యలమంచిలిలో "మిషన్ పునఃవనం" కు శ్రీకారం



- ఎమ్మెల్యే విజయ్ కుమార్
- అభివృద్ధి లో ఎమ్మెల్యే ముందడుగు
- అభివృద్ధితో పాటు ప్రకృతి పరిరక్షణకు దిశానిర్దేశం

(వార్త 7వ పేజీలో)

# స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల జీతాలకు ఎసరు..?

**ఈ విధానం రాజ్యాంగబద్ధం కాదని కార్మికుల ఆందోళన**
**డబుల్ ఇంజన్ సర్కార్ పై విమర్శలు**

**గాజువాక, జనవరి 02, మేజర్‌న్యూస్:** స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు సమస్యలు తప్పడం లేదు. స్టీల్ ప్లాంట్ యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరు ఉద్యోగులకు ఇబ్బందికరంగా మారింది. యాజమాన్యం ఏకపక్ష నిర?యాలు తీసుకుంటూ ఉద్యోగుల ఉసురు పోసుకుంటుంది. గత పదేళ్ల నుంచి స్టీల్ ప్లాంట్ సమస్యల వలయంలో చిక్కుకుంది. నష్టం బూచి చూపి ఇప్పటికే వేలాదిమంది కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించడం జరిగింది.అలాగే విఆర్‌ఎస్ ద్వారా చాలామంది పర్మినెంట్ ఉద్యోగులు తప్పుకుండా జరిగింది. దీంతో ఉద్యోగుల సంఖ్య తగ్గిపోవడంతో వారిపై పని భారం మరింత పెరిగింది. కొత్త నియామకాలు చేపట్టకుండా ఉద్యోగులపై యాజమాన్యం మరింత పని భారాన్ని పెంచింది. అక్కడితో ఆగకుండా ఉత్పత్తి ఆధారంగా జీర్తలిస్తామంటూ చెప్పి ఉద్యోగులను బెదిరించడం జరిగింది. చెప్పినట్టుగానే యాజమాన్యం అన్నంత పని చేస్తూ వస్తుంది. గత డిసెంబర్ వరకు ఉత్పత్తి ఆధారంగా జీతాలు ఇచ్చిన స్టీల్ ప్లాంట్ యాజమాన్యం నేడు ఉద్యోగులు కష్టపడి ఉత్పత్తి ఎక్కువ చేసిన సరే పాత నిబంధనలు పాటిస్తూ మళ్లీ ఉద్యోగుల జీతాల్లో ఎసర పెట్టింది. ఉత్పత్తి ఎక్కువ సాధించిన సరే దానికి తగినంత జీతం ఇవ్వకుండా తక్కువ జీతం జనవరి నెల ఇవ్వడంతో ఉద్యోగుల ముఖాలలో ఆనందం కనిపించలేదని తెలుస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న కేంద్ర ప్రభుత్వ సంస్థలలో ఎక్కడ కూడా ఉత్పత్తి ఆధారంగా ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. కానీ ఆ నిబంధన ఒక్క విశాఖ స్టీల్ ప్లాంట్ కు మాత్రమే వర్తింపచేయడంపై విమర్శలు వస్తున్నాయి. కార్మిక సంఘాలు కూడా దీనిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇక కార్మికులైతే శ్రమ దోపిడి చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్టీల్ ప్లాంట్ యాజమాన్యం ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహిస్తూ ఉండటంపై కార్మికులు కూడా మండిపడుతున్నారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఉండదని కూటమి నేతలు తేల్చి చెప్పారు. కానీ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల కు పూర్తిస్థాయిలో జీతం వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తీసుకురావడంలో విఫలమైందంటూ కార్మిక సంఘాలు ధ్వజమెత్తుతున్నాయి. ఈ క్రమంలో ఉద్యోగుల జీతాల విషయంలో యాజమాన్యం తీసుకుంటున్న నిర?యాల పై కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా జనవరి 1న వేతనాల విషయంలో ఆసక్తి కర పరిణామాలు చోటు చేసుకున్నాయి.విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు కొత్త సంవత్సరం ప్రారంభం రోజున ఆనందం లేకుండా పోయింది. యాజమాన్యం నిర్దేశించిన ప్రకారం వంద శాతం ఉత్పత్తి తీసినా పాత సీఎండీ సక్సేనా ఉద్యోగులకు పూర్తి జీతాలు ఇవ్వకుండా కోత పెట్టారు. అవి కూడా ఒకటో తేదీన ఇవ్వకుండా చేశారు. ఆయన ఎంఓఐఎల్‌లో డిసెంబరు 31న పదవీ విరమణ చేశారు. అక్కడ వేడుకల కోసం ముందుగానే వెళ్లిపోయారు. నవంబరు నెల మాదిరిగానే డిసెంబరు నెలకు కూడా ఉత్పత్తి ఆధారిత జీతాలే ఇవ్వాలంటూ ఉత్తర్వులు ఇచ్చి వెళ్లిపోయారు. వాస్తవానికి డిసెంబరులో ఉద్యోగులు అనేకసార్లు లక్ష్యానికి మించి ఉత్పత్తి తీశారు. అయితే కొన్ని విభాగాల్లో తగిన వనరులు లేక అందుబాటులో ఉన్నంత మేరకు ఉత్పత్తి సాధించారు. దాంతో ఒక్కో విభాగానికి ఒక్కోలా జీతాలు ఇవ్వడానికి ఏర్పాట్లు చేశారు. బ్లాస్ట్ ఫర్నేస్ విభాగాల్లో పనిచేసే వారికి 96 శాతం ఇస్తున్నట్లు సమాచారం రోలింగ్ మిల్స్‌లో పనిచేసే వారికి 82 శాతమే ఇవ్వడానికి పత్రాలు తయారుచేశారు.కాగా, నాణ్యమైన కోక్ అందుబాటులో లేక,ఆ విభాగంలో పుషింగ్స్ తగ్గిపోతున్నాయి. దాంతో వాయువులు కూడా తక్కువగా వస్తున్నాయి. ఆ మేరకు రోలింగ్ మిల్స్ అన్నింటినీ కాకుండా ఒకసారి నాలుగు, మరోసారి ఐదు చొప్పున నడుపుతున్నారు. దాంతో అక్కడ వంద శాతం ఉత్పత్తి రాలేదు. పనిచేయడానికి ఉద్యోగులు ప్లాంటులోనే పూర్తి సమయం ఉన్నా, వాయువులు లేక వీలు కాలేదు. దానికి లక్ష్యం మేరకు ఉత్పత్తి లేదంటూ వారి జీతాల్లో కోత పెట్టారని ఉద్యోగ సంఘ నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ విధానం రాజ్యాంగబద్ధం కాదని, డిపార్టుమెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ (డీపీఈ) ఫిర్యాదు చేశామని, అక్కడి నుంచి వివరణ కోరినా, ఇక్కడి సీఎండీ పదవీ విరమణ చేస్తున్న నేపథ్యంలో వాటిని ఖాతరు చేయకుండా ఉద్యోగుల పట్ల కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించి, ఉత్పత్తి ఆధారిత జీతాలే మళ్లీ మంజూరుచేశారని వాపోతున్నారు. దీంతో, కొత్తగా వచ్చే సీఎండీ పైనా



ఉద్యోగులు భారీ ఆశతో ఉన్నారు. దీంతో రానున్న రోజుల్లో ఎలాంటి నిర?యాలు తీసుకుంటారనేది కీలకంగా మారుతోంది.

## పూర్తిస్థాయిలో జీతాలు ఇవ్వాలి..

స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు పూర్తిస్థాయిలో జీతాలు ఇవ్వాలంటూ స్టీల్ ప్లాంట్ సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటు చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను కార్మిక సంఘాలు, కార్మికులు తమ ఆందోళన ద్వారా అడ్డుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలను ద ృష్టిలో పెట్టుకొని కార్మికుల జీతాలలో కోత విధిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్టు ఆరోపించారు. ఇది సమంజసం కాదని కార్మిక సంఘాల నేతలు ధ్వజమెత్తుతున్నారు. పూర్తిస్థాయిలో ఉత్పత్తి సాధించినప్పటికీ కూడా జీతాలలో కోత విధించడం సబబు కాదన్నారు. ఈ విధంగా జీతాలలో కోత విధిస్తే ఉద్యోగులు స్టీల్ ప్లాంట్ వ్యతిరేకంగా ఆందోళన చేపట్టకుండా ఉంటారనే ఆలోచనతో ఇలా వ్యవహరించడం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. ఇది సరైనది కాదని అంటున్నారు.ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు జీతాల విషయంలో న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# భీమిలి కూటమిలో భగ్గుమన్న విభేదాలు!!

**భీమిలి, జనవరి 02, మేజర్‌న్యూస్:** విశాఖ భీములి నియోజకవర్గంలో తెలుగుదేశం,జనసేన పార్టీలలో విభేదాలు తారాస్థాయికి చేరాయి. జన సైనికులను అవసరం ఉన్నపుడు వాడుకుని తరువాత తీసి అవతల పారవేసే పరిస్థితి నెలకొందనే వాదనలు ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్నాయి.దాదాపు అన్ని చోట్ల జనసేన నేతలు, కార్యకర్తలు ప్రధానంగా ఇదే సమస్య ఎదుర్కొంటున్నారనే అసంతృప్తి సెగలు రేగుతున్నాయి!!కూటమి ప్రభుత్వ కార్యక్రమాల లో కనీస మర్యాదకూడా జనసేన కు దక్కడం లేదని జన సైనికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.టీడీపీ నేతలు వలన జనసేన నేతలు, కార్యకర్తలు కు కలుగుతున్న పరాభవాలు వేలల్లో ఉన్న అక్కడక్కడా అరా కొర విభేదాలు బయటకు వస్తున్నట్లు తెలుస్తుంది.అలా అరా కొర బయటకు వచ్చిన విభేదాలు లో ఒకటి భీమిలి మండలం పెదనాగమయ్య పాలెం లో ఇరుపార్టీ ల మధ్య వివాదం ఎమ్మెల్యే గంటా సాక్షి గా వెలుగు చూసి చివరకి పంచాయతీ వరకు చేరుకుంది.శుక్రవారం ఉదయం గ్రామం లోని నూతన ముగా నిర్మించిన పోలమ్మ తల్లి ఆలయం ప్రారంభోత్సవ పూజా కార్యక్రమం లో హాజరై న అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నూతన ముగా ప్రవేశ పెట్టి న పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమం అనంతరం బయట కు వచ్చి కారు ఎక్కే సమయం లో అదే గ్రామానికి చెందిన జనసేన మండల స్థాయి నేత గంటా వద్ద తమ కు జరుగుతున్న అవమానాలు అన్ని మోర పెట్టుకున్నారు. దానికి స్పందించి న గంటా టీడీపీ నేత పరశురామ్ ను వివరణ కోరగా బొడ్డు రాజు అనే నేత,జనసేన వర్గీయలు,వైసీపీ నేతలు కలిసి పనిచేస్తున్నారని,జనసేనే వైసీపీ -వైసీపీ నే జనసేన అని వారిది విడదీయలేని బంధం అంటూ చెప్పు కొచ్చారు. ఇలా రోడ్డెక్కితే పార్టీ పరువు పోతుందని ఇరువురు సరి చూసుకోవాలని చెప్పిన వినని టీడీపీ నేత జనసేన పై గంటాకు తనదైన శైలి లో తిరిగి ఫిర్యాదు చేశారు.జనసేన నేతలకు పవన్ కళ్యాణ్ పొత్తు కోసం చాలాసార్లు మాటలు దృష్టిలో ఉంచుకొని,ఈ విషయం బయటకి చెపితే తిరిగి తమకే అక్షింతలు పడతాయని మింగలేక కక్కలేక సతమతం అవుతూ నరకయాతన అనుభవిస్తున్నారు.తమకు దక్కాల్సిన కనీస



గౌరవం దక్కితే చాలని జనసేన నేతలు భావిస్తున్నా, ఎక్కడ వీరికి పార్టీ కార్యక్రమాలు లో వీరికి అవకాశం ఇస్తే,జనం గుండెల్లో స్థానం సంపాదించేస్తే రేపు అన్న రోజు ఏకు మేకై కూర్చొని అన్నింట్లో వాటాలు అడుగుతారని భయం తో వారిని పక్కన పెడుతున్నట్టు తెలుస్తోంది.టీడీపీ ప్రభుత్వం కు జనసేన నేత పవన్ కళ్యాణ్ వెన్ను నిలిచి టీడీపీ పార్టీ ని అధికారం లోకి తీసుకు వస్తే, వారి వంకర బుద్ధి పోనిచ్చుకోని తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నేతృత్వం లోని తెలుగు తమ్ముళ్లు జనసేన కు వెన్ను పోటు పొడుస్తూ పొత్తు ధర్మాన్ని మరచి ప్రవర్తిస్తున్నారని,దీనివల్ల దిగువ స్థాయి జనసేన నేతలు, కార్యకర్తలు అవమానాలు భరిస్తూ కుంగి పోతున్నట్లు తెలుస్తుంది.టీడీపీ పార్టీ ఆణువంశిక ధర్మమే వెన్నుపోటు అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ఎందుకు అర్థం కావట్లేదు అని తమలో తాము రగిలి పోతున్నారు.అధిష్టానానికి చెబితే తిట్లు తప్ప,న్యాయం జరిగే పరిస్థితులు ఎక్కడ లేవని పవన్ కళ్యాణ్ స్టేట్ మెంట్లు చుస్తే ఎవ్వరికయినా ఇట్టే అర్థం అయిపోతుంది.పొత్తు ధర్మం లో భాగంగా ముఖ్య నేతలకు పదవులు ఇచ్చి దులుపుకుంటే గ్రామ స్థాయిలో సగటు కార్యకర్తలు వేదన అధిష్టానముకు ఎందుకు పట్టదు అని కుమిలి పోతున్నారు.జెండా కూలీలుగా మిగిలి పోవడం తప్ప ప్రజలు లో నాయకుకులుగా గుర్తింపు రావడం ఈ కూటమి ప్రభుత్వం లో టీడీపీ అవకాశం ఇవ్వదని భావించి న కొందరు జనసేన అభిమానులు కొందరు తటస్థులుగా మారిపోతుండగా,మరికొందరు వేరే పార్టీ లోకి వెళ్లి పోయందుకు సరి అయిన సమయం కోసం వేచి చూస్తున్నారు.ఇదే కొనసాగితే దగ్గర లో వచ్చే ఏ ఎన్నికలు లో అయినా ఈ విభేదాలు తార స్థాయికి చేరుకొని పూర్తిగా జనసేన ఖాళీ అయ్యే పరిస్థితి దగ్గర లోనే ఉందని జన సైనికులు భావిస్తున్నారు. మరీ ముఖ్యంగా డిసెంబర్ 26వ తేదీన గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పద్మనాభంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి కూడా జన సైనికులకు ఆహ్వానం అందక తీవ్ర నిరాశకు గురైనట్లు తెలుస్తుంది. పద్మనాభం మండలానికి సంబంధించిన జనసేన మండల అధ్యక్షుడు, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు పద్మనాభం మండలానికి చెందిన కూటమి నాయకులలో ముఖ్య నాయకుడు అయినప్పటికీ ప్రభుత్వ కార్యక్రమాలలో తనకు దక్కవలసిన కనీస గౌరవం కూడా దక్కట్లేదని కురుమిన రామస్వామి నాయుడు జనసైనికులతో చర్చించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా శుక్రవారం ఆనందపురం మండలంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి కూడా జన సైనికులను మరోసారి పక్కన పెట్టారని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. జనవరి 1వ తేదీన భీమిలి నూతన జోనల్ కార్యాలయం ప్రారంభం కార్యక్రమంలో కూడా భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు కి చేదు అనుభవం ఎదురైంది. ఎమ్మెల్యే తర్వాత ఎమ్మెల్యే అని చెప్పుకునే వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కు కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడా కరువైందని, దీనివలన జనసేన పార్టీ నేతలకు తెలుగు తమ్ముళ్లు ఏ స్థాయిలో అవమాన పరుస్తున్నారనే విషయం తేటతెల్లమైంది. ఏది ఏమైనప్పటికీ భీమిలి నియోజకవర్గం లో ఉన్నటువంటి జనసేన నేతలకు, కార్యకర్తలకు జరుగుతున్నటువంటి ఈ అవమానాలపై పవన్ కళ్యాణ్ దృష్టి పెట్టాలని జనసైనికులు కోరుకుంటున్నారు.

# బెల్టుకు బెండు తీస్తున్న టాస్క్ ఫోర్స్..

**● నార్త్ సబ్ డివిజన్ లో టాస్క్ ఫోర్స్ వరుస దాడులు ● బెల్ట్ షాపులపై ఉక్కుపాదం భారీగా మద్యం బాటిళ్ల స్వాధీనం ● కొందరిని అదుపులో తీసుకున్న పోలీసులు ● నిద్రపోతున్న లోకల్ పోలీసులు**

**మధురవాడ, డిసెంబర్ 02, మేజర్‌న్యూస్:** విశాఖ టాస్క్ ఫోర్స్ పోలీసులు బెల్ట్ షాపు నిర్వాహకులకు చుక్కలు చూపిస్తున్నారు. ఆకస్మిక తనిఖీలు చేస్తూ వారి అడ్డగోలు వ్యాపారానికి చెక్ పెడుతున్నారు. నగర శివారు ప్రాంతాల్లో దృష్టి సారించి వరుసగా సోదాలు చేపడుతున్నారు. ముఖ్యంగా నార్త్ సబ్ డివిజన్లో బెల్ట్ షాపులు పై దాడులు కొనసాగిస్తున్నారు. పక్కా సమాచారం మేరకు రంగంలోకి దిగిన టాస్క్ ఫోర్సు పోలీసులు చాకచక్యంగా దాడులు నిర్వహించి బెల్టు షాపుల నిర్వాహకులను అదుపులోకి తీసుకుంటున్నారు. వారి వద్ద నుంచి భారీ మొత్తంలో మద్యం బాటిళ్లను పార్టీలను స్వాధీనం చేసుకుంటున్నారు. ఇటీవల మధురవాడ అడ్డాగా బెల్ట్ జోరు పెరిగింది. విచ్చలవిడిగా ఇక్కడ అక్రమ మద్యం వ్యాపారం కొనసాగుతుంది. ఇళ్ళలోనే అనధికార దందా సాగుతుంది. ఇంత జరుగుతున్న స్థానిక పోలీసులు పట్టించుకోకుండా ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. స్థానిక పోలీసులకు నెల మామూళ్ళు వస్తూ ఉండటంవల్ల బెల్ట్ షాపుల జోలికి వెళ్లడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. రోజు వేలల్లో రాత్రి, పగలు అమ్మకాలు జరుగుతున్న పోలీసులు పట్టించుకోవడం లేదని స్థానికులు అంటున్నారు. మీడియాలో కూడా కథనాలు వస్తున్నప్పటికీ కూడా పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. నార్త్ సబ్ డివిజన్ పోలీసుల నిఘా ఉన్న లేనట్లేనని చెబుతున్నారు. అయితే స్థానిక పోలీసులు పట్టించుకోక పోయినప్పటికీ టాస్క్ ఫోర్స్ మాత్రం సక్రమంగా విధులు నిర్వహిస్తూ బెల్ట్ షాప్ మాఫియాకు బెండు తీస్తుంది.మొన్న అనందపురంలో అనేక బెల్ట్ దుకాణాల పై టాస్క్ ఫోర్స్ దాడులు చేసింది.నేడు తాజాగా శుక్రవారం మధురవాడ జివిఎంసి ఐదో వార్డు పరిధిలో మారికవలసలో బెల్ట్ షాపు లపై టాస్క్ ఫోర్స్ ఆకస్మిక తనిఖీలు చేపట్టింది.ముగ్గురు వ్యక్తుల నుంచి 197(180ఎం.ఎల్) మద్యం బాటిల్స్ స్వాధీనం స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఆ ముగ్గురు లో ఇద్దరు మహిళలు ఉండటం విశేషం.ఇందులో బల్ల



సింహాచలం అనే మహిళ దగ్గర 11 బాటిల్స్, గోర్ల చిన్నమ్మ అనే మహిళ నుంచి 39 బాటిల్స్, గంగాన పోలరాజు అనే వ్యక్తి నుంచి 147 బాటిల్స్ టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే గండిగుండం గ్రామంలో 211 మద్యం బాటిల్స్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. మామిడిలోవ గ్రామంలో 95 అక్రమ మద్యం బాటిల్స్ అలాగే చిప్పాడా గ్రామంలో 336 బొటల్స్ స్వాధీనం టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.స్థానిక పోలీసులపై విమర్శలు.. బెల్టు షాపులకు చెక్ పెట్టడంలో స్థానిక పోలీసులు విఫలమవుతున్నారని మహిళా సంఘాలు అలాగే ప్రజా సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు.నార్త్ సబ్ డివిజన్ మొత్తం ఎక్కువగా బెల్ట్ షాపులు ఉన్నాయని చెబుతున్నారు.ఎక్కడెక్కడ ఎన్ని షాపులు ఉన్నాయన్న విషయం స్థానిక పోలీసులకు తెలిసినప్పటికీ కూడా ఎటువంటి చర్యలు తీసుకోకుండా వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని అంటున్నారు. వారి నుంచి భారీగా ముడుపులు తీసుకుంటూ ఉండటం వల్ల బెల్ట్ షాపులో జోలికి వెళ్లడం లేదని ఆరోపిస్తున్నారు.టాస్క్ ఫోర్స్ పోలీసులు మాత్రం దూకుడు పెంచి బెల్టు షాపుల మాఫియాకు చెక్ పెట్టేందుకు పనిచేస్తున్నారని కొనియాడుతున్నారు.సిటీ టాస్క్ ఫోర్స్ దూకుడు..టాస్క్ ఫోర్స్ పోలీసులు ఎక్కడ తగ్గడం లేదు.తమకు అందిన పక్కా సమాచారంతో నిర్దిష్టమైన ప్రాంతాలలో ఉన్న బెల్టు షాపులపై ఆకస్మిక సోదాలు చేపడుతూ బెల్ట్ మాఫియాకు చుక్కలు చూపెడుతున్నారు.స్థానిక పోలీసులు కంటే ఈ టాస్కోఫర్స్ పోలీసులే అప్రమత్తంగా ఉంటూ నేరాల నియంత్రణకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. సిపి ఆదేశాల మేరకు అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపుతూ నేరస్తులలో భయాన్ని పుట్టిస్తున్నారు.ఇక నార్త్ సబ్ డివిజన్లో డిసెంబర్ 31న టాస్క్ ఫోర్స్ వరుస దాడులు చేపట్టింది. అనేక బెల్ట్ షాపులపై సోదాలు నిర్వహించి, అక్రమంగా బెల్ట్ షాపుల ద్వారా మధ్యాన్ని విక్రయిస్తున్న వారిని అదుపులోకి తీసుకోవడం జరిగింది.వారి నుంచి భారీగా మద్యం బాటిల్స్‌ని కూడా స్వాధీనం చేసుకోవడం జరిగింది.

# ఎఫ్.డి.పి పోస్టర్ ఆవిష్కరణ



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 2, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఏయూ సహకారంతో ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న మూడు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం పోస్టర్ను శుక్రవారం ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. జనవరి 5 నుంచి 7వ తేదీ వరకు ఏఐ, డేటా అనలటిక్స్-ఇంటర్ డిసిప్లీనరీ లెర్నింగ్ అంశంపై ఈ ఎఫ్.డి.పిని నిర్వహిస్తున్నారు. పెందుర్తిలోని ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో ఉదయం 09.30 నుంచి 04.45 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తారు. ఎఫ్‌ఎపీలో భాగంగా ఏయూ ఆచార్యులు, పరిశ్రమల నిపుణులు ప్రత్యక్ష శిక్షణ అందిస్తారు. పోస్టర్ ఆవిష్కరణలో ఏయూ రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు, ఏయూ అవుటైచ్ విభాగం డీన్ ఆచార్య డి. లలిత భాస్కరి, ఆదర్శ్ డిగ్రీ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ థియోఫిలస్, ప్రిన్సిపాల్ ఎన్.ఇ.ఫ్లోరా, సమన్వయకర్త జి. రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 11 వినతులు

**విశాఖపట్నం, జనవరి 2, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 11 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం తన ఛాంబర్ లో సిపి లు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేఉదుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 11 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా మధురవాడ జోన్ కు 02, ఈస్ట్ జోన్ కు 06, సౌత్ జోన్ కు 01, పెందుర్తి జోన్ కు 02 వినతులు వచ్చాయని తెలిపారు.

# నడిరోడ్డుపై వీధి రౌడీల్లా రెచ్చిపోయిన కాలేజీ స్టూడెంట్స్

**◆ తగరపువలస లో పట్టపగలే కొట్టుకున్న ఓ ప్రైవేట్ విద్యా సంస్థ విద్యార్థులు ◆ జనాలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా నడిరోడ్డుపై కుమ్ములాట ◆ గంటల తరబడి నడిరోడ్డు మీద కొట్టుకున్నా...కనిపించని పోలీసుల జాడ**

**భీమిలి, జనవరి 02, మేజర్‌న్యూస్:** భీమిలి మండలం తగరపువలస ప్రాంతంలో ఉన్నటువంటి ఓ ప్రైవేట్ విద్యా సంస్థకు సంబంధించిన ఇద్దరు విద్యార్థుల మధ్య ముదిరిన వివాదం కాస్త, నడిరోడ్డు మీదకు వచ్చి వీధి రౌడీల్లా కొట్టుకునే పరిస్థితికి దిగజారి పోయారు. తగరపువలస జాతీయ రహదారికి దగ్గరలో ఉన్నటువంటి ఓ ప్రైవేట్ విద్యాసంస్థలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్నటువంటి ఒక విద్యార్థి, మొదటి సంవత్సరం చదువుతున్న ఒక విద్యార్థిని మానసికంగా ఇబ్బంది పెట్టి, నోటికి వచ్చిన తిట్లు తిట్టి ఇబ్బంది పెట్టాడని, అంతటితో ఆగకుండా తనకు సంబంధించిన ఒక వర్గాన్ని పోగు చేసి, కాలేజీ నుండి బయటకు వచ్చిన తర్వాత తగరపువలస జాతీయ రహదారి బ్రిడ్జి వద్ద ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి పై దాడి చేసినట్లు తెలుస్తుంది. కాలేజీకి వెళ్లి మంచిగా చదువుకొని, ఉన్నత శిఖరాలును అవరోదించాలని తల్లిదండ్రులు కాయా కష్టం చేసి పిల్లలను ప్రైవేట్ విద్యా సంస్థలలో స్థాయికి స్థాయికి మించి చదివిస్తున్నప్పటికీ, వాళ్ల చదువును పక్కనపెట్టి, తల్లిదండ్రుల ఆశయాలను పక్కనపెట్టి, ఇలా వీధి రౌడీల్లా నడిరోడ్డుపై కొట్టుకునే పరిస్థితికి దిగజారి పోతున్నారు. వీళ్లు ఇలా నడిరోడ్డుపై కొట్టుకోవడంతో స్థానికంగా ఉన్న ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇలా నడిరోడ్డుపై కొట్టుకోవడం ఇదేమి మొదటిసారి కాదని, ఎప్పటికప్పుడు ఇదే కాలేజీకి సంబంధించిన విద్యార్థులు ఇలా రోడ్లపై రెచ్చిపోతున్నారని, ఇంత జరుగుతున్నప్పటికీ కాలేజీ యాజమాన్యం మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. కాలేజీ యాజమాన్యం వాళ్ళు అధిక ఫీజులు వసూలు చేయడం మీద దృష్టి పెడతారని, పిల్లలు కాలేజీ గేటు దాటి బయటకు వెళ్లాక మాకేంటి సంబంధం అనేలా ప్రవర్తిస్తారని స్థానికులు వాపోతున్నారు. ఈ గొడవకు కారణం మొదట కాలేజీలో జరిగినటువంటి గొడవేనని, మరి కాలేజీ లో గొడవ పడితే యాజమాన్యం



చేస్తున్నట్లు అనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరీ ముఖ్యంగా ఈ కాలేజీ కి సంబంధించిన విద్యార్థులు ఇలా నడి రోడ్డుపై కొట్టుకోవడంతో ట్రాఫిక్ కూడా తీవ్ర అంతరాయం కలిగింది. అంతేకాకుండా తగరపువలస లో నడి రోడ్డుపై గంటల తరబడి గొడవ జరిగితే కనీసం పోలీసులు రాకపోవడం హాస్యాస్పదంగా ఉంది. కనీసం రాబోయే రోజుల్లోనైనా రోడ్లపై విద్యార్థులు ఇలా వీధి రౌడీల్లా కొట్టుకునే పరిస్థితి లేకుండా అటు కాలేజీ యాజమాన్యం వాళ్ళు, మరొకవైపు స్థానిక పోలీసులు దృష్టి పెట్టాలని స్థానికంగా ఉన్న ప్రజలు కోరుకుంటున్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా, ఈ ప్రకటనలోని "షెడ్యూల్"లో వివరించిన ఆస్తికి సంబంధించిన మరియు **శ్రీమతి తొట్టాడి శ్రీదేవి, భర్త నాగేశ్వరరావు మరియు తొట్టాడి నాగేశ్వరరావు, తండ్రి సింహాచలం గారికి చెందిన ఒరిజినల్ టైటిల్ డీడ్ అయిన రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.1825/2013, తేది.27.07.2013, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్ఎల్‌సి-1, విశాఖపట్నం శాఖలో** జమ చేయబడిన సదరు దస్తావేజులు బ్యాంకు రికార్డులలో కనిపించుటలేదు/దొరుకటలేదు. పైన పేర్కొన్న ఒరిజినల్ టైటిల్ డీడ్స్ ఎవరికైనా దొరికినచో లేదా వారి స్వాధీనంలో ఉన్నా, వారు ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 7 రోజుల లోపు వాటిని బ్యాంకుకు తిరిగి ఇవ్వవలసిందిగా కోరడమైనది. లేనిచో బ్యాంకు ఒరిజినల్ డీడ్‌కు బదులుగా ఆస్తి యజమానులకు యాజమాన్య పత్రం యొక్క ధృవీకరించబడిన నకలును జారీ చేసినచో చర్యలు తీసుకోబడును.

**షెడ్యూల్ ఆస్తి :** విశాఖపట్నం యొక్క రిజిస్ట్రేషన్ జిల్లా, గోపాలపట్నం రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, విశాఖపట్నం-530047, పెందుర్తి మండలం, సుజాత నగర్ (పోస్ట్), వేపగుంట దగ్గర, పురుషోత్తపురం, కృష్ణరాయపురం సర్వే నెం.26/1 వద్ద కంఫర్ట్ హోమ్స్ నందు మొత్తం సూపర్ బిల్టప్ ఏరియా 1325 చ॥అ॥లుతో జె బ్లాక్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.101 (గ్రౌండ్ ఫ్లోర్) **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **దక్షిణం :** డ్రైవ్ వే (ఓపెన్ టు స్కై), **పడమర :** డ్రైవ్ వే (ఓపెన్ టు స్కై), **ఉత్తరం :** ఫ్లాట్ నెం.జె-103.

**తేది.02.01.2026**
**అసిస్టెంట్ జనరల్ మేనేజర్**
**HLC-2, విశాఖపట్నం (18241)**




## మహాత్మా జ్యోతి బా పూలే స్కూల్‌లో అలరించిన వావ్ ఎగ్జిబిషన్



**లక్క వరపుకోట జనవరి 2 (మేజర్ న్యూస్) :** మండలంలోని జమ్మదేవి పేట గ్రామ కేంద్రంగా నడపబడుతున్న మహాత్మా జ్యోతి బా పూలే బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ యూ విజయ్ కుమార్ పాత్రో ఆధ్వర్యంలో నిర్వహించిన వావ్ ఎగ్జిబిషన్ చూపారులను అలరించింది ఈ సందర్భంగా విద్యార్థిని లు తయారు చేసిన వివిధ రకాల కళా ఖండాలు పేపర్ ఇతర పదార్థాలతో తయారు చేసిన ఆ వస్తువులను ప్రాజెక్ట్‌లను ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు ఈ సందర్భంగా విద్యార్థినిలకు ఈ అందమైన వస్తువులు తయారీకి సహకరించిన ఉపాధ్యాయిని లను తయారు చేసిన విద్యార్థినిలను ప్రిన్సిపాల్ అభినందించారు.

# 4న భోగాపురం చరిత్ర తిరగరాస్తోంది

### – విమానం ట్రైల్ రన్ కు అంతా సిద్ధం – ఢిల్లీ టు భోగాపురం ఎయిర్ ఇండియా విమానం

### – వెల్లడించిన విమానాయాన శాఖ మంత్రి కింజరాపు





**భోగాపురం, జనవరి 3: మేజర్ న్యూస్ :** మరో 24 గంటల్లో.. 2026వ సంవత్సరం వేడుకలకు అంతా సిద్ధం కావాలి.. చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి జనవరి 4న ఎయిర్ ఇండియా విమానం రాబోతుంది. వ్యాలిడేషన్ ఫ్లైట్ రానుండడంతో అందరి చూపు... భోగాపురం వైపు మరలుతుందనే చెప్పొచ్చు. ఆరోజు ఉదయం 10.30 గంటలకు ఢిల్లీ నుండి బయలుదేరి భోగాపురం విమానాశ్రయంలో విమానం ల్యాండ్ కానుండడంతో జిల్లా వాసుల చెరలో చరిత్రను తిరగరాసే మరో ఆణిముత్యం రాబోతుందనే చెప్పొచ్చు. ఈ విమానంలో కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్నాయడుతో పాటు పలువురు ప్రముఖులు ప్రయాణించనున్నారు. వారిలో రాష్ట్ర మంత్రులు పలువురు వుంటారని తెలుస్తోంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్భాటంగా ప్రారంభమైన విమానాశ్రయ నిర్మాణ పనులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా శరవేగంగా ముందుకు సాగుతున్న వైనం తెలిసిందే. నిర్మాణ పనులను పరిశీలించేందుకు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు ప్రతి నెలలో ఒకసారి విజిట్ చేస్తూ పనులు పురోగతిని పరిశీలించే వారు. ఇప్పటికే 91% పూర్తయినట్లు మంత్రివర్యులు చెప్పిన సంగతి తెలిసిందే. దీనిని బట్టి చూస్తే ఈ ఏడాది మే, జూన్ నెలలోపే విమానాశ్రయాన్ని ప్రారంభించొచ్చని అంచనా తెలుస్తోంది. దీనితో ఉత్తరాంధ్ర ముఖచిత్రం పూర్తిగా మారుతుందనే నిపుణుల అంచనా నిజమైందనే భావించొచ్చు. హైవేలో ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ట్రంపెట్ పనులు ప్రారంభించారు. ఇది పూర్తయినట్లయితే ఇటు విశాఖ నుంచి అటు శ్రీకాకుళం నుంచి నేరుగా విమానాశ్రయానికి వెళ్లే మార్గం సుగమం అవుతుంది.



## రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ

### మండలంలోని 20 గ్రామాలకు గాను 10,390 మంది రైతులకు పంపిణీ



**శృంగవరపుకోట (మేజర్ న్యూస్) :** పట్టణంలోని ఆర్కే కళ్యాణ మండపం నందు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, డిసి ఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మండలానికి సంబంధించి 20 గ్రామాలకు గాను 10,390 పట్టాదార్ పాస్ పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వ 18 నెలల కాలంలో రాష్ట్రంలో రీ సర్వే జరగని గ్రామాల్లో కూడా రీ సర్వే నిర్వహించడం జరిగిందని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో రైతాంగానికి మంచి రోజులు వచ్చాయని రైతులకు సంబంధించి విత్తనాలు మరియు ధాన్యం కొనుగోలు సంక్రమంగా జరుగుతున్నాయని...24 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్ర శేఖర్, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ మరియు కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యలను నేరుగా పరిష్కరించడానికి గ్రీవెన్స్

### – రంగరాయపురం గ్రామంలో గ్రీవెన్స్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, జనవరి 02: మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను ఎమ్మెల్యే ద్వారా అధికారులకు నేరుగా చేరవేసే ప్రక్రియను సులభతరం చేసిన కూటమి ప్రభుత్వం చేపట్టడం జరిగింది. బొబ్బిలి మండలం, రంగరాయపురం గ్రామ సచివాలయంలో శుక్రవారం ఉదయం గౌరవ శాసనసభ్యులు శ్రీ ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) వివిధ శాఖల అధికారులతో కలిసి గ్రీవెన్స్ నిర్వహించారు. పలు సమస్యలపై గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు తమ అర్జీలను గౌరవ ఎమ్మెల్యేకి అందజేయగా, తక్షణమే సమబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అనంతరం, ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ, ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, వచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులు వాటిని ఒకటి రెండు వారాల గడువులో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ గ్రీవెన్స్‌లో తహశీల్దార్ ఎం శ్రీను, ఎంపిడిఓ పి రవికుమార్,పంచాయతీరాజ్ శాఖ డిఈ అప్పారావు, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి అల్లాడ భాస్కరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో అట్టహాసంగా

## ప్రారంభమైన ఎన్‌పిఎల్ క్రీడా పోటీలు



**పూసపాటిరేగ, జనవరి 2, మేజర్ న్యూస్ :** జనసేన అధిష్టానం ఆదేశాల మేరకు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి సూచన మేరకు నెల్లిమర్ల నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు పూసపాటిరేగ మండలంలోని కందివలస సమీపంలో ఎస్ఎంఎస్ పరిశ్రమ ఎదురుగా ఉన్న క్రీడా మైదానంలో క్రీడా పోటీలు అట్టహాసంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. నియోజకవర్గస్థాయి జనసేన నాయకులు కోట్ల రఘు, బాల అప్పలరాజు నేతృత్వంలో నిర్వహించిన ఈ క్రీడా పోటీలను ఎమ్మెల్యే లోకం నాగ మాధవి లాంఛనంగా శుక్రవారం ప్రారంభించారు. అనంతరం నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులను ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పరిచయం చేసుకున్నారు. అనంతరం తాసు వేసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ గ్రామాల్లో పల్లె పండుగ పేరుతో యువతను మరింత ఉత్తేజ పరిచేందుకు జనసేన పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు నియోజకవర్గం క్రీడా పోటీలను నిర్వహించ తలపెట్టినట్లు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. యువత ఉత్సాహాన్ని ఉత్తేజం నింపే ఇటువంటి క్రీడా పోటీలను నిర్వహించడం ద్వారా యువతలో శారీరక దారుఢ్యం తో పాటు మానసిక వికాసం పొందుతారన్న ఆశాభావాన్ని ఎమ్మెల్యే మాధవి వ్యక్తం చేశారు. అనంతరం క్రికెట్ ఆసక్తిగా జరుగుతున్న క్రీడా పోటీలను ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పార్టీ నాయకులతో కలిసి తిలకించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జన సైనికులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ ఫిర్యాదుపై ఆర్డీవో క్షేత్ర పరిశీలన

**తెర్లాం జనవరి 2 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సుందరాడ గ్రామానికి చెందిన విక్రమ నారప్ప కోనేరు స్థల వివాదంపై జిల్లా కేంద్రంలో పీజీఆర్ఎస్ లో వచ్చినఫిర్యాదు పైన బొబ్బిలి ఆర్డిఓ మోహన్ రావు శుక్రవారం స్థల పరిశీలన చేశారు ఈ సందర్భంగా ఆయన పరిశీలనలో గ్రామాల్లో గల విక్రమ నారప్ప కోనేరు తమకు పూర్వీకుల నుంచి సంక్రమించిందని అయితే రెవెన్యూ రికార్డులో తప్పుగా ప్రభుత్వ భూమిగా నమోదు అయిందని ఆ గ్రామ చెందిన  వెంకట కుర్మా లక్ష్మీపతిరావు జిల్లా గ్రీవెన్స్ పీజీఆర్ఎస్ లో ఫిర్యాదు చేశారు. అందుకు సంబంధించి బొబ్బిలి ఆర్డిఓ  మోహన్ రావు శుక్రవారం క్షేత్రచత్ర పరిశీలన చేశారు. ఫిర్యాదు తన సమక్షంలో రికార్డులు మరియు ఫిర్యాదు సమర్పించిన పత్రాలు పరిశీలించి రికార్డ్ ప్రాప్తికి సెటిల్మెంట్ రికార్డులు పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఫిర్యాదుదారునికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన వెంట తాసిల్దార్ జి హేమంత్ కుమార్ సంబంధిత అధికారులు సర్పంచ్ అద్దంకి దిలీప్ కుమార్ ఫిర్యాదుదారులు తదితరులు ఉన్నారు.



# వైకాపా పాలనలో భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ

● రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యం ● రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ● అక్కయ్యవలసలో పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ ప్రారంభం ● ఏడాదిలోగా లోపరహితంగా రీ-సర్వే పూర్తి చేస్తాం



**కోటబొమ్మాళి, జనవరి 2, మేజర్‌న్యూస్:** గత పాలనలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిందని, ప్రభుత్వానికి అందుతున్న వినతుల్లో 90 శాతం ఈ శాఖకు సంబంధించినవే ఉండటం శోచనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం అక్కయ్యవలసలో నిర్వహించిన రెవెన్యూ గ్రామసభలో ఆయన పాల్గొని రైతులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేపట్టిన రీ-సర్వే తప్పుల తడకగా మారిందని, వేలాది మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు. "మొన్ననే నేను, జిల్లా కలెక్టర్ కలిసి కూర్చుని ఒక్కరోజులో సుమారు 4,000 రెవెన్యూ సమస్యలను పరిష్కరించాం. ఏడాది కాలంలోగా ఎటువంటి తప్పులు లేకుండా రీ-సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. కొత్త పాస్‌పుస్తకాల మంజూరులో ఏవైనా లోటుపాట్లు ఉంటే వెంటనే సవరిస్తాం" అని హామీ ఇచ్చారు. గత పాలకుల వలె పుస్తకాలపై, సర్వే రాళ్లపై ఫొటోలు వేసుకోకుండా, తాము అధికారిక రాజముద్రతో వీటిని అందజేస్తున్నామని స్పష్టం చేశారు. అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో చెన్నైలో ముద్రించిన ఈ- పాస్‌పుస్తకాలను పాస్‌పోర్టు తరహాలో నేరుగా రైతుల ఇంటికే పోస్టల్ ద్వారా పంపేలా భవిష్యత్తులో ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. పుస్తకంలోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే భూమి వివరాలన్నీ కనిపిస్తాయని, యజమానికి తెలియకుండా ఎవరైనా రికార్డులను టాంపర్ చేయాలని చూస్తే వెంటనే మొబైల్‌కు అలర్ట్ వచ్చేలా భద్రత కల్పిస్తున్నామన్నారు. టెక్కలి ప్రాంతంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రభుత్వ భూముల కబ్జాలపై దర్యాప్తు జరుగుతోందని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం అక్కయ్యవలస గ్రామానికి రోడ్డు వెడల్పు చేస్తామని, పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఇదే వేదికపై పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో క ృష?మూర్తి, పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరిప్రసాద్, రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు బోయిన రమేష్, తర్ర రామక ృష?, వెలమల విజయలక్ష్మి, స్థానిక రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆసుపత్రి గ్రాఫ్ తగ్గుతుంది..!

– వైద్య సేవలలో అలసత్వం వద్దు – అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే



**నరసన్నపేట, జనవరి 2, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ఆసుపత్రి అభివ ృద్ధి కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆసుపత్రిలో అందుతున్న సేవలు, వైద్యుల పనితీరు పట్ల నిరాశ వ్యక్తం చేశారు. నరసన్నపేట ఏరియా హాస్పిటల్ కు పూర్వ వైభవం రావాలని,ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యులు సేవలు అందించాలని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. ఆసుపత్రిలో జరుగుతున్న అభివ ృద్ధి పనులను పరిశీలించిన అనంతరము వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిటీలో నూతనంగా బగ్గు అర్చనను నియమించినట్లు తెలియజేశారు. నేడు వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దడం జరిగిందని, సాధారణ హాస్పిటల్లో కేవలం ఆరుగురు సిబ్బందితో వైద్య సేవలు అందిస్తుంటే, నరసన్నపేటలో 23 మంది వైద్యులు పనిచేస్తున్నా, ఓపితో సహాపలు సేవలలో అలసత్వం వహించడంతో హాస్పిటల్ గ్రాఫ్ తగ్గిపోతుందని దీనిని తిరిగి పూర్వస్థితికి తీసుకురావాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యులతో మాట్లాడుతూ మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా క ృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ ఛైర్మన్ రోనాంకి కృష్ణం నాయుడు, కూరాకుల పొందర కార్పొరేషన్ చైర్మన్ దామోదర నరసింహులు, తెలుగుదేశం నాయకులు సిమ్మ చంద్రశేఖర రావు, గొద్దు చిట్టిబాబు,సాసుపల్లి క ృష్ణబాబు, కింజరాపు రామారావు, రావాడ గణపతి రావు, మొయ్యి హరి కిషన్, గుండ గోపి, కాలం చిరంజీవి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గుట్టుగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం. నరసన్నపేట సామాజిక ఆసుపత్రి అభివ ృద్ధి కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించడం అభినందించదగ్గ విషయం, అయితే ఈ సమావేశానికి మీడియా ప్రతినిధులను ఆహ్వానించకపోవడం పట్ల కొంతమంది మీడియా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో జరుగుతున్న సమావేశానికి, ఇతర కార్యక్రమాలకు విలేకరులను ఆహ్వానించకపోవడం పట్ల ఆసుపత్రిలో ఏం జరుగుతుంది అనే సందేహం వ్యక్తం అవుతుంది. ఇటీవల ఆసుపత్రి నిర్వహణలో పలు ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. సదరం సర్టిఫికెట్ల వ్యవహారం, వైద్యుల ఓపి నిర్వహణ పై పలు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు కొంతమంది ప్రైవేటు వైద్యానికి అధిక ప్రాధాన్యతిస్తున్నారని, అందువల్లే నరసన్నపేట ఆసుపత్రిలో ఇటీవల రోగులకు సరైన సేవలు అందడం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ రంగ సంస్థల్లో జరుగుతున్న సమావేశాలకు, మీడియా ప్రతినిధులను ఆహ్వానించకపోవడం, సమాచారం అందించకపోవడంలో ఆసుపత్రి నిర్లక్ష్యం కనిపిస్తుంది. సూపరింటెంట్ వివరణ: ఈ విషయమై ఆసుపత్రి సూపరింటెంట్ కు వివరణ కోరగా ఇక మీదట నిర్వహించే సమావేశాలకు సమాచారము తెలియజేసేందుకు ప్రయత్నిస్తామని అన్నారు.

# హైకోర్టు ఉత్తర్వులు మేరకు పనులు నిలుపుదల చేయండి

– అక్రమ కట్టడం దారులకు పంచాయితీ, రెవిన్యూ కార్యదర్శులు మౌఖిక ఆదేశం



**కొత్తూరు, జనవరి 2, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మెట్టూరు బిట్ వన్ పంచాయితీ వంశధార వరద కాలువ ఆనుకొని ఉన్న నీటిపారుదల శాఖ స్థలంలో అక్రమ కట్టడాలు తక్షణమే నిలుపుదల చేయాలని పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావు, రెవిన్యూ కార్యదర్శి విద్యావతి అక్రమ నిర్మాణం చేస్తున్న వారికి మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్లు తెలియజేశారు. ఎంపిడిఓ , తహసీల్దార్ ఇచ్చిన ఆదేశాలు మేరకు నీటిపారుదల స్థలంలో నిర్మాణం చేస్తున్న వారికి మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. తమ శాఖ కు చెందిన స్థలంలో చేపట్టిన నిర్మాణాలు నిలుపుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులు ఎంపిడిఓ, తహసీల్దార్ కు వ్రాతపూర్వకంగా తెలియ జేయడం తహసీల్దార్, ఎంపిడిఓ చర్యలు చేపట్టారు. నీటిపారుదల శాఖ స్థలంలో అక్రమ కట్టడాలు నిలుపుదల చేయాలని మెట్టూరు బిట్ వన్ కు చెందిన బూర్లె శ్రీనివాసరావు హైకోర్టు ను ఆశ్రయించిన సంగతి విదితమే.




# రాజముద్ర తో పట్టాదార్ పాస్ పుస్తకం

: ఎమ్మెల్యే బగ్గు



**పోలాకి, జనవరి 02, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం, కొల్లివలస గ్రామంలో రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో ప్రభుత్వం నూతనంగా జారీచేసిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను కూటమి నాయకులు,అధికారులతో కలిసి రైతులకు అందజేసిన నరసన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి. ఈ సందర్భంగా శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజా సంక్షేమమే ముఖ్య లక్ష్యంగా పాలన సాగిస్తుందన్నారు.. గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఫోటోలతో జారీ చేసిన పాసుపుస్తకాల్లో తప్పిదాల వలన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. అన్ని ఇబ్బందులను అధిగమించి జగన్ బొమ్మ స్థానంలో ప్రభుత్వ రాజముద్ర, క్యూఆర్ కోడ్ తో కూడిన పాస్ బుక్ లను రైతులకు నేడు అందజేస్తున్నామన్నారు. నేటి నుంచి ఈనెల 9 వరకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 6688 గ్రామాల్లో రీ సర్వే చేసిన కూటమి ప్రభుత్వం వెబ్ ల్యాండ్ లోని వివరాలతో 21.80 లక్షల పాస్ పుస్తకాలు ముద్రణ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, పోలాకి పిఏసిఎస్ ఛైర్మన్ భైరి భాస్కరరావు, మాజీ సర్పంచ్చు ప్రగడ సూరిబాబు, చిట్టి సింహాచలం, భైరి సుందరరావు,సాధు రాజన్నాయుడు, తహశీల్దార్, ఎంపీడీవో మరియు సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ నిర్మూలనకు జాబ్ మేళా

– ప్రారంభించిన ఎమ్మెల్యే కూన రవికుమార్



**ఆమదాలవలస, జనవరి 2, మేజర్‌న్యూస్:** నిరుద్యోగ నిర్మూలన కోసం నియోజకవర్గస్థాయిలో జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదావలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమర్ రాజా బ్యాటరీ కంపెనీ నిర్వహించిన జాబ్ మేళాను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఇటువంటి జాబ్ మేళాలను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే వలసలు తగ్గి, ప్రాంత అభివ ృద్ధి వేగవంతం అవుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ%--%ప్రైవేటు భాగస్వామ్యంతో మరిన్ని సంస్థలు ముందుకు రావాలని కోరారు.జాబ్ మేళాలో అమర రాజా కంపెనీ ప్రతినిధులు వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల వివరాలను అభ్యర్థులకు వివరించారు. అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించి, ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సనపల డిల్లేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, టిడిపి పట్టణ అధ్యక్షులు సంపదరావు మురళి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలకు కాపలా....!



(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

విశాఖ తీరం నీలి సముద్రం అందాలతో పర్యాటకులను ఆకట్టుకునే విశాఖ బీచ్ ఇప్పుడు ప్రాణ భద్రతకు ప్రతీకగా మారబోతోంది. సేఫ్ బీచ్ – సేఫ్ వైజాగ్ మిషన్లో భాగంగా, నగర బీచ్‌లను దేశంలోనే అత్యంత సురక్షితంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో విశాఖ నగర పోలీసులు అత్యాధునిక సాంకేతికతను అందుబాటులోకి తెచ్చారు. ఈ రోజు సాయంత్రం బీచ్ రోడ్‌లోని వై.ఎం.సి.ఏ ఎదురుగా గల బీచ్ వద్ద ఏర్పాటు చేసిన రిమోట్ కంట్రోల్ లైఫ్ బాయ్ డెమోను నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, స్వయంగా పరిశీలించారు. భీమిలి నుంచి అప్పికొండ వరకు సముద్ర తీరాన్ని విశ్లేషించగా, 16 ప్రమాదకర ప్రాంతాల్లో గతంలో ప్రాణ నష్టం సంభవించిన ఘటనలు నమోదైనట్లు గుర్తించామని సీపీ తెలిపారు. అలాంటి ప్రాంతాల్లో ఇకపై ప్రమాదం చోటుచేసుకోకుండా, రిమోట్ ద్వారా క్షణాల్లో స్పందించే లైఫ్ బాయ్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. సముద్రంలో ఎవరైనా ప్రమాదంలో చిక్కుకుంటే, లైఫ్ గార్డులు నీటిలోకి దిగకుండానే ఈ లైఫ్ బాయ్‌ను వెంటనే పంపించి ప్రాణాలను కాపాడే విధంగా ఈ వ్యవస్థ పనిచేస్తుందన్నారు. ఈ అత్యాధునిక లైఫ్ బాయ్‌లతో పాటు హెచ్చరిక బోర్డులు, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్, ప్రత్యేక పోలీసు సిబ్బంది, బీచ్ లైఫ్ గార్డులును కూడా 16 పాయింట్ల వద్ద నియమించి, బీచ్‌కు వచ్చే ప్రతి ఒక్కరిపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని సీపీ స్పష్టం చేశారు.వైజాగ్ బీచ్ వన్ ఆఫ్ ద సెఫెస్ట్ బీచ్ ం ఈ గుర్తింపును సాధించడమే నూతన సంవత్సరంలో మా తొలి సంకల్పం" అని ఆయన నొక్కి చెప్పారు.సురక్షిత బీచ్‌తో పర్యాటకానికి కొత్త ఉత్సాహం, నగరానికి మరింత గౌరవం దక్కుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రాణ రక్షణే లక్ష్యంగా చేపట్టిన ఈ వినూత్న చర్య విశాఖను దేశవ్యాప్తంగా ఆదర్శ నగరంగా నిలబెట్టే దిశగా ముందడుగు అని పలువురు కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి–1 శ్రీ మణికంఠ చెందోలు,ఏ.డి.సి.పి (ఏ.ఆర్), ఈస్ట్ ఏ.సి.పి, ఇతర పోలీసు అధికారులు, రిమోట్ కంట్రోల్ లైఫ్ బాయ్ సంస్థ ప్రతినిధులు, బీచ్ లైఫ్ గార్డులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక రాజధానిగా విశాఖ

## – భీమిలి ఎమ్మెల్యే గంటా

**మద్దిలపాలెం, జనవరి 2, మేజర్‌న్యూస్:** విశాఖను సాంస్క ృతిక రాజధానిగా అభివృద్ధి చేశామని, ఉత్తరాంధ్ర కళా వైభవాన్ని ప్రపంచ వ్యాపితం చేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. కళాభారతి ఆడిటోరియంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ న ృత్య కాంగ్రెస్ – 2 సభకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. హైదరాబాద్ రవీంద్ర భారతి లాంటి సాంస్క ృతిక వేదికను తొందర్లోనే అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. అంతర్జాతీయ న ృత్య కాంగ్రెస్ – 1 విశేషాలతో మంచి క్వాలిటీతో ముద్రించిన పుస్తకానికి ప్రాచుర్యం తీసుకురావాలన్నారు. సంస్క ృతి, సంప్రదాయాల విస్త ృతికి క ృషి చేస్తున్న రైటర్స్ అకాడమీ చైర్మన్ వి.వి. రమణమూర్తి, విక్రమ్ గౌడ్ లను గంటా అభినందించారు. న ృత్య కాంగ్రెస్ చైర్మన్ కేవీ సత్యనారాయణ మాట్లాడుతూ గంటా శ్రీనివాసరావు విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు 300 మంది కూచిపూడి కళాకారులకు ప్రభుత్వ టీచర్లుగా అవకాశం కల్పించారని పేర్కొన్నారు. పద్మశ్రీ దర్శన జవేరి, సాయి వెంకటేష్ (కర్ణాటక), అనుపమ మోహన్ (కేరళ), పి. రమాదేవి, ఎం. భారతి, సాజిన్ వల్లభనేని (తెలంగాణ),



కె. బాలక ృష్ణ (తమిళనాడు), గంగాణి (న్యూఢిల్లీ) తదితరులను గంటా సన్మానించారు. బ్రెజిల్ దేశస్తులు బలదేవ్, కమలాక్షి దంపతుల భక్తి గీతాలాపన ఆహుతులను విశేషంగా ఆకర్షించింది. అమెరికా, బ్రెజిల్, కెన్యా తదితర 15 దేశాల నుంచి పత్రాలను సమర్పిస్తారని.. అలాగే 12 సెమినార్లలో మేధోమథనం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు.

# స్టాండింగ్ కమిటీలో అభివృద్ధి పనులకు ఆమోదం




**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 2, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘం సమావేశంలో పలు అభివ ృద్ధి పనులకు సభ్యులు ఆమోదం తెలిపారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన స్థాయి సంఘం సభ్యులు సేనాపతి వసంత, మొల్లి హేమలత, మొల్లి ముత్యాలు, గంకల కవిత, రాపర్తి త్రివేణి వరప్రసాదరావు, దాడి వెంకటేశ్వరరావు, గేదెల లావణ్య, మాదంశెట్టి చిన్న తల్లి, కొణతాల నీలిమ, సాడి పద్మా రెడ్డి లతో కలసి స్థాయి సంఘం సమావేశం నిర్వహించారు. ప్రధాన అజెండా లో 87 అంశాలు, 52 టేబుల్ అజెండా అంశాలతో పాటు



మొత్తం 139 అంశాలు పొందుపరచగా, వాటిని స్థాయి సంఘం సభ్యులు క్షుణ్ణంగా చర్చించి వివిధ కారణాలు వలన 30 అంశాలు వాయిదా వేశారు, మిగిలిన మొత్తం 109 అంశాలకు ఆమోదం తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి సుమారు 26.46 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదం తెలిపారు. ప్రజా ఆరోగ్యపు విభాగానికి సంబంధించి పలువురు పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది జీతభత్యాలతో పాటు జీవీఎంసీ ఉద్యోగుల సర్వీసు కు సంబంధించిన అంశాలు, రెవెన్యూ విభాగానికి సంబంధించిన అద్దెలు మొదలైన అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారు. అలాగే పారిశుద్ధ్య కార్మికులు ఇతర జీవీఎంసీ సిబ్బంది జీతాలు ఇకపై నిర్ణీత సమయానికి సమర్పించాలని అధికారులకు కమిటీ సూచించింది. ఈ సమావేశంలో జీవీఎంసీ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి వాసుదేవ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎస్ శ్రీనివాసరావు, కార్యదర్శి బివి రమణ, పిడి–యుసిడి సరోజిని, జోనర్ కమిషనర్లు ఎం. మల్లయ్య నాయుడు, కే. శివప్రసాద్ ,ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ఏ.ఎమ్.ఒ.హెచ్ లు, యు సి డి డిపిఒ, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మధురవాడలో అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం

## – యువకుడు మృతి – మరొక యువకునికి గాయాలు





**మధురవాడ, జనవరి 02, మేజర్‌న్యూస్:** మధురవాడ, కార్ షెడ్ బస్సు స్టాప్ వద్ద గురువారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదం వేగంగా ద్విచక్ర వాహనం పై వచ్చి ఆటోను డీ కొనటంతో రోడ్డు ప్రమాదం జరిగినట్లు ప్రాధమిక సమాచారం. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం నడుపుతున్న అజయ్ (21) హెల్మెట్ లేకపోవటం తో తలకు తీవ్ర గాయమయ్యింది. కేజీ హెచ్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వెనుక కూర్చున్న అవినాష్ (22) వ్యక్తికి స్వల్ప గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం కేజిహెచ్ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. పీఎంపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గోధుమపిండి ప్యాకెట్లు పంపిణీ

## కార్పొరేటర్ కెల్లా, వార్డు అధ్యక్షులు ఏడువాక



**ఆరిలోవ, జనవరి 1, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు పరిధిలో గల 358 రేషన్ డిపో లో కూటమి ప్రభుత్యం అందిస్తున్న 20 రూపాయాలకే గోధుమ పిండి ప్యాకెట్లను వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ,వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు కూటమి నాయకులతో కలిసి పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి తురకపూడి బాలస్వామి, యువత అధ్యక్షులు వడిసెల శ్రీను, సీనియర్ నాయకులు అడ్డూరి వెంకటరమణ,కుర్రి లక్ష్మి,బుడత కుమారి పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న ఏడుగురు పై కేసు నమోదు




**ఆనందపురం, జనవరి 2, మేజర్‌న్యూస్:** అనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గొట్టిపల్లి సమీపంలో ఓ ప్రైవేట్ లేఔట్ లో పేకాట ఆడుతున్నారన్న అందిన సమాచారం మేరకు ఆనందపురం సిఐ సిహెచ్ వాసు నాయుడు ఆదేశాల మేరకు ఎస్సై పి.శివ వారి సిబ్బందితో కలిసి పేకాట వాడుతున్న ఏడుగురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 52 ప్యాక్ ముక్కలను 4100 నగదును స్వాధీనం చేసుకొని వారిపై సీఐ వాసు నాయుడు కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు నిమిత్తం హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ కు అప్పగించారు......!!




## కూటమి ముసుగులో బహిరంగ కబ్జా

- టీడీపీ పేరుతో చోటా నాయకుడి బరి తెగింపు

- రస్తా ఆక్రమణను తొలగించండి.అర్ అండ్ బీ స్థల అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయండి

: జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు



**అనకాపల్లి, జనవరి 2, మేజర్‌న్యూస్:** మండలంలోని తుమ్మపాల పంచాయతీ పరిధిలోని చినబాబు కాలనీలోని అక్రమంగా రస్తా ఆక్రమించి, ఆర్ అండ్ బీ స్థలంలో నిర్మాణం చేస్తున్న అనుమతులు లేని అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలని చినబాబు కాలనీకి చెందిన చందక నూకలక్ష్మి భర్త అప్పన్న సోమవారం జిల్లా కలెక్టరుకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదిలు మాట్లాడుతూ తన ఇంటి నుంచి చోడవరం ప్రధాన రహదారికి ఆరు అడుగుల విస్తీర్ణంలో రస్తా చెరి సగంగా ఉభయులు అంగీకారంతో మా తండ్రి హాయాంలో వదులుకొన్నారని తెలిపారు. కాగా నేడు స్థానిక టీడీపీ చోటా నాయకుడు ఇష్టానుసారం రస్తా కప్పేసి నిర్మాణం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో టీడీపీ అగ్రనాయకుల పేరుతో కనీసం ప్లాను కూడా లేకుండా నిర్మిస్తున్నప్పటికీ, సదరు ఇళ్ల కొనుగోలు డాక్యుమెంట్లు లో సైతం ఆరు అడుగుల రస్తా ఉత్తరం వైపున సరిహద్దుల్లో ఉన్నప్పటికీ పంచాయతీ, రెవెన్యూ అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారని వాపోయారు. అనకాపల్లి జనసేన పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రాంకీ స్పందించి మా ఇళ్లకు వెళ్లే దారిని కాపాడాలని, జిల్లా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని ఫిర్యాదులో కోరారు.

## ఎన్టీఆర్ హాస్పిటల్ లో ఆరు ఆపరేషన్ థియేటర్లో రాంబిల్లి ఎమ్మెల్సీ కంపెనీ సి ఎస్ ఆర్ నిధులతో ప్రారంభం




**అచ్చుతాపురం, జనవరి 2, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా. కలెక్టర్ అభ్యర్థన మేరకు, ఎన్.టి.ఆర్. జర్నల్ హాస్పిటల్, అనకాపల్లిలో 6 ఆపరేషన్ థియేటర్లు మరియు మదర్ , చైల్డ్రెన్ వెయిటింగ్ హాల్ నిర్మాణానికి రాంబిల్లి మండలం సెజ్ లో ఎం.ఎన్.సి నోవోపోర్ కంపెనీ సి.ఎస్.ఆర్ కార్యక్రమాలు చేపట్టింది. ఈ అభివ ృద్ధి పనులకు మొత్తం రూ.1 కోటి రూపాయలు ఖర్చు చేసి అనకాపల్లి జిల్లా ప్రజలు అందరికీ ఈ సౌకర్యాలు కల్పించి స్థానిక ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో ముఖ్య పాత్ర పోషించింది అనకాపల్లి జిల్లా కలెక్టర్ మేడమ్ ఆదేశాల మేరకు ఎన్.టి.ఆర్. హాస్పిటల్‌లో సి.ఎస్.ఆర్ కింద 6 ఆపరేషన్ థియేటర్లు, మాత ృ-శిశు వెయిటింగ్ హాల్‌ను నిర్మించి. మానవత్వం చాటుకున్న నోవోపోర్ కంపెనీ యాజమాన్యానికి జిల్లా కలెక్టర్ విజయ్ క ృష?, అనకాపల్లి జనసేన పార్టీ ఎమ్మెల్యే కొణతాల రామక ృష?, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, మొదలగు కూటమి నాయకులు అభినందనలు తెలుపుతూ ఈ కార్యక్రమం ఎన్టీఆర్ హాస్పటల్లో సేవలు మరింత బలోపేతం అవుతాయి తెలిపారు.

# రైతుల భూములపై పాలకుల ఫోటోలు ఎందుకు?

⇨ గత ఐదేళ్లలో భూ రికార్డులు చిందరవందర ⇨ వాటిని సరిచేసే బాధ్యత మాదే ⇨ రాజముద్రతో రైతులకు కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ ⇨ గత ఐదేళ్లలో భూ రికార్డులు చిందరవందర ⇨ వాటిని సరిచేసే బాధ్యత మాదే ⇨ స్పీకర్ అయ్యన్న పాత్రుడు






**నర్సీపట్నం, జనవరి 2, మేజర్‌న్యూస్:** రైతుల భూములకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలపై రాజకీయ నాయకుల ఫోటోలు ఉండకూడదని, ప్రభుత్వ అధికారిక చిహ్నమైన 'రాజముద్ర'తోనే ఇకపై పాస్ పుస్తకాలు జారీ చేస్తామని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. శుక్రవారం నర్సీపట్నం స్థానిక మార్కెట్ యార్డులో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని, ఇష్టారాజ్యంగా పాస్ పుస్తకాలు ముద్రించి రైతులను ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. తాతల తండ్రుల నాటి నుంచి వస్తున్న రైతుల భూములకు, పాలకుల ఫోటోలు ముద్రించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఈ విధానానికి స్వస్తి పలుకుతూ, కూటమి ప్రభుత్వం కేవలం 'రాజముద్ర' తో కూడిన పుస్తకాలను తీసుకువచ్చిందని తెలిపారు. కొత్తగా ఇస్తున్న పాస్ పుస్తకాలలో అధునాతన టెక్నాలజీని ఉపయోగించామని స్పీకర్ తెలిపారు. ప్రతి పాస్ పుస్తకంపై క్యూఆర్ కోడ్ ఉంటుందని, స్మార్ట్ ఫోన్ ద్వారా ఈ కోడ్ స్కాన్ చేస్తే భూమికి సంబంధించిన పూర్తి వివరాలు కనిపిస్తాయని వివరించారు. దీనివల్ల రికార్డుల ట్యాంపరింగ్, ఒకరి భూమిని మరొకరు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం వంటి అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో భూ రీ-సర్వే కార్యక్రమం జరుగుతోందని, తప్పులన్నీ సరిదిద్ది రైతులకు న్యాయం చేస్తామని స్పీకర్ హామీ ఇచ్చారు. నర్సీపట్నంలో ఈ ఒక్కరోజే 16,209 పుస్తకాలు సిద్ధం చేశామని, ఇకపై రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సచివాలయాల ద్వారా వారి గ్రామాలకే వచ్చి పాస్ పుస్తకాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సూర్యచంద్ర, జడ్పిటిసి రమణమ్మ, ఆర్డీవో వి.వి. రమణ, నాలుగు మండలాల తాసిల్దార్లు, ఎంపీపీలు, పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# యలమంచిలిలో "మిషన్ పునఃవనం" కు శ్రీ కారం

- అభివృద్ధి లో ఎమ్మెల్యే ముందడుగు - అభివృద్ధితో పాటు ప్రక ృతి పరిరక్షణకు దిశానిర్దేశం - అచ్యుతాపురం- అనకాపల్లి రోడ్డుపై 'మిషన్ పునఃవనం - పచ్చదనమే నిజమైన అభివృద్ధి - అభివృద్ధి బాటలో పర్యావరణ సంరక్షణ - యలమంచిలి ఎమ్మెల్యే విజయ్ కుమార్



**అనకాపల్లి, జనవరి 2, మేజర్‌న్యూస్:** రోడ్డు విస్తరణ పేరుతో ప్రక ృతి నాశనం తప్పదన్న భావనకు చెక్ పెట్టుతూ, అభివృద్ధి -పర్యావరణ పరిరక్షణ రెండూ కలిసి సాగవచ్చని యలమంచిలి నియోజకవర్గం మరోసారి నిరూపించింది. అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష?న్ కలిసి పరిశీలించి, వందల సంవత్సరాలుగా ఉన్న చెట్లను సాధ్యమైనంత మేర పరిరక్షిస్తూ, తొలగించిన చెట్లకు ప్రత్యామ్నాయంగా విస్త ృత స్థాయిలో మొక్కలు నాటే 'మిషన్ పునఃవనం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.అభివ ృద్ధి పనుల నడుమ పర్యావరణానికి నష్టం తక్కువగా ఉండేలా చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. రోడ్డు విస్తరణ కారణంగా కొన్ని చెట్లు తొలగించాల్సి వచ్చినప్పటికీ, వాటి స్థానంలో మరింత విస్త ృతంగా మొక్కలు నాటాలని నిర్ణయించడంతో ఈ కార్యక్రమం ప్రజల్లో విశేష స్పందన పొందుతోంది. ఈ సందరరేగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ, "మానవ మనుగడకు గాలి, నీరు, ఆహారం అత్యంత కీలకం. ప్రక ృతిని కాపాడుకోకపోతే అభివ ృద్ధి నిలబడదు" అని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అభివ ృద్ధితో పాటు ప్రక ృతి పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి జిల్లా కలెక్టర్ విజయ్ క ృష్ణన్ సహకారంతో నియోజకవర్గంలో ఇప్పటికే 30 వేలకుపైగా మొక్కలు నాటడం జరిగిందన్నారు. కొండ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల వరకు పచ్చదనాన్ని పెంచడమే లక్ష్యంగా చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. నియోజకవర్గంలో వరదలు సంభవించినప్పటికీ పెద్దగా నష్టం జరగకపోవడానికి కలెక్టర్ ముందస్తు ప్రణాళికలే కారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాలువలు, నదుల్లో ముందుగానే పూడికతీతలు చేపట్టి నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తగ్గాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అభివ ృద్ధి బాటలో సాగుతూ ప్రక ృతిని కాపాడుకునే ఈ ప్రయత్నం ఇతర నియోజకవర్గాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# గంజాయి రవాణా.. ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

**నర్సీపట్నం, జనవరి 2, మేజర్‌న్యూస్:** అక్రమంగా గంజాయిని రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను శుక్రవారం అరెస్టుచేసినట్లు నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ తెలిపారు. ముందుగా రాబడిన సమాచారంపై గోలుగొండ ఎస్సై సిబ్బందితో కలసి ఏటిగైరంపేట వద్ద వాహనాలుతనిఖీలు చేస్తుండగా డౌనూరు వైపునుండి నర్సీపట్నం వస్తున్న ముగ్గురివద్ద బ్యాగులు 2కేజీల గంజాయిని గుర్తించమన్నారు.వారి వద్దనుండి 2 కేజీల గంజాయి, 2సెల్ ఫోన్లు సీజ్ చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు.






## హెల్మెట్ ధరించండి.... రోడ్డు ప్రమాదాలు తగ్గించండి

- ఎస్ఐ వై.అమ్మన్న రావు



**సీతంపేట జనవరి 2మేజర్ న్యూస్ :** హెల్మెట్‌లు ధరించి రోడ్డు ప్రమాదాలు తగ్గించాలని స్థానిక ఎస్ఐ వై.అమ్మన్న రావు యువతకు పిలుపు నిచ్చారు. శుక్రవారం పార్కు జంక్షన్ వద్ద వాహన దారుకు చైతన్య సదస్సు నిర్వహించారు. త్రి బుల్ రైడింగ్ చేయరాదని, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని యువత కు పలుసూచనలు చేశారు. ఆటో డ్రైవర్ మితిమీరిన ప్రయాణికులను ఎక్కించరాదని ఎస్ఐ అమ్మన్న రావు స్పష్టం చేశారు.

## ఐటిడిఏ పీజీఆర్ఎస్‌కు 7 వినతులు



**సీతంపేట జనవరి 2 మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటిడిఏలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 7 గురు గిరిజన ప్రజలు హాజరై తమ సమస్యలపై వినతులు సమర్పించారు. ఐటీడీఏ ఏవో వి.సునీల్ అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. వీరఘట్టం మండలం గదబవలస గ్రామానికి చెందిన యలకుల వెంకటరమణ నాటు కోళ్ల ఫారం షెడ్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. మెలియాపుట్టి మండలం రింపి గ్రామానికి చెందిన పోతయ్య మినీ ట్రాక్టర్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. మూలరింపి గ్రామానికి చెందిన తవిటయ్య మినీ ట్రాక్టర్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. అదేవిధంగా పవర్ వీడర్, ఏదైనా స్వయం ఉపాధి పథకాలను మంజూరు చేయాలని మరికొంత మంది వినతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీపీయం రమణ, డీఈ నాగభూషన్, పశు సంవర్ధక శాఖ ఏడి శ్రీనివాసరావు, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ



సీతానగరం జనవరి 2 మేజర్ న్యూస్.... మండలంలోని పీఏసీఎస్ సీతానగరం పరిధి లో వ్యవసాయ అధికారి, ఎస్ అవినాష్ ఆధ్వర్యంలో యూరియా పంపిణీ చేయడం జరిగింది ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మండలంలో ఆర్ఎస్‌కే పరిధి లో కూడా యూరియా అందుబాటులో ఉన్నాయని ఎక్కడ కూడా ఎటువంటి కొరత లేదని పీఏసీఎస్ పరిధిలో 444 బస్తాలు యూరియా అందుబాటులో ఉన్నాయని అలాగే బూర్జ ఆర్ ఎస్‌కెలో 170 బస్తాలు పెదంకాలం లో 222 బస్తాలు దయనిదిపురం లో 444 బస్తాలు నిడగల్లు లో 175 బస్తాలు తామరకండి లో 180 బస్తాలు గ్రోమోర్ లో 120 బస్తాలు విజయరామ ఫర్టిలైజర్ బూర్జ 66 బస్తాలు అందుబాటులో ఉన్నాయని మొక్కజొన్న వరి వేసిన రైతులకు కావాల్సిన ఎరువులు అందిస్తున్నామని తెలిపారు వీటి తో పాటు చినభోగిల మరియు కె.వెంకటాపురం గ్రామాలకు ఇండెంట్స్ పెట్టామని కాబట్టి రైతులు యూరియా కొరత ఎక్కడ లేదని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులు పీఏసీఎస్ అధికారులు గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావుని మర్యాదపూర్వకంగా కలుసుకొని మద్దతు కోరిన బార్ కౌన్సిల్ మెంబర్ మాధవి



**పార్వతీపురం, జనవరి 02, మేజర్ న్యూస్ :** ఏపీ స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ మెంబర్‌గా పోటీ చేయుకున్న మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రోళ్ళ మాధవి శుక్రవారం స్థానిక మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావుని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ గా పోటీ చేయుచున్న తనను బలపరూస్తూ మద్దతు మద్దతు కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆమె హ్యాండ్ క్యాలెండర్లు మాజీ ఎమ్మెల్యే జోగారావుకి అందచేసి ఆయన చేతులు మీదుగా ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మన ప్రాంతం లాయర్ల మద్దతు మీకు తప్పక లభిస్తుంది అని హామీ ఇస్తూ మద్దతు తెలియచేయడం జరిగింది.

# రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది

- రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం - నూతన సంవత్సరంలో ప్రభుత్వం రైతులకు కొత్త కానుక అందిస్తుంది.. అదే భూ హక్కు పట్టా పాస్ పుస్తకాలు - ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



**సీతానగరం జనవరి 2 మేజర్ న్యూస్ :** రైతు బాగుంటేనే దేశం, రాష్ట్రం బాగుంటుందని, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. శుక్రవారం సీతానగరం మండలం పూనుబుచ్చంపేట గ్రామంలో రైతులకు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ముందుగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, రైతు కోసం ప్రభుత్వం ఏదైనా చేస్తుందని అన్నారు. నూతన సంవత్సరంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతులకు కొత్త గిఫ్ట్ తీసుకొచ్చిందని, ఆ గిఫ్ట్ కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మీ భూహక్కు పట్టాదారు పాసుపుస్తకాలు మీద గత ముఖ్యమంత్రి ఫోటోలు ఉండేవని, తద్వారా మీ భూమిపై మీకు హక్కు ఉందో లేదో తెలియని సందిగ్ధంలో ఉన్నారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, ప్రతి ఒక్కరికి భూ హక్కు కల్పించే విధంగా ప్రభుత్వ ముద్రతో భూహక్కు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించడం జరుగుతుందని అన్నారు. గత దౌర్భాగ్యమైన ప్రభుత్వ పాలన నుంచి బయటపడి ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకోవడం గర్వంగా ఉందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చేందుకు శ్రీకారం చుడుతుందన్నారు. అందులో భాగంగానే తల్లికి వందనం పథకం పేరుతో ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి 15000 రూపాయలు చొప్పున తల్లులు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే మరలా చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి రావాలన్న సంకల్పంతో మీరంతా ఆశీర్వదించి గెలిపించారని, ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులకు 20,000 అందించిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రిదే నని అన్నారు. యువతకు ఉద్యోగ కల్పన గాని, రైతులకు సొంత భూహక్కు గాని, ఇతర సంక్షేమ పథకాలు గాని అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. ఇదిలా ఉండగా మన ప్రాంతానికి రైల్వే జోను ప్రభుత్వం తీసుకొచ్చిందని, తద్వారా ఈ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు రైల్వే ఉద్యోగాలు లభించే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ అవకాశాలను యువత సద్వినియోగ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ రామారావు.తహసిల్దార్ ప్రసన్నకుమార్ ఆర్ఐ శీను. టిడిపి పార్టీ నాయకులు రౌతు వేణుగోపాల్ నాయుడు. గొట్టాపు వెంకటప్ప నాయుడు.పెంట సత్యం టి వెంకటప్ప నాయుడు తోపాటు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పార్వతీపురంలో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 39వ షోరూమ్ శుభారంభం





- ఈ షోరూమ్ ద్వారా 39వ మైలురాయిని చేరుకోవడం తమకు ఆనందదాయకమని, పార్వతీపురంవాసుల అభిరుచుల్ని ప్రతిబింబించే వెరైటీలను అందించగలమని అన్నారు.

సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సీర్ణ రాజమౌళి - రాబోయే పర్వదినాలకు మరింత శోభనిచ్చే షాపింగ్ అనుభూతిని తమ సరికొత్త షోరూమ్ తప్పకుండా అందజేయగలదని హామీ ఇచ్చారు.

**పార్వతీపురం (మేజర్ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో విస్తరిస్తున్న సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ వినియోగదారులకు సంక్రాంతి పండుగ మరియు రాబోవు వివాహవేడుకల సందర్భంగా వినూత్నమైన ఫ్యాషన్ ప్రపంచాన్ని ఆవిష్కరిస్తూ, సరికొత్త షాపింగ్ అనుభూతిని అందించే విధంగా జనవరి 2న పార్వతీపురం, ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రక్కన తన 39వ షోరూమ్ ను శుభారంభం చేసింది. ఈ సందర్భంగా బోనెల విజయచంద్ర, పార్వతీపురం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి, షోరూమ్ ప్రారంభించి సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ అధినేతలను అభినందించారు. ప్రముఖ సినీతార అనసూయ భరద్వాజ్ జ్యోతి ప్రజ్వలనం చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "వైవిధ్యభరితమైన కలెక్షన్లతో పండుగ వాతావరణాన్ని ముందుగానే ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉంది" అన్నారు. ఆర్.ఎస్.బి రిటైల్ ఇండియా డైరెక్టర్లు పార్వతీపురంలోని షాపింగ్‌ప్రియులకు హృదయపూర్వక స్వాగతం పలికారు. కుటుంబంలోని అన్నితరాల వారి అభిరుచుల మేరకు అద్భుతమైన షాపింగ్ అనుభూతిని పంచే విధంగా నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందజేయగలమని హామీ ఇచ్చారు. సంస్థ ఛైర్‌పర్సన్, హోల్-టైం డైరెక్టర్ శ్రీ పొట్టి వెంకటేశ్వర్లు హోల్-టైం డైరెక్టర్ శ్రీ తిరువీధుల ప్రసాదరావు - ఈ సంక్రాంతి పర్వదినానికీ, అదేవిధంగా రాబోయే వివాహ వేడుకలకూ సరిపోయే వస్త్రశ్రేణిని కొనుగోలు చేసేందుకు మా సరికొత్త షోరూమ్‌కు తప్పకుండా విచ్చేయమని పార్వతీపురం వస్త్రాభిమానుల్ని వినయ పూర్వకంగా ఆహ్వానిస్తున్నామని చెప్పారు. పార్వతీపురంలోని సౌత్ ఇండియా షాపింగ్‌మాల్‌లో సంప్రదాయం మొదలుకుని సరికొత్త ఫ్యాషన్లను మేళవిస్తూ, కుటుంబంలోని అన్ని తరాల వారినీ అలరించే విధంగా పండుగ చీరెలు, పెళ్ళి పట్టుచీరలు, పట్టు వెరైటీలు, మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్, ఎత్నిక్ వేర్, ఇండో-వెస్ట్రన్ కేటగిరీలు కనువిందు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్, పార్వతీపురంలోని సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ నూతన షోరూమ్, సరికొత్త ఫ్యాషన్‌కు మైలురాయిగా నిలుస్తూ, షాపింగ్ అనుభవాన్ని మరింత మెరుగుపరుస్తుందని హామీ ఇస్తోంది. ఈ పండుగ సీజన్‌ను తమ నూతన స్టోర్‌తో ప్రారంభించాలని సంస్థ డైరెక్టర్లు పార్వతీపురం పరిసర వాసులను హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నారు.

# రైతులకు భూ హక్కు పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, జనవరి 02: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలం, కారాడ గ్రామంలో శుక్రవారం గౌరవ శాసనసభ్యులు ఆర్.వీ. ఎస్. కె. కె.రంగారావు (బేబీ నాయన) రైతులకు భూ హక్కు పత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూముల రీసర్వే పూర్తి అయిన గ్రామాల్లో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. అందులో భాగంగా కారాడ గ్రామ రైతులకు ఈ భూ హక్కు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ కారాడ గ్రామానికి సంబంధించి 2700 ఎకరాలు సర్వే చేసి, ఎటువంటి వివాదాలు/ఇబ్బందులు లేని భూమికి సంబంధించి 821 పాసు పుస్తకాలను సంబంధిత రైతులకు అధికారులు అందజేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి ఫోటోతో ఇచ్చిన పాసు పుస్తకాలలా కాకుండా, ప్రభుత్వ అధికారిక రాజముద్రతో కొత్త భూ హక్కు పత్రాలను రైతులకు అందిస్తుందని తెలియజేసారు. ఎన్నో సంవత్సరాలుగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించి, ఈ కొత్త పాసు పుస్తకాలను అందిస్తుందని అన్నారు. వ్యవసాయం అంటే తనకు ఎంత ఇష్టమో ప్రజలందరికీ తెలుసని, ఎంతో గొప్ప రైతాంగం ఉన్న కారాడ గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించడం తనకు ఆనందంగా ఉందని అన్నారు. అలాగే భారీ వాహనాల రాకపోకలు వలన కారాడ రోడ్డు పాడయ్యి, కారాడ ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తాను ఎమ్మెల్యే గా ఉండగా ఆ సమస్యను పరిష్కరించడం తనకు సంతోషం కలిగించిందని అన్నారు. త్వరలోనే ఇంకా పూర్తికావలసిన పనులను చేపడతామని, అందరం కలిసికట్టుగా పనిచేసి మన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీ జెవివిఎస్ఎస్ రామ్మోహన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ , బొబ్బిలి మండల బీజేపీ అధ్యక్షులు తాడ్డి ఈశ్వరరావు, కారాడ గ్రామ సర్పంచ్ ప్రతినిధి చొక్కాపు సంజీవ్ నాయుడు, కారాడ పిఎ సిఎస్ చైర్మన్ పొట్నూరు జనార్దన్, ఎంపీటీసీ ప్రతినిధి డోకల తిరుపతి నాయుడు, తహశీల్దార్ శ్రీ ఎం.శ్రీను, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ సభల ద్వారా పాసుపుస్తకాలు పంపిణీ

**తెర్లాం జనవరి 2 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకనీ గా చేపట్టిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని గ్రామసభల ద్వారా నిర్వహించారు. శుక్రవారం మండల పరిధిలోని వి..చిన్నయిపేట చుక్క వలస నెమలం నందిగాం కుమ్మరపేట రామన్న వలస పలు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు .మండల తాసిల్దార్ జి హేమంత్ కుమార్ ఎంపీడీవో రేగి రాంబాబు వారి ఆధ్వర్యంలో గ్రామ సభలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ చిన్నయ్యపేట సచివాలయం పరిధిలోగల పంచాయతీ గ్రామాలు పాములవలస మధుర మాదంబట్లవలస రైతులకు పట్టా ధర పాసు పుస్తకాలను జడ్పిటిసి ప్రతినిధి గర్భాపు రామారావు చేతుల మీదుగా అందించారు ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న పలురకాల భూ సమస్యల పైన అధికారులు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఉప తాసిల్దార్ గోంగాడ సత్యనారాయణ ఆర్. ఐ .ఎం కృష్ణమూర్తి నాయుడు సర్పంచ్



ప్రతినిధి చప్పఈశ్వరరావు వీఆర్వో సువ్వాడ నరసింహా నాయుడు సర్వేయర్లు సచివాలయ ఉద్యోగులు పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# చైతన్య దాతృత్వం.. క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు రూ.40 వేలు వితరణ



**పూసపాటిరేగ, జనవరి 2, మేజర్ న్యూస్ :** ఆపదలో కష్టకాలంలో ఉన్న పేద కుటుంబాలను మానవతా దృక్పథంతో తమ ముందున్న లక్ష్యమని జిల్లా నాయకుడు బొత్స లక్ష్మణరావు తనయుడు చైతన్య అన్నారు. మండలంలోని లంకలపల్లి పాలెం గ్రామంలో ఉన్న క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను శుక్రవారం పరామర్శించారు. వ్యాధిగ్రస్తుల ఇళ్లకు వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు అలబోయిన పైడిరాజు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా ఆమెకి ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. భర్త కాలేయ వ్యాధితో బాధపడుతూ ఉండడంతో చలించి పోయిన చైతన్య వారి కుటుంబానికి రూ.20 వేల నగదును అందించి ఆదుకున్నారు. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన ఆవాల అసిరి నాయుడు క్యాన్సర్ వ్యాధి భారీన పడడంతో ఆ కుటుంబానికి కూడా రూ.10 వేలు అందజేసి చైతన్య తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన నక్కాన గౌరీ తన భర్తను కోల్పోవడంతో జీవన ఉపాధి భారంగా మారిన ఆ కుటుంబానికి రూ 10 వేలు ఆర్థిక సాయం చేసి ఆయా కుటుంబాలకు చైతన్య నేనున్నానంటూ భరోసా ఇవ్వడంతో ఆయా కుటుంబాలు చైతన్య అందించిన సాయంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొప్పెర్ల సర్పంచ్ శంకబత్తుల సత్తిబాబు, గ్రామ పెద్దలు దొండపాటి వాసుదేవరావు, పసుపులేటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రైడే డ్రై డే ని విజయవంతం చేయండి.. వైద్యాధికారి డా గోపాలకృష్ణ

**కొత్తవలస. జనవరి 2 మేజర్ న్యూస్ :** మండలంలోని వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గల 8 సచివాలయాల్లో ను, ఫ్రైడే డ్రై డే విజయవంతం చేయాలని డాక్టర్ గోపాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా తుమ్మికాపల్లి గేట్ ఏరియా లో. ఎస్. కోట మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసరావు పర్యటించి పరిశీలించి కాలువల్లో నీటి నిల్వలు గోలెలు లో నీటి నిల్వలు పరిశీలించారు., టైర్లు, కొబ్బరిబోండాలు , ప్లాస్టిక్ డబ్బాలు లో నిల్వలేకుండాచూడాలని సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసరావు తెలిపారు. వాగ్దేవి కాలేజీ దగ్గర టైర్లు షాపు పరిశీలిన్నారు. డెంగ్యూ జ్వరాలు , స్క్రబ్ టైఫస్. మలేరియా, వ్యాధులు పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య విద్య అందించారు. హెల్త్ అసిస్టెంట్ సత్యారావు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో. హెల్త్ సూపర్ వైజర్ ఈశ్వరరావు, ఏ. ఎన్. ఎం. గౌరీ, ఆశ వర్కర్ జగదీశ్వరి పాల్గొన్నారు.



# ప్రజా ప్రతినిధులకు,అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఏపిటిఎఫ్




**రామభద్రపురం మేజర్ న్యూస్ 2 డిసెంబర్ :** నూతన సంవత్సర నేపథ్యంలో 78 సంవత్సరాల ఉద్యమ చరిత్ర కలిగిన ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు మండలంలోని ప్రజా ప్రతినిధులను అధికారులను శుక్రవారం కలిశారు. మండల పరిషద్ అధ్యక్షులు చొక్కాపు లక్ష్మణ రావుని పార్టీ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చాలను ఫెడరేషన్ క్యాలెండర్ ను అందించారు. అనంతరం టి డి పి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి చింతల రామకృష్ణ, రామభద్రాపురం మేజర్ పంచాయితీ సర్పంచ్ ఈశ్వర రావు ను పంచాయితీ కార్యాలయంలో కలిసి దుశ్శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేశారు అలాగే రామభద్రపురం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వెలమల ప్రసాద్,మండల విద్యాశాఖాధికారులు తిరుమల ప్రసాద్, పెంటయ్య లను వారి వారి కార్యాలయాల్లో కలసి ఎపిటీఎఫ్ డైరీ,క్యాలెండర్ జ్ఞాపికలను అందించి శుభాకాంక్షలు తెలియచేసారు

# ప్రపంచ తెలుగు మహాసభలకు గౌరీనాయుడుకి ఆహ్వానం

## సాహిత్య, సాంస్కృతిక రంగాలకృషికి అరుదైన గౌరవం



**లక్క వరపు కోట జనవరి 2 (మేజర్ న్యూస్) :** ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో గుంటూరులో జనవరి 3,4,5 తేదీలలో నిర్వహించనున్న ప్రపంచ తెలుగు మహాసభలకు రాచ కొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్, సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కన్వీనర్, కిత్తన్నపేట గ్రామ యువ సాహితీవేత్త డాక్టర్ కిలారి గౌరీ నాయుడుకు ప్రత్యేక ఆహ్వానం లభించింది. ఆంధ్ర సారస్వత పరిషత్ పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ తనను ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు గౌరీ నాయుడు తెలిపారు. ఈ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు సభా వేదికపై నిర్వహిస్తున్న సాహిత్య రంగ ప్రతినిధుల సదస్సులో పాల్గొని సాహిత్య ప్రసంగం చేస్తారు. అలాగే 42 దేశాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సాహితీ సంస్థల ప్రతినిధులు సదస్సులో పాల్గొని సాహితీ సంస్థల భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికపై అతిథి ప్రసంగం చేస్తారు. సాహిత్య రంగంలో కొత్తగా అడుగులు వేస్తున్న విద్యార్థులకు సృజనాత్మక సాహిత్య ప్రక్రియలపై అవగాహన కల్పించే విద్యార్థి సమ్మేళనంలో విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి సందేహాలు నివృత్తి చేసే కార్యక్రమంలో కూడా పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి తన ఆహ్వానించిన ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ గారికి, మహాసభల కోఆర్డినేటర్ రామచంద్ర రాజు కి గౌరీ నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సాహిత్య, సంగీత ,సాంస్కృతిక కళారంగాలలో గౌరీ నాయుడు చేస్తున్న కృషికి గుర్తింపు లభించడం పట్ల సాహితీ సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ గౌరీ నాయుడుకి అభినందనలు తెలిపారు.

# మండలం పరిషత్ కార్యాలయంలో కేక్ కట్ చేసిన ఎంపిపి లక్ష్మి వేణుగోపాల్ నాయుడు



**బొబ్బిలి, జనవరి 01: మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర వేడుకలు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిపి శంభంగి లక్ష్మి వేణు గోపాల్ నాయుడు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఎంపిడిఓ పి.రవికుమార్ ఏర్పాటు చేసిన కేక్ ను ఎంపిపి శంభంగి లక్ష్మి కట్ చేయడం జరిగింది. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ నూతన సంవత్సరం లో అందరూ సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# సత్తిరెడ్డి ఆర్థిక సహకారంతో నిఘా నేత్రాలు ఏర్పాటు





**పూసపాటిరేగ, జనవరి 2, మేజర్ న్యూస్ :** నేర నియంత్రణను అడ్డుకట్ట వేసేందుకు మండలంలోని వెల్దురు పంచాయతీ కిలుగుపేట గ్రామానికి చెందిన జనసేన నాయకుడు కిలుగు సత్తిరెడ్డి (మణికంఠ) పోలీసులకు నిఘా నేత్రాలను ఏర్పాటుకు ఆర్థిక సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ గ్రామాన్ని ఆనుకొని తిప్పలవలస సముద్ర తీరం కూడా ఉండడంతో సముద్రంలో ఉగ్రవాదుల చొరబాట్లను అరికట్టేందుకు కిలుగు పేట గ్రామం సింహద్వారం కావడంతో ఈ గ్రామాల్లో నిఘా నేత్రాలు అవసరమని పోలీసులు గుర్తించారు. పోలీసులకు ఆర్థిక సహకారం అందించేందుకు జనసేన నాయకుడు కిలుగు సత్తిరెడ్డి ముందుకు రావడంతో కిలుగు పేట రోడ్డు కూడలితో పాటు కిలుగు పేట, రాయుడుపేట, కొల్లాయి వలస మూడు రోడ్ల కూడళ్ల లోను, అదేవిధంగా కాలపురెడ్డిపేట రహదారి వద్ద మూడు చోట్ల రూ.23 వేల విలువచేసే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా సత్తి రెడ్డి తన ఆర్థిక సహకారాన్ని అందించారు. సత్తిరెడ్డి చూపిన ఆర్థిక చొరవను సీఐ రామకృష్ణ తో పాటు ఎస్సై దుర్గాప్రసాద్, సిబ్బంది అభినందించారు.

# పసుపంలో పట్టాదార్ పాస్ బుక్కుల పంపిణీ

## కార్యక్రమాన్ని ప్రారంభించిన తాసిల్దార్ రమణ



**పూసపాటిరేగ, జనవరి 2, మేజర్ న్యూస్ :** మండలంలోని పసుపం గ్రామంలో పట్టాదార్ పాస్ పుస్తకాలను తాసిల్దార్ ఎన్వి రమణ శుక్రవారం రైతులకు అందజేశారు. గత వైకాపా ప్రభుత్వంలో పట్టాదార్ పాస్ పుస్తకాలు అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోతో జారీ చేయగా ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక రాజముద్రలతో పాస్ పుస్తకాలను జారీ చేస్తానంటూ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన సంవత్సరం పురస్కరించుకొని రైతులకు నూతన పాస్ పుస్తకాలను ప్రభుత్వం జారీ చేసే ప్రక్రియను ప్రారంభించింది. అందులో భాగంగా తొలి రోజైనా శుక్రవారం పసుపం, కొల్లాయి వలస, పాలంకి రెవెన్యూ గ్రామాల్లో తాసిల్దార్ రమణ లాంఛినంగా ప్రారంభించారు. జనసేన నాయకుడు వాళ్లే శ్రీరాములు ఆధ్వర్యంలో గ్రామ సభలో రైతుల సమక్షంలో పట్టాదార్ పాస్ పుస్తకాలను జారీచేసిన తాసిల్దార్, పాస్ పుస్తకాల్లో లోపాలు ఏమైనా ఉంటే రెవిన్యూ దృష్టికి తీసుకొచ్చిన వారికి సరి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తాసిల్దార్ రైతులకు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# హోరా హోరీగా క్రికెట్ పోటీలు.. వేతనపల్లిపై వెల్దురు జట్టు గెలుపు

## – రెండో లీగ్ మ్యాచ్లో లంకలపల్లి పాలెంపై గోవిందపురం 1 విజయం



**పూసపాటిరేగ, జనవరి 2 మేజర్ న్యూస్ :** జనసేన నేతృత్వంలో నెల్లిమర్ల నియోజకవర్గం క్రీడా పోటీలు కందివలస సమీపంలో ఎస్ఎంఎస్ క్రీడా మైదానంలో క్రికెట్ పోటీలు శుక్రవారం హోరహోరీగా సాగాయి. జనసేన నాయకులు కోట్ల రఘు, బాల అప్పలరాజు సమక్షంలో తాస్ వేసి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి లాంఛనంగా ప్రారంభించారు. మొత్తం 80 టీములు ఈ పోటీలకు హాజరు కాగా తొలి రోజున ఫస్ట్ లీగ్ మ్యాచ్ డెంకాడ మండలం బేతనపల్లి పూసపాటిరేగ మండలం వీల్దూరు మధ్య సాగగా రెండో లీగ్ మ్యాచ్ లంకలపల్లి పాలెం గోవిందపురం 1 మధ్య హోర హోరీగా సాగాయి. అలా స్తోత్రం గా సాగిన ఈ పోటీలలో బేతనపల్లి జట్టుపై వెల్దురు జట్టు విజయం సాధించగా, రెండో లీగ్ మ్యాచ్లో లంకలపల్లి పాలెం జట్టుపై గోవిందపురం 1 జట్టు పై చేయి సాధించింది. తొలి రోజున ఆడిన మ్యాచ్లో విజేతలుగా నిలిచిన జట్టు సారధిలను జనసేన నాయకులు కోట్ల రఘు తో జనసేన నాయకులు, క్రికెట్ అభిమానులు అభినందించారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయం

## – నందిగాంలో పాస్ పుస్తకాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాధవి



**భోగాపురం, జనవరి 3: మేజర్ న్యూస్ :** రైతన్నల భూసమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నెల్లిమర్ల నియోజక వర్గ శాసనసభ్యులు లోకం నాగమాధవి పేర్కొన్నారు. శుక్రవారం భోగాపురం మండలం నందిగాం పంచాయతీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా ఈ పంపిణీ చేపట్టిందన్నారు. పాస్ పుస్తకాల్లో రైతుల పేర్లు, భూమి విస్తీర్ణం వివరాల్లో ఎటువంటి పొరపాట్లు లేకుండా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎక్కడైనా తప్పులు దొర్లితే వెంటనే సరిచేసి అర్హులైన ప్రతి రైతుకు భరోసా కల్పించాలని సూచించారు. ఈ ప్రక్రియలో తాసిల్దార్ రమణమ్మ, గ్రామ సర్పంచ్ గరే మురళిమోహన్, జనసేన మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ, మట్ట అయ్యప్పరెడ్డి పాల్గొన్నారు.

# రహదారి నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

## – మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ శ్రావ్య




**విజయనగరం కార్పొరేషన్, జనవరి 2: మేజర్ న్యూస్ :** ఆర్టీసీ డ్రైవర్లు రహదారి నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ వి. శ్రావ్య కోరారు. జాతీయ భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆర్టీసీ గ్యారేజ్‌లో ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావ్య మాట్లాడుతూ ప్రమాదాల నివారణపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ జె.శ్రీనివాసరావు, స్టేషన్ మేనేజర్ పి.సత్యనారాయణ, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్)సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి రూ.10 వేలు జరిమానా



**నెల్లిమర్ల, జనవరి 2, మేజర్ న్యూస్ :** డ్రంగ్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి రూ.10 వేలు జరిమానా విధించినట్లు ఎస్ఐ బి గణేష్ చెప్పారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. డిసెంబరు 31 రాత్రి నూతన సంవత్సరం వేడుకల్లో రామతీర్థం జంక్షన్ లో నిర్వహించిన వాహనాల తనిఖీల్లో నెల్లిమర్ల పట్టణానికి చెందిన తోట శివకుమార్ మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారని తెలిపారు. శివకుమార్ కి ఎఫ్ సిఎం కోర్టు ఎక్సైజ్ జడ్జి రూ.10 వేలు జరిమానా విధించారు. ఇక నుంచి మద్యం వాహనం నడుపుతూ పట్టు బడితే జరిమానాతో పాటు జైలుశిక్ష విధిస్తారని ఎస్ఐ హెచ్చరించారు.

# రహదారి భద్రతపై అవగాహన తప్పనిసరి

## – మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిశంకర్ ప్రసాద్



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 2: మేజర్ న్యూస్ :** రహదారి భద్రతా నిబంధనలపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరి అని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిశంకర్ ప్రసాద్ అన్నారు. జాతీయ భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రత నిబంధనలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రవిశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తే ప్రమాదాలను నియంత్రించవచ్చునని తెలిపారు. వాహనాలను నడిపే ప్రతిఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని చెప్పారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదని ఆయన అన్నారు. అధిక స్పీడ్ తో కూడా వాహనాలను నడపరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామసభల ద్వారా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ



**బాడంగి, జనవరి 2 (మేజర్ న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం బాడంగి మండలంలో గ్రామసభల ద్వారా శుక్రవారం నిర్వహించారు. బాడంగి గ్రామ సచివాలయంలో ఇన్‌చార్జి ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ పి.రామారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కండి రమేష్, ఎంపీటీసీ దేవరాపల్లి శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షులు తెంటు రవిబాబు, బాడంగి పీఏసీఎస్ చైర్మన్ ఎల్. సత్యం పాల్గొని పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. అలాగే మండల పరిధిలోని ఆకులకట్ట, కోటిపల్లి, పి. వెంకంపేట గ్రామాల్లో కూడా గ్రామసభలు నిర్వహించారు. మండల తహసీల్దార్ కె. వరప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామసభల్లో ఆయా గ్రామాల సచివాలయాల పరిధిలోని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను అధికారులు పరిశీలించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ఆకులకట్ట గ్రామ సర్పంచ్ యు. సత్యనారాయణ, వీఆర్వోలు, సర్వేయర్లు, సచివాలయ ఉద్యోగులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## పదోతరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి



**నెల్లిమర్ల, జనవరి 2, మేజర్ న్యూస్ :** పదో తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంపీడీఓ రామకృష్ణ రాజు చెప్పారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేట ఉన్నత పాఠశాలని శుక్రవారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ వంద రోజుల విద్యా ప్రణాళిక విధిగా అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. విద్యలో వెనుకబాటుకు గురైన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరచి, వారిని ముందుకు తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్ ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెవెన్యూలో సెటిల్మెంట్ వ్యవహారంపై ఎమ్మెల్యే సీరియస్



**భోగాపురం, జనవరి 3: మేజర్ న్యూస్ :** రైతులకు సంబంధించిన భూ వ్యవహారాల్లో రెవెన్యూ అధికారులు సెటిల్మెంట్ వ్యవహారాలు చేస్తే తాటతీస్తామని నెల్లిమర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే లోకం నాగ మాధవి హెచ్చరించారు. శుక్రవారం భోగాపురం మండలం నందిగాం గ్రామంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతులు పాస్ పుస్తకాల్లో తప్పులు తడకలు ఎక్కువగా ఉన్నాయని వీటిని తక్షణమే సరి చేయాలంటూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కేవలం రెవెన్యూ అధికారులు ఎలాంటి ప్రమాణాలు పాటించకుండా, జాయింట్ ఎల్పీఎంలను ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన సూర్య తేజ మాస్టారు సంబంధిత సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఇకపై రెవెన్యూ అధికారులకు సంబంధించి ఇబ్బందులకు గురైనట్లు రైతులు తమ ముందుకు తీసుకొస్తే వారిపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడేదే లేదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## 97 మందికి పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ



**మెంటాడ, జనవరి 2, మేజర్ న్యూస్ :** మెంటాడ మండలం జయతి మరియు బడేవలస గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు జరిగింది. రీ సర్వే జరిగిన గ్రామాలలో భూ హక్కు దారులకు 97 మంది రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం మండల తాసిల్దార్ అరుణ్ కుమారి చేపట్టారు. శుక్రవారం నుంచి ఈనెల 9వ తేదీ వరకు రీ సర్వే జరిగే గ్రామాల్లో చేపట్టడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ హేమంత్ కుమార్, గ్రామ నాయకులు మీసాల గురు నాయుడు, సువ్వాడ నారాయణరావు జయతిగ్రామ సర్పంచ్ బెవర మహేశ్వరి మణిపూరి అప్పలనాయుడు వీఆర్వో ఎ.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పుర్రేయవలస రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ



**చీపురుపల్లి జనవరి 2 మేజర్ న్యూస్ :** మండలంలోని పుర్రేయవలస గ్రామంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. రెవెన్యూ శాఖ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చీపురుపల్లి ఆర్డీవో బి సత్యవాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా చీపురుపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం రెవెన్యూ శాఖ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం పట్ల రైతాంగమంతా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతు పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ ఫోటోలతో పంపిణీ చేయడం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను చవిచూడాల్సి వచ్చిందన్నారు. గతంలో రాజముద్రత ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలు స్థానంలో గత వైసీపీ ప్రభుత్వం తన ఫోటోలు, బొమ్మల పిచ్చితో ప్రతి ప్రభుత్వ పథకాల్లో పాఠశాల బ్యాగులు, పుస్తకాలు, బెల్టులు, అంగన్వాడీల చిన్నపిల్లలకు అందించే పాల ప్యాకెట్లు, గుడ్లు, చిక్కీలు, రైతుల భూముల సర్వే రాళ్లపై, ప్రతి ఇంటికి బొమ్మలతో స్టిక్కర్లు అంటించి బొమ్మల రాజ్యాన్ని ప్రజలకు చూపించి ప్రజలలో తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అంటే ప్రజలకు మంచి చేసే ప్రభుత్వమే కానీ, ప్రజలను వంచించే ప్రభుత్వం కాదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ధర్మరాజు, స్థానిక సర్పంచ్ సారిక మోహన్, గ్రామ పెద్దలు, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పించాం : లైసెన్స్ రెన్యువల్ చేయాలి

### - సంత నిర్వాహకులు వేడుకోలు?



దత్తిరాజేరు (మేజర్ న్యూస్): అధికారుల ఆదేశాల మేరకు సంతలో మౌలిక సదుపాయాలు కల్పించామని, ఇప్పటికైనా అధికారులు స్పందించి లైసెన్స్ రెన్యువల్ ఆమోదం కొరకు గ్రామపంచాయతీకి సిఫార్ చేయాలని సంత నిర్వాహకులు అధికారులను వేడుకొన్నారు. మండలంలో పెదమానాపురం వారపు సంతలో శుక్రవారం డిప్యూటీ ఎంపీడీవో మనోరమ అధ్యక్షతన కమిటీ సభ్యులు, సంత నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంత నిర్వాహకులు అధికారుల వద్దవిన్నవించుకున్నారు. ప్రతి సంవత్సరం గ్రామపంచాయతీకి పన్ను చెల్లిస్తూ, పంచాయతీ ఆదేశాల మేరకు సంత నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ హరి కిరణ్ మాట్లాడుతూ అనుమతి పొందిన వాహనాల ద్వారానే పశువులు రవాణ చేపట్టాలని అన్నారు. డిప్యూటీ ఎంపీడీవో మాట్లాడుతూ సంత పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సంత నిర్వాహకులకు సూచించారు. అనంతరం మౌలిక సదుపాయాలను అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొటివాడ సుందరమ్మ, పశు వైద్యాధికారి అవినాష్, పంచాయితీ కార్యదర్శి సత్యవతి, వీఆర్వో కార్తికేయ, సంత నిర్వాహకులు రౌతు విజయ లక్ష్మి, రౌతు రాము నాయుడు, కనిమెరక తిరుపతి, రౌతు గోవింద,, రౌతు శ్రీను, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాల నుండి కాలువలను, చెరువులను కాపాడుకుందాం



**శృంగవరపుకోట (మేజర్ న్యూస్) :** కాలుష్య కూరల నుండి కబ్జాల నుండి కాలువలను, చెరువులను కాపాడుకుందామని పర్యావరణవేత్త, న్యాయవాది బొబ్బిలి రామకృష్ణ పిలుపునిచ్చారు. ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడుకుందాం, భవిష్యత్తును రక్షించుకుందాం అనే నినాదంతో పర్యావరణ న్యాయ అక్షరాస్యత, సమాజ రక్షణ అనే అంశముపై న్యాయ అవగాహన సదస్సును జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు స్థానిక ఎ.వి.యన్.జూనియర్, డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన రామకృష్ణ మాట్లాడుతూ జాతీయ జల విధానం 2012 చెరువులు వంటి నీటి వనరులను ఆక్రమించకుండా, మళ్లించకుండా ఉండాలని సూచిస్తుంది. చెరువుల పరిరక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, నీటిపారుదల, రెవెన్యూ శాఖలపై ఉంటుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక చట్టాలు, ఈ నియమాలను ఖచ్చితంగా అమలు చేయకపోవడము, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం, కబ్జాల కారణంగా చెరువులు ఆక్రమణకు గురి అవుతున్నాయి. వీటికి తోడు పంచాయితీ సిబ్బంది తడి చెత్తను, పొడి చెత్తను వేరుచేసి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు మళ్ళించకుండా స్థానిక పంట కాలువల్లోను, చెరువుల్లోను డంపింగ్ చేయడం, కాల్చడం కారణంగా వాయు, జల, భూ కాలుష్యం బాగా పెరిగిపోతుందని, ఆ కలుషిత రసాయనాల నీటిని ఉపయోగించి ఉత్పత్తి చేసిన ఆహార పంటలు విషమయమై మానవులు, ఇతర జీవుల ఆరోగ్యానికి హాని కలుగుతుందన్నారు. జీవన ప్రమాణాలు, ఆయుష్షు క్షీణిస్తుందన్నారు. జిల్లాలో చెరువుల సంరక్షణ పట్ల నిర్లక్ష్యం ప్రతిచోటా కనిపిస్తుందన్నారు. శృంగవరపుకోట, కొత్తూరు, భర్తాపురం, భవానీ నగర్, సీతంపేట, పోతనాపల్లి, గోస్తనీ నదీ సమీప కాలువ, ధర్మవరం, బొద్దాం, కళ్ళేంపూడి, నరవ తదితర గ్రామాల చెరువుల్లో పంచాయితీలు చెత్తను పంట కాలువల్లో పారబోస్తున్నారు, ప్లాస్టిక్ వ్యర్థాలను తగలబెడతున్నారు. స్థానిక విశాఖ రహదారి నుండి కొత్తూరు వరకు ప్రధాన పంట కాలువలు పూర్తిగా ఆక్రమణకు గురి అయినట్లు నివేదికలు ఉన్నాయి. కాలుష్యకోరల నుండి, కబ్జాల నుండి కాలువలను, చెరువులను కాపాడుకునేందుకు చెరువు సంఘాల వారు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అరిగి దేముడు, మండల న్యాయ సేవల కమిటీ సూపరిండెంట్ కె. శ్రీనివాసా రావు, కళాశాల డైరెక్టర్లు ఎ. రమేష్ నాయుడు, సాయి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.సత్యవేణి, అధ్యాపకురాలు కె.రమణి, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజేపి అధ్యక్షులు కలిసిన
## గుర్ల మండల బిజెపి పార్టీ అధ్యక్షులు



**గుర్ల జనవరి 2 మేజర్ న్యూస్ :** రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్‌ను గుర్ల మండల పార్టీ అధ్యక్షులు పోలిపల్లి కనకరాజు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ మండల లో జరుగుతున్న విశేషాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ స్థితిగతులు ఇక్కడ జరుగుతున్న పార్టీ కార్యకలాపాలపై ఆరా తీశారు. మండలంలో పార్టీ బలోపేతానికి గట్టిగా కృషి చేయాలని కార్యకర్తలతో మమేకమై పార్టీ లక్ష్యాలను ప్రజల్లో తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా కనకరాజు మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ ఎప్పటికప్పుడు గ్రామాల్లో బిజెపి పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు.

# భారత మహిళా క్రికెట్ జట్టు తో 'మీట్ , గ్రీట్' కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఎస్‌బిఐ లైఫ్ , బీసీసీఐ

**విశాఖపట్నం, జనవరి 2, మేజర్‌న్యూస్:** ఆర్థిక రక్షణకు మించి కలలను సాకారం చేయటంలో తమ నిబద్ధతను పునరుదాటిస్తూ, భారతదేశంలో ఎక్కువ మంది అభిమానించే జీవిత బీమా సంస్థలలో ఒకటి కావటంతో పాటుగా బీసీసీఐ యొక్క అధికారిక భాగస్వామి అయిన ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, కోల్‌కతాలోని ఉదయన్ ఎన్జిఓ కు చెందిన ఐదుగురు బాలికల కోసం విశాఖపట్నంలోని ఏసిఏ విడిసిఏ క్రికెట్ స్టేడియంలో ప్రత్యేక మీట్ & గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించింది. జాతీయ మహిళా క్రికెట్ జట్టు సభ్యులతో ముఖాముఖి సంభాషించడానికి ఈ ఐదుగురికి అరుదైన మరియు స్ఫూర్తిదాయకమైన అవకాశాన్ని అందించింది. ఉదయన్ ఎన్జిఓ నుండి వచ్చిన ఐదుగురు బాలికలు – సుపర? మహతో (9)బీ ఏంజెల్ బౌరి (10)బీ రోష్ని కర్మాకర్ (10)బీ మినాటి బాస్కే (10)బీ అనురాధ మండి (11) భారత మహిళల క్రికెట్ జట్టులోని అత్యంత ప్రసిద్ధ క్రీడాకారిణులతో ముచ్చటిస్తూ ఒక మరపురాని రోజును గడిపారు. ఈ క్రికెటర్లలో హర్మన్‌ప్రీత్ కౌర్, స్నేహ్ రాణా, షఫాలి వర్మ & హర్లీన్ డియోల్ వంటి వారు వున్నారు. ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ మరియు బీసీసీఐ నిర్వహించిన మీట్ & గ్రీట్ కార్యక్రమంలో ఈ బాలికలు భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ మహిళా క్రికెటర్లతో కలిసి ప్రాక్టీస్ నెట్స్‌లోకి అడుగుపెట్టారు. బాలికలు, ప్రపంచ ఛాంపియన్‌ల మధ్య నవ్వులు, హర్ష ధ్వానాలు మరియు హృదయపూర్వక సంభాషణలు ఈ రోజును నిజంగా చిరస్మరణీయంగా మార్చాయి. బాలికలపై శాశ్వత ముద్ర వేశాయి. ధైర్యం మరియు ఆత్మవిశ్వాసంతో తమ ఆశయాలను కొనసాగించడానికి వారిని ప్రేరేపించాయి. ఎస్‌బిఐ లైఫ్ యొక్క కొనసాగుతున్న కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం పేద పిల్లలకు విద్య, సమగ్ర అభివృద్ధి, ముఖ్యంగా వారి కలలకు మద్దతు ఇవ్వడం ద్వారా వారిని తీర్చిదిద్దుతుంది. జాతీయ క్రీడా దిగ్గజాలను కలుసుకునే అవకాశం ఈ బాలికలకు అందించటం ద్వారా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని కలిగించడం, ఆకాంక్షలను విస్తృతం చేయడం మరియు ఏ కల కూడా పెద్దది కాదనే నమ్మకాన్ని బలోపేతం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యంగా పెట్టుకుందని ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాండ్, కార్పొరేట్ కమ్యూనికేషన్ మరియు సిఎస్ఆర్ చీఫ్ రవీంద్ర శర్మ తెలిపారు.

# రైతులకు పూర్తి భద్రత రాజముద్ర పట్టాదారు పాసు పుస్తకం

## – పుస్తకాలను రైతులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ – ఇది చంద్రబాబు ప్రభుత్వం యొక్క పారదర్శక పాలన కు నిలువెత్తు సాక్ష్యం ఎమ్మెల్యే



**రణస్థలం, జనవరి 2, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం వల్లభరావుపేట లో రెవిన్యూ శాఖ వారు ఏర్పాటు చేసిన పట్టాల పంపిణి కార్యక్రమం లో ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు పాల్గొని రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ గ మాట్లాడుతూ అధికారిక ప్రభుత్వ రాజముద్రతో భూ యజమానులకు సరికొత్త పట్టాదారు పాసు పుస్తకాలను ప్రభుత్వం అందించడం, అలాగే ఎటువంటి అదనపు ఖర్చు లేకుండా కొత్త పాసు పుస్తకాలను అందజేయడం జరుగుతుందని, గ్రామసభల ద్వారా ఈ ప్రక్రియ జరగడం వల్ల సామాన్యులకు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా, తమ గ్రామంలోనే సమస్యలను పరిష్కరించుకునే వీలు కలుగుతుందని. భూ రికార్డుల ఆధునీకరణలో ఈ అడుగు కీలకమైన మార్పు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో పిసిని జగన్నాధం నాయుడు, మండపాక కనకరావు, ఎంపీటీసీ లు దన్నాన వంశీ, సూరాడరాముడు,పిసిని ఆసిరినాయుడు, పైడి అప్పుడు దొర,రెడ్డి కోటేశ్వరరావు, వడ్డాది శ్రీనివాసరావు, ఏ ఎం సి డైరెక్టర్ అనంత్ మహంతి, పిఏసి ఎస్ డైరెక్టర్ దన్నాన రవీంద్ర, స్థానిక నాయకులు బొంతు రమణ,గురాన రామారావు, బొంతు ఆనంద్ మరియు తహసీల్దార్ గారు రెవిన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కోట గోవిందరావుకు జర్నలిస్టులు అభినందన



**ఆమదాలవలస, జనవరి 2, మేజర్‌న్యూస్:** వైసీపీ సీనియర్ నాయకుడు, జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావును ఆమదాలవలస ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు అభినందించారు. ఇటీవల నూతన కార్యవర్గం ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు, ఇతర జర్నలిస్టులు కోట గోవిందరావుకు సాలువతో సత్కరించి మెమొంటోను అందజేశారు. పాత్రికేయులు అభినందించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. పాత్రికేయులకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జి. రమణారావు,ఉపాధ్యక్షుడు తాండ్ర అప్పలనాయుడు, కార్యదర్శి మోహనరావు, కోశాధికారి దుర్గారావు, ట్రెజరర్ వాసుదేవరావు, గౌరవ అధ్యక్షుడు ప్రసాద్ రావు సీనియర్ జర్నలిస్టులు వై. శ్రీనివాసరావు, కె.వి రమణ, శంకర్, బొడ్డేపల్లి అప్పలనాయుడు, చంటి శర్మ, దుప్పల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గంటెల సుమన మృతి



**పాయకరావుపేట, జనవరి 2 , మేజర్‌న్యూస్:** పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే గంటెల సుమన(68) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న గంటెల సుమన విశాఖలోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. తెలుగుదేశం పార్టీ నుంచి పాయకరావుపేట ఎమ్మెల్యేగా 1983లో మొదటిసారి గెలిచారు.అనంతరం సుమన కాంగ్రెస్ పార్టీ లో చేరారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పాయకరావుపేట నుంచి రెండుసార్లు పోటీ చేసి ఓటమి పాలయ్యారు.ఆమె మృతి పట్ల రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, పాయకరావుపేటకు చెందిన నాయకులు,కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.

# నేటి నుండి సత్యవరంలో ఎన్‌ఎస్‌ఎస్ సేవా శిబిరం..



**నరసన్నపేట, జనవరి 2, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ఎల్విఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం నుండి సత్యవరం గ్రామంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవా శిబిరం కార్యక్రమాలు వారం రోజులపాటు చేపడతామని ప్రిన్సిపాల్ మట్ట ప్రసాద్ రావు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆర్థిక సర్వే, పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ పథకాలపై వివరణ, సామాజిక భద్రత అంశాలపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు.

# పట్టాదారు పాస్ పుస్తకాలు జగన్ బొమ్మ తో కాదు ప్రభుత్వ రాజముద్ర ఉండాలి

## – వల్లభరావుపేటలో పట్టాదారు పాసుపుస్తకం పంపిణీ కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి



**రణస్థలం, జనవరి 2, మేజర్‌న్యూస్:** విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ముఖ్యఅతిథిగా శుక్ర వారం ఎచ్చెర్ల శాసనసభ్యులు నడికుదుటి ఈశ్వరరావు ఆధ్వర్యంలో రణస్థలం మండలం, వల్లభ రావు పేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు పంపిణీ చేయు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కలిసెట్టి అప్పలనాయుడు వల్లభరావుపేట గ్రామానికి చెందిన బొంతు రమణ అనే రైతుకి వారి క్షేత్రం వద్ద నూతన పట్టాదారు పాసుపుస్తకం అందజేసి అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగన్ రెడ్డి రైతుల హక్కు అయినటువంటి పట్టాదారు పాసు పుస్తకంలో జగన్ బొమ్మలు వేసుకుని వారికి అభద్రత భావం కలిగించి భయ భ్రాంతులకు గురి చేశారు. కానీ మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు వారి అనుభవంతో, వారి పరిపాలన దక్షతతో రైతుల భూములను రీ సర్వే చేయించి పట్టాదారు పాసు పుస్తకాలపై రాష్ట్ర ప్రభుత్వం రాజముద్ర వేయించి రైతులుకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం హర్షనీయమని దానికి గాను రైతుల నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ తో పాటు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, రైతులు, సంబంధిత రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి అయ్యప్ప స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వర యాగ మహోత్సవం



**ఆమదాలవలస, జనవరి 2, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణం అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం నుంచి బుధవారం వరకు 5 రోజులపాటు నవగ్రహ సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు తమ్మినేని విద్యాసాగర్, ఆలయ అర్చకులు ఆరవెల్లి భాస్కర శర్మ శుక్రవారం తెలిపారు. పూజా కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు విగ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పరిషత్ ప్రాయశ్చిత్తం, ప్రత్యేక పూజలు, సుబ్రహ్మణ్యం అభిషేకం, విశేష హోమాలు, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణ మహోత్సవం జరపనున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొనాలని కోరారు.

# జనవరి 4 చలో విశాఖ కు కార్మికులు తరలి రావాలి, సిఐటియు



**అచ్చుతాపురం, జనవరి 2, మేజర్‌న్యూస్:** ఎస్ఇజెడ్, బ్రాండ్‌ఎక్స్ పరిశ్రమల కార్మికులు విశాఖపట్నంలో జరిగే సిఐటియు బహిరంగ సభకు తరలిరావాలని కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ కె సోము నాయుడు మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కారానికి సిఐటియు అఖిలభారత మహాసభలు ముగింపు సందర్భంగా చలో విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి భారీ ర్యాలీ మున్సిపల్ స్టేడియం టౌన్ కొత్త రోడ్డు వద్ద లక్షలాది మందితో జరిగే సిఐటియు బహిరంగ సభ కు వేలాదిగా కార్మికులు తరలి రావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలు రూపకల్పన చేస్తారని ,లేబర్ కోడ్స్ రద్దు కొరకు కార్మికులంతా ఏకమై పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందవరపు నారాయణరావు, కె రమణ, శనివాడ పొట్టినాయుడు, టక్కల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్వేఛరథంలో చెత్త వెయ్యండి సరుకులు తీసుకెళ్లండి

### – జగన్నాధపురం సర్పంచ్ కరెడ్ల బుల్లెమ్మ



**అచ్చుతాపురం, జనవరి 2, మేజర్‌న్యూస్:** ఇంటి చెత్తను ఎక్కడ పడితే అక్కడ వెయ్యకండి ఇంటి వద్దకు వచ్చే స్వేఛ్ఛారథం సిబ్బందికి అందజేయండి మీకు కావాల్సిన ఇంటి సరుకులు ఉచితంగా తీసుకోవచ్చని ఉచితంగా తీసుకోవచ్చని సర్పంచ్ కరెడ్ల బుల్లమ్మన్నారు చెత్త ఇవ్వండి.. సరుకులు తీసుకోండి: సర్పంచ్ బుల్లెమ్మ ఎం జగన్నాధపురం స్వఛ్ఛారథంలో ప్లాస్టిక్ వస్తువులు, అట్టపెట్టెలు వంటివి తీసుకుని నిత్యావసర సరుకుల పంపిణీ ఎం జగన్నాధపురంలో వీధు ల్లో స్వఛరేథం ద్వారా చెత్తను. సేకరించి సర్పంచ్ బుల్లెమ్మ చేతుల మీదుగా సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర రేగా సర్పంచ్ మాట్లాడుతూ ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశా లతో గ్రామా ల్లో ఇంట్లో పనికి రాని వాటి ని బహిరంగ ప్రదే శాల్లో పడేయకుండా స్వఛరేథం ద్వారా సేకరిస్తున్నారు. వాట ర్ బాటిళ్లు, పాలి థీన్ సంచులు, పాడైన ప్లాస్టిక్ వస్తువులు, వ్యర్థాలు తీసుకుని ఇచ్చే నిత్యావసరాల్లో., పప్పు, ఉప్పు, చింతపండు, సబ్బులు వంటివి ఉంటున్నాయన్నారు. ఈ రథాన్ని ప్రజలందరూ వినియోగిం చుకోవాలని ఆమె కోరారు.

## నేడు మండల సర్వ సభ్య సమావేశం



**అనకాపల్లి, జనవరి 2, మేజర్ న్యూస్:** స్థానిక మండల సమావేశ మందిరంలో శనివారం ఉదయం 10:30 గంటలకు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు(ఎంపీపీ) గొర్లె సూరిబాబు అధ్యక్షతన నిర్వహించనున్నామని అనకాపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి పి ఆశాజ్యోతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు సర్వసభ్య సమావేశమునకు అందరూ మండల స్థాయి అధికారులు పూర్తి సమాచారంతో సమావేశమునకు హాజరవుతారని గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు విధిగా హాజరు కావాలని ఆమె కోరారు.

# కృష్ణదేవరాయుల వారి చిత్రపటాన్ని తొక్కి అవమానపరిచిన చిర్ల జగ్గారెడ్డిని అరెస్టు చేయాలి

### – కృష్ణదేవరాయ సంక్షేమ భరోసా కేంద్రాల వ్యవస్థాపకులు

### కర్రి వెంకటరమణ డిమాండ్



**అచ్చుతాపురం, జనవరి 2, మేజర్‌న్యూస్:** దక్షిణ భారతదేశాన్ని ఏకచక్రాదిపత్యముగా ఏలినటువంటి మహారాజ్ చిత్రపటాన్ని రావులపాలెంలో జరిగిన సంఘటనలో క ృష్ణ దేవరాయలు వారి చిత్రపటాన్ని కాళ్ళతో తొక్కి అవమానపరిచిన మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గారెడ్డిని అరెస్టు చేయాలని ఇటువంటి చర్యలు పునరావ ృత్తం కాకుండా అటువంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు చర్యలు తీసుకోనట్లయితే రాష్ట్రవ్యాప్తంగా క ృష్ణ దేవరాయల వారి అభిమాన సంఘాలన్నీ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేయుటకు సిద్ధమవుతారని ఈ విషయంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు కూడా జగ్గారెడ్డి పై చర్యలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ రాజముద్రలతో భూమి పాస్ పుస్తకాలు పంపిణీ

### – ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్



**మునగపాక, డిసెంబర్ 2, మేజర్ న్యూస్:** మండలం లో చూచుకొండ గ్రామంలో ప్రభుత్వ రాజముద్ర తో భూమి పట్టాదారుల పాసుపుస్తకం పంపిణీ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ సీఎం వైయస్ జగన్ తో ఫోటో ముద్రించి పాస్ పుస్తకం పంపిణీ చేశారని ఆ ముద్రించిన పాస్ పుస్తకాలతో బ్యాంకు వారు సైతం రుణాలు ఇవ్వలేదని, అన్నారు, మనకు వారసత్వంగా, కొనుగోలు చేసుకున్న భూములకు వాళ్ల ఫోటోలతో ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు, అందుకే రైతులు ఓటుతో బుద్ధి చెప్పి , కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారని అన్నారు రైతుల పక్షాన ఎప్పుడూ కూటమి ప్రభుత్వం ఉంటుందని అని అన్నారు కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతుల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కూటమి నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ పి.సత్యనారాయణ, ఎంపీటీసీ కాంగ్రేగుల కిరణ్ కూటమి నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరశురాం, కొయిలాడ దశావతారం, ఎల్లపు భాస్కరరావు, కాళ్ల చంద్రమోహన్ , క్లస్టర్ ఇంచార్జ్ కాంగ్రేగుల శంకర్, కర్రీ రామ నాగేశ్వరరావు కూటమి కార్యకర్తలు ప్రభుత్వాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకి భూమి హక్కుల భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

### – డిప్యూటీ తహసిల్దార్ శ్యామ్, ఆర్ఐ సోమేశ్

### తిమ్మరాజుపేటలో పట్టాదారుల కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ



**అచ్యుతాపురం, జనవరి 2, మేజర్‌న్యూస్:** రైతులకి భూహక్కు భద్రత కల్పించా డమే ప్రభుత్వ లక్ష్యంమని డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్ కుమార్, ఆర్ ఐ సోమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం తిమ్మరాజుపేట గ్రామంలో రాజ ముద్రతో ముద్రించిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర రేగా వారు మాట్లాడుతూ గతంలో ఇచ్చిన భూహక్కు పత్రాలను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యలక్ష్మి శివబాపు నాయుడు, శరగడంజగ్గారావు, కర్రీ భద్ర రాజులు, కర్రీజోగినాయుడు, మళ్లచిన్నబాబు, కర్రినాయుడు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కేరీర్ కార్నర్ విద్యార్థులకు ఉన్నతమైన కేరీర్



**కొత్తూరు, డిసెంబర్ 2, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా అమలు చేస్తున్న కేరీర్ కార్నర్ గైడెన్స్ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కు తీర్చి దిద్దేందుకు ఎంతో ఉపయోగ పడుతుందని జిల్లా కేరీర్ మరియు మెంటల్ హెల్త్ కౌన్సిలర్ అంపిలి ప్రశాంత్ అన్నారు. కొత్తూరు మండలం కడుము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేసిన కేరీర్ కార్నర్ గైడెన్స్ కార్యక్రమానికి పాఠశాల హెచ్ యం గొర్లె తిరుమల రావు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎలా ఉపయోగప డుతుందో విద్యార్థులకు వివరించారు. దీనిని విద్యార్థులు శ్రద్ధతో ఆలకించి అవగాహన చేసుకోవాలని హెచ్ యం తిరుమల రావు అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆల్ న్యూ కియా సెల్టోస్‌ను ఆవిష్కరించిన కియా ఇండియా



**విశాఖపట్నం, జనవరి 2, మేజర్‌న్యూస్:** కియా ఇండియా ఈరోజు ఆల్ న్యూ కియా సెల్టోస్ ధరలను ప్రకటించింది. దీనితో మిడ్ ఎస్‌యూవీ విభాగంలో ఒక బలమైన ముద్ర వేస్తూ, వినియోగదారులు తమకు ఇష్టమైన ఎస్‌యూ వీని సొంతం చేసుకునేందుకు రూ. 10.99 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరతో ఒక ఆకర్షణీయమైన అవకా శాన్ని అందిస్తోంది. తన రెండో తరం, బిగ్గర్, బోల్డ్, మరింత ప్రోగ్రెసివ్ ఎస్ యూ వీ ని విస్త ృత శ్రేణి కస్టమర్లకు అందుబాటులోకి తీసుకురావ డం ద్వారా, కియా ఈ విభాగాన్ని నిర?యాత్మకంగా పునర్నిర్వచిస్తోంది. ఆల్ న్యూ కియా సెల్టోస్ ఆధునిక భారతీ య కుటుంబాలు, ఎస్‌యూవీ కొనుగోలుదారులకు అత్యంత సంపూర?, ఆకర్షణీయమైన ఎంపికలలో ఒకటిగా తన స్థానాన్ని బలోపేతం చేసుకుంటుంది. అసాధారణమైన ధర వద్ద స్పేస్, అధునాతనత, భద్రత, సాంకేతికతల పరిపూర? మిశ్రమాన్ని అందిస్తుంది. “భారతదేశంలో కియా ప్రయాణాన్ని రూపొందించిన ఒక బ్రాండ్ పేరు యొక్క శక్తివంతమైన పరిణామాన్ని ఆల్-న్యూ కియా సెల్టోస్ సూచిస్తుంది” అని కియా ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ గ్వాంగు లీ అన్నారు. “ఈ కొత్త తరంతో, మా ఉద్దేశ్యం స్పష్టంగా ఉంది – స్పేస్, భద్రత, సాంకేతికత, మొత్తం యాజమాన్య అనుభవం అం తటా ప్రమాణాలను పెంచడం ద్వారా మిడ్-ఎస్‌యూవీ విభాగాన్ని పునర్నిర్వచించడం. అదే సమయంలో మా వినియోగదారులకు అసాధారణమైన విలువను అందించడం అని చెప్పారు

# రి సర్వే పట్టా లు పంపిణీ



**డు(బిగుడ, జనవరి 2, మేజర్‌న్యూస్:** ఇటీవల కాలంలో భూములు గల వ్యవసాయ రైతులు రీ సర్వే చేయించుకున్న లబ్ధిదారులకు పట్టా పాస్ బుక్కులు పంపిణీ చెయ్యడం లో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని, రాష్ట్ర కనీస వేతనల సంఘం సలహా మండలి డైరెక్టర్ టి . సుబ్బారావు చెప్పారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. ఇక్కడి మండలంలోని రిసర్వ్ చేయించుకున్న కించుమండ, పోతంగి, కోర్ర, కంద్రుం నాలుగు పంచాయతీల్లోని151 మంది లబ్ధిదారులకు పట్టాలు మంజూరయ్యాయి అన్నారు. ఈ నేపథ్యంలో కించుమండ పంచాయతీ పరిధిలో ఉన్న కుసుమగూడ గ్రామంలోని రెవిన్యూ శాఖ ద్వారా రిసర్వ్ చేయించుకున్న 66 మందికి శుక్రవారం పట్టా పాస్ బుక్కులు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా మిగతా మూడు పంచాయతీల్లోని ఐదో తారీఖున కంద్రుం పంచాయతీలోని 56 మందికి, కొర్ర పంచాయతీలో నీ 16, పోతంగి 13 రిసర్వ్ చేయించుకున్న పట్టా పాస్ పుస్తకాలు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గతంలో వైఎస్ఆర్సిపి అధికారంలో ఉన్నప్పుడు భూముల రిస్ సర్వే పేరిట కోట్లది రూపాయలు ప్రజాధనం వ ృధా చేసిందని ఆయన ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం భూమిపై ప్రతి ఒక్క లబ్ధిదారుడికి రైతుకి న్యాయం చేసే దిశగా పనిచేస్తుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ త్రివేణి, టి ఎన్ టి యు సి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, ఏం స్వామి, టిడిపి మండల అధ్యక్షుడు కే. ఆనంద్, పిఎసిఎస్ బ్యాంక్ చైర్మన్ సుబ్బారావు, ఎంపీటీసీ అర్జున్, విఆర్ఓ సింహాచలం, రెవెన్యూ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు అధిక రేట్లకు అమ్మితే చర్యలు తప్పవు



**మెలియాపుట్టి, జనవరి 2, మేజర్‌న్యూస్:** రబీ కాలంలో పండిస్తున్న పంటలకు ముఖ్యంగా మొక్కజొన్న, వరి, సోడి,ప్రొద్దుతిరిగుడు పంటలకు రైతులకు అవసరమైన ఎరువులు మండల కేంద్రంలో సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్. దాన కర్ణుడు తెలిపారు ముఖ్యంగా రైతు సేవా కేంద్రం కరజాడ, పిఎసిఎస్ కోసమాల(గోకర్ణపురం), శ్రీ శ్రీనివాస ఫెర్టిలైజర్స్ మరియు సాయిబాలాజి ట్రేడర్లు దగ్గర యురియా 30 టన్నులు ఉన్నాయన్నారు. రైతులు తమ సమీప రైతు సేవా కేంద్రాన్ని సందర్శించాలన్నారు. శుక్రవారం మెలియాపుట్టి మండలంలోని చాపరా గ్రామంలో సాయి బాలాజీ ట్రేడర్ ఎరువుల దుకాణాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి దాన కరు?డు తనిఖీలు నిర్వహించారు. రైతులకు అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోజువారి ఎరువుల అమ్మకాలు మరియు లభ్యత వివరాలు స్టాకు బోర్డు , ఇపోస్ నందు అలాగే స్టాక్ బుక్ లో పొందుపరచాలని తెలియజేశారు. ముఖ్యంగా ఈపాస్ మెషిన్ లో ఎవరైతే రైతు ఎరువులు తీసుకుంటారో వాళ్ళ పేర్లు మాత్రమే నమోదు చేయాలని తెలియజేశారు. ఎరువుల విషయంలో రైతులు ఎలాంటి సందేహాలు ఉన్నా స్థానిక గ్రామ వ్యవసాయ సహాయకుల్ని లేదా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని రైతు సోదరులకు కోరారు

## బట్టివలస పాఠశాల పునర్నిర్మాణానికి కృషి



**అరకులోయ, జనవరి 2, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని మాదల పంచాయతీకి చెందిన బట్టివలస ప్రాథమిక పాఠశాల పునర్నిర్మాణానికి కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్, ఏపీ ఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి.దొన్ను దొర అన్నారు.శిథిలావస్థకు చేరిన బట్టివలస ప్రాథమిక పాఠశాలను ఆయన శుక్రవారం సందర్శించారు.తరగతి గదులు,మరుగుదొడ్లను పరిశీలించిన తర్వాత ఆయన విద్యార్థులతో విద్యాబోధనలో నాణ్యత గురించి పరీక్షించారు. అనంతరం పాఠశాల పరిస్థితిపై ఉపాధ్యాయులు దొన్నుదొరకు వివరించారు.ఈ సందరరేగా దొన్నుదొర మాట్లాడుతూ శిథిలావస్థకు చేరుకున్న బట్టివలస ప్రాథమిక పాఠశాల పునర్నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. పాఠశాల భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు అయ్యేలా చూస్తామన్నారు.పాఠశాల నిర్మాణం జరిగేలా తన శక్తి వంచన లేకుండా క ృషి చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బొరిబొరి లక్ష్మీ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లోకోయి.మహాదేవ్,ప్రధాన కార్యదర్శి పాంగి.రాజు,యువజన నాయకులు కిల్లో.శ్యామ్,బొరి బొరి. పోతురాజు,సూపర్ మాజీ ఎంపీటీసీ వంతల. వెంకటరావు,క్లస్టర్ కో ఆర్డినేటర్ కె.నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## బస్సులు జాగ్రత్తతో నడపాలి

**: కాశీబుగ్గ సి.ఐ రామకృష్ణ**



**పలాస, జనవరి 2, మేజర్‌న్యూస్:** ఆర్టీసీ బస్సులు నడిపే సమయంలో డ్రైవర్లు తగు జాగ్రత్తలు పాటించాలని కాశీబుగ్గ సిఐ వై రామక ృష? అన్నారు. పలాస ఆర్టీసీ డిపో వద్ద శుక్రవారం ఆర్టీసీ వారోత్సవాల్లో భాగంగా ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ బస్సులు నడిపే సమయంలో ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. బస్సులు నిలిపే ప్రాంతంలో, ప్రయాణికులు ఎక్కి దిగే సమయంలో జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చున్నారు.ప్రయాణికులతో మర్యాద పూర్వకంగా మెలగాలన్నారు. చిన్న చిన్న విషయాలను పట్టించుకోకుండా ముందుకు వెళ్ళినప్పుడే ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు.కార్యక్రమంలో పలాస ఆర్టీసీ డిపో మేనేజర్ శ్యాం సుందర నాయుడు అసిస్టెంట్ మేనేజర్ కరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు



**అరకులోయ, జనవరి 2, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆకళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు నేతృత్వంలో పి. ఎం.ఉష కార్యక్రమంలో భాగంగా "వర్క్ షాప్ ఆన్ మెంటల్ హెల్త్ అవేర్నెస్ ఫర్ అడ్జెన్ లెర్నర్స్"పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు.కళాశాలలో ఉదయం సమయంలో మానసిక ఆరోగ్యంపై వర్క్ షాప్,సాయంత్రం వేళల్లో ఆత్మరక్షణపై వర్క్ షాప్ ఏర్పాటు చేశారు.కళాశాల భవన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాలను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి.చలపతిరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమైనదన్నారు.సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు అన్ని రంగాల్లో రాణించగలుగుతారన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తపరిచారు. మానసికంగా ఆరోగ్యంగా ఉంటే అవగాహనను పెంపొందిస్తుందని, అదేవిధంగా ముందస్తు జోక్యాన్ని ప్రోత్సహిస్తుందని, అన్ని విధాలుగా శ్రేయస్సును మెరుగుపరుస్తుందని, ముఖ్యంగా చికిత్స చేయని పరిస్థితుల యొక్క వినాశకరమైన ప్రభావాలను తగ్గిస్తుందని విద్యార్థులకు ఆయన వివరించారు.మానసిక, శారీరక ఆరోగ్యం లోతుగా అనుసంధానించబడి రోజువారి జీవితం,సంబంధాలు,ఉత్పాద కథలు ప్రభావితం చేస్తుందని, బహిరంగ సంభాషణలు ప్రోత్సహించడం,జ్ఞానాన్ని పెంచడం,సంరక్షణకు ప్రాప్యతను మద్దతు ఇవ్వడం ద్వారా అవగాహన వ్యక్తులు, కుటుంబాలు సమాజ తిథి స్థాపకతను నిర్మించుకోవడానికి, సంతృప్తికరమైన జీవితాన్ని గడపడానికి సహాయపడుతుందని ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.శశి కుమార్ మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం సరిగ్గా లేని పక్షంలో శారీరక పరిస్థితులను మరింత దిగజారుస్తుందన్నారు.ఈ దిగజారుడు పరిస్థితి నుంచి బయటపడాలంటే మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం,సమయానికి భుజించడం,నిద్రించడం వంటివి చేసినట్లయితే శారీరక ఆరోగ్యం పై సానుకూల ప్రభావం పడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్.పి.ఓ కె. బాలరాజు మాట్లాడుతూ మానసిక అనారోగ్యాలకు కారణాలు,సంకేతాల గురించి విద్యార్థినులకు క్షుణంగా అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథి రిసోర్స్ పర్సన్ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ట్రైనర్ ఎన్.మాయావతి మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం అంటే మన ఆలోచనలు,భావాలు,ప్రవర్తన, సమతుల్యతలో ఉండటం, అదేవిధంగా శారీరిక ఆరోగ్యం లాగే మానసిక ఆరోగ్యం కూడా ఎంతో ప్రధానమైనదన్నారు. మనం రోజు వారి పనులను సక్రమంగా చేయడానికి, ఒత్తిడిని ఎదుర్కోవడానికి, ఇతరులతో మంచి సంబంధాలు కొనసాగించడానికి,సరైన నిర్ణయాలు తీసుకోవడానికి మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమైనదని ఆమె చెప్పారు.ఒత్తిడి, ఆందోళన,డిప్రెషన్, నిద్రలేమి, భయాలు,ఆత్మవిశ్వాస లోపం మానసిక సమస్యలకు ఇవి దారితీస్తుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సిహెచ్.రక్షిత, సీనియర్ అధ్యాపకులు కె. ధర్మారావు,డాక్టర్ కె.స్వర్ణలత, డాక్టర్ మురళీకృష్ణ,పలువురు అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీలు పాల్గొన్నారు.

## దూకులపాడు హెచ్ఎం కు ఘన సన్మానం



**నరసన్నపేట, జనవరి 2, మేజర్‌న్యూస్:** దూకులపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా ఆంగ్ల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు కె. వి రమణయ్య ను పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ అల్లు అసిరి నాయుడు, పాల్గొన్నారు. నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని, పాఠశాల అభివ ృద్ధికి ఉపాధ్యాయులు అందరూ క ృషి చేయాలని సర్పంచ్ అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు అప్పలనాయుడు, భాను బేగం, ప్రభావతి, త్రినాధ రావు, కల్పన, వి ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు స్వీట్ బాక్సులు పంపిణీ



**మునగపాక, జనవరి 2, మేజర్‌న్యూస్:** మండలంలో నాగులపల్లి విశాఖ డైరీ పాల సంఘం అధ్యక్షులు దొడ్డి గంగు నాయుడు ( బుజ్జి) పాలు పోసే రైతులకు నూతన సంవత్సరం సందరరేగా స్వీట్ బాక్సులును పంపిణీ చేశారు, ఈ సందరరేగా బుజ్జి మాట్లాడుతూ వ్యవసాయం మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న పాడి రైతులకు ప్రతి సంవత్సరం స్వీట్ బాక్స్ లు ని పంపిణీ చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో పెతకం శెట్టి సన్యాసినాయుడు, కర్రీ సత్యనారాయణ, దాడి పురంధర్, కాండ్రేగుల కృష్ణ, స్టాప్ బి శివ, మల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి భరోసా

### – కారుణ్య నియామక ఉత్తర్వులను అందజేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి, జనవరి 2, మేజర్‌న్యూస్:** పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ అకాల మరణం చెందిన సిబ్బంది కుటుంబాలకు అండగా నిలవడంలో అనకాపల్లి జిల్లా పోలీసు యంత్రాంగం మరోసారి తన మానవత్వాన్ని చాటుకుంది. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ముంచింగిపుట్టు పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తూ, 2021లో అనారోగ్యంతో కన్నుమూసిన చీమల చెల్లయ్య సేవలను గుర్తించి, వారి కుటుంబానికి బాసటగా నిలిచారు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా. మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ కుమారుడు చీమల చంద్రశేఖర్ కు కారుణ్య నియామకం కింద జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా ఉద్యోగ అవకాశం కల్పించారు. ఇందుకు సంబంధించిన నియామక ఉత్తర్వులను నేడు ఎస్పీ స్వయంగా అతనికి అందజేశారు. ఈ సందరరేగా ఎస్పీ నియామక పత్రం పొందిన చంద్రశేఖర్‌తో మాట్లాడుతూ ఉద్యోగంలో చేరే మొదటి రోజున ఏ స్థాయి ఉత్సాహం, క్రమశిక్షణ ఉంటాయో, పదవీ విరమణ వరకు అదే అంకితభావం కొనసాగించాలని కోరారు. ప్రస్తుత సమాజంలో ఉద్యోగ బాధ్యతలు, నైతిక విలువలు, వృత్తి పట్ల గౌరవం కలిగి ఉండాలని హితవు పలికారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, కుటుంబాన్ని గౌరవప్రదంగా చూసుకోవాలని సూచించారు. తన తండ్రి మరణంతో ఇబ్బందుల్లో ఉన్న తమ కుటుంబానికి, జిల్లా ఎస్పీ చొరవతో ఉద్యోగం లభించడం పట్ల చంద్రశేఖర్ భావోద్వేగానికి లోనయ్యారు. తమ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించినందుకు ఎస్పీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, క్రమశిక్షణతో విధులను నిర్వర్తిస్తానని ఈ సందరరేగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ సి.హెచ్.తిలక్ బాబు, సీనియర్ అసిస్టెంట్ బీమాబాయి, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు వద్దకే ధాన్యం కొనుగోలు

### – ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**మునగపాక, జనవరి 2, మేజర్‌న్యూస్:** మండలంలో చూచుకొండ గ్రామంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభించారు, గత ప్రభుత్వంలో రైతులను పలు ఇబ్బందులకు గురిచేసి, కేంద్రాల వద్దకే రైతులను తీసుకు రమ్మని చెప్పేవారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో గ్రామంలో ఉన్న గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ను సంప్రదిస్తే ధాన్యమును టెస్టింగ్ చేసి రైతుల కమతాల వద్దకే వ్యాన్ ను పంపించి అక్కడే తూనికలు వేసి పట్టుకెళ్లే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు, మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ జోస్నాకుమారి మాట్లాడుతూ 100 కేజీలు 2370/ రూపాయలు చొప్పున తీసుకుంటారని, అలాగే ఈరోజు మునగపాక లో మూడు టన్నుల ధాన్యంనే కొనుగోలు చేసామని అన్నారు, ఈ కార్యక్రమంలో టెక్కలి పరుశురాం, దొడ్డి శ్రీనివాసరావు, మల్ల కాళేశ్వరరావు, కాళ్ళ చంద్రమోహన్, ఆడారి గోవిందరావు, మొల్లేటి ఆనంద్, కాండ్రేగుల గాంధీ, బొడ్డేడ అప్పలనాయుడు, ఆడారి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షలకు శుభాకాంక్షలు




**అనకాపల్లి, జనవరి 2, మేజర్‌న్యూస్:** స్థానిక రింగ్ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళా సురేంద్ర మర్యాద పూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూకాంబిక దేవస్థానం డైరెక్టర్, పొలిమేర ఆనంద్, బోగలింగేశ్వర దేవస్థానం డైరెక్టర్ మల్ల సూరిబాబు, గోల్డ్ వాసు, బుద్ధ జోగి నాయుడు, సోషల్ మీడియా కోర్డినేటర్ భాను చంద్ర, జొన్నాడ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం



**అచ్చుతాపురం, జనవరి 2, మేజర్‌న్యూస్:** యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రజా దర్బార్ లో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు ఆర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మరియు యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ ధూళి రంగనాయకులు , పట్టణ అధ్యక్షులు గొర్లి శివన్నారాయణ మూర్తి, మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు దంట్ల వెంకటస్వామి, వార్డు అధ్యక్షులు కరెడ్ల మల్లికార్జునరావు, భీముని సత్యనారాయణ, కోరిమిల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రాజ ముద్రతో ఉన్న పాస్ పుస్తకాలే సరైన నిర్ణయం

### : ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు



**రావికమతం, జనవరి 2, మేజర్‌న్యూస్:** తాతల నాటి నుంచి హక్కు కలిగిన భూములకు రాజముద్ర తో కూడిన పాసుపుస్తకాలు అందించడం ప్రజాస్వామ్యబద్ధమని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు తెలిపారు. మండలంలో రావికమతం, గుమ్మలపాడు, గ్రామాలలో శుక్రవారం రైతులకు రాజ ముద్ర తో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పాలకులు శాశ్వతం కాదని రాజముద్ర శాశ్వతమని నమ్మిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థికంగా ఇబ్బంది అయినప్పటికీ రాజముద్రలతో కూడిన నూతన పాస్ పుస్తకాలు తయారు చేయించి రైతులకు పంపిణీ చేస్తున్నారన్నారు. రైతులు ఇకపై వారి భూములకు సంబంధించి ఆందోళనకు గురి కావద్దని తెలిపారు. తాసిల్దార్ అంబేద్కర్ మాట్లాడుతూ మొదటి విడత సర్వే పూర్తి అయిన 19 రెవెన్యూ గ్రామాల్లో ఈనెల తొమ్మిది వరకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు వీటిపై అభ్యంతరాలు ఉన్న యెడల తాసిల్దార్ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ సర్పంచ్ గంజి మోది నాయుడు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీసర్వేను రైతులు వినియోగించుకోవాలి

### : సొసైటీ చైర్మన్



**నక్కపల్లి, జనవరి 2, మేజర్‌న్యూస్:** భూముల రీసర్వేను రైతులు వినియోగించుకోవాలనినక్కపల్లి పీఏసీఎస్ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి అన్నారు. శుక్రవారం ఉపమాక గ్రామం లో భూమిలు రీసర్వే అవగాహన పై నక్కపల్లి తహసీల్దార్ నరసింహం హమూర్తి అద్వర్యం లోర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భభాంగానక్కపల్లి మండలం ఉపమాక పంచాయతీ భూ సమస్యలు అతి తక్కువగా ఉన్న గ్రామంగా గుర్తింపు పొందిందని నక్కపల్లి పీఏసీఎస్ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి అన్నారు. శుక్రవారం ఉపమాక గ్రామంలో రీసర్వే గ్రామ సభలో ఆయన మాట్లాడారు. భూ సమస్యలు తగాదాలు తమ పంచాయతీ పరిధిలో ఎక్కువగా లేవన్నారు. దీనికి కారణం పెద్దలు, నాయకులు గతంలో పనిచేసిన అధికారుల సహకారమని తెలిపారు. భూముల రీసర్వేను రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమమ్ లో సర్పంచ్ వీరబాబు, సర్వేయర్ సత్తిబాబు నాయకులు పోల్గొన్నారు.

## పట్టాదారు పాసుపుస్తకాలతో రైతులకు మేలు

**- ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్**



**ఆమదాలవలస, జనవరి 2, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం గట్టుముడిపేట (వంజంగిపేట) గ్రామంలో శుక్రవారం గ్రామసభ, రీ-సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ పాల్గొని రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందరరేగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి జనవరి 9 వరకు రైతులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసేందుకు కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. గతంలో జగన్ ఫోటోతో ఉన్న పాస్ పుస్తకాల్లోని తప్పులను సవరించి, ఇప్పుడు కేవలం ప్రభుత్వ రాజముద్ర, క్యూఆర్ కోడ్ లతో అత్యంత పారదర్శకంగా వీటిని రూపొందించారని తెలిపారు. రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లోని రైతులకు స్థానిక గ్రామ సభల ద్వారా రెవెన్యూ సిబ్బంది వీటిని అందజేయనున్నారని తెలిపారు. వెబ్ ల్యాండ్ వివరాలతో కూడిన ఈ కొత్త పాసు పుస్తకాలు రైతులకు పూర్తి భరోసా కల్పించనున్నాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అనుగుణంగా పాలన సాగిస్తుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ నెలవేర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే సాధ్యమన్నారు. రానున్న ఏడాదిలో పరిశ్రమలు విశాఖలో నెలకొల్పి నిరుద్యోగ సమస్య లేకుండా చూస్తున్న చంద్రబాబు నాయుడు మనకు ముఖ్యమంత్రిగా దొరకడం రాష్ట్ర ప్రజలు అద ృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్రావు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సనపల డిల్లేశ్వరరావు, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, జనసేన మండల పార్టీ నాయకుడు వీరగొట్టపు బాలమురళి, టిడిపి మండల అధ్యక్షులు నూక రాజు, సర్పంచ్ పైడి లక్ష్మి, వంజంగి మాజీ సర్పంచ్ ఎండ అప్పలనాయుడు, తాసిల్దార్ రాంబాబు, సచివాలయ, రెవిన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## రాజ ముద్ర తో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**కొత్తూరు, జనవరి 2, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం వసప మరియు సంది పొలం రెవిన్యూ పరిధి లో తహసీల్దార్ వై జోగారావు ఆధ్వర్యంలో రాజ ముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు పంపిణీ చేశారు. వసప లో 63 మంది, సంది పొలం రెవిన్యూ లో 13 మంది రైతులకు అంద జేశారు. ఈ కార్యక్రమానికి మండల దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. సర్పంచ్ ఓలు రౌతు ఆఫీస్, మండల పార్టీ అధ్యక్షులు ఎ మాధవరావు, కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మాతల గాంధీ, జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అరుణ్ కుమార్, ఆర్ యస్ డిటి రామచంద్ర, వీఆర్వో గిరీష్ కుమార్ పట్నాయిక్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఆరోగ్యానికి ప్రభుత్వ భద్రత సీఎం సహాయనిధి

**: మంత్రి అచ్చెన్నాయుడు - ఒక్క రోజే 31 మందికి రూ.17.22 లక్షల సాయం అందజేత - నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.2.39 కోట్ల విలువైన చెక్కుల పంపిణీ**



**కోటబొమ్మాళి, జనవరి 2, మేజర్‌న్యూస్:** ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆరోగ్యానికి ప్రభుత్వ భద్రత ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం కోటబొమ్మాళిలోని ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 29 మంది, మరో ఇద్దరు లబ్ధిదారులకు కలిపి రూ.17,22,027 విలువైన చెక్కులను ఆయన ఒకేసారి పంపిణీ చేశారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ.. టెక్కలి నియోజకవర్గం నుంచి ఇప్పటివరకు 254 దరఖాస్తులు రాగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో 218 మందికి రూ.2,39,71,485 విలువైన చెక్కులను మంజూరు చేయించగలిగామని వివరించారు. మండలాల వారీగా వివరాలను వెల్లడిస్తూ.. కోటబొమ్మాళిలో 68 మందికి రూ.71.19 లక్షలు, సంతబొమ్మాళిలో 79 మందికి రూ.98.99 లక్షలు, టెక్కలి మండలంలో 30 మందికి రూ.30.62 లక్షలు, నందిగాం మండలంలో 41 మందికి రూ.38.89 లక్షల మేర సాయం అందిందని తెలిపారు. మరో 12 దరఖాస్తులు పది రోజుల్లో సిద్ధమవుతాయని, ఇటీవల పంపిన మరికొన్ని దరఖాస్తులు ముఖ్యమంత్రి కార్యాలయంలో పరిశీలనలో ఉన్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో సీఎం సహాయనిధిని పొందేందుకు ఎన్నో ఆంక్షలు ఉండటంతో నిరుపేదలు ఇబ్బందులు పడ్డారు. గత పాలనలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా సీఎం ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నాం. ప్రస్తుత ప్రభుత్వం ఎంతో ఉదారంగా స్పందిస్తూ ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తోందని మంత్రి స్పష్టం చేశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందడమే కాకుండా, వారి ఆర్థిక ఇబ్బందులు తొలగించేలా తమ ప్రభుత్వం క ృషి చేస్తోందని వెల్లడించారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి



**మెలియాపుట్టి, జనవరి 2, మేజర్‌న్యూస్:** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని ప్రయాణీకులకు పాతపట్నం నియోజకవర్గ బీజేపీ సమన్వయకర్త సలాన శరత్ కుమార్ అన్నారు.శు క్రవారం మెలియాపుట్టి పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ పీ .రమేష్ బాబు ఆధ్వర్యంలో పలువురు ద్వీ చక్ర వాహన దారులకు పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ ద్వీచక్రవాహణ దారులు రోడ్డు ప్రమాదాలకు గురై శిరస్త్రాణం లేక మ ృత్యువాత పడుతున్నారని, తప్పనిసరిగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని కోరారు..ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సలాన రాఘవులు, తాడేల భూపతి రావు,వంజంగి రమేష్,శశి,నక్క వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలి




**పలాస, జనవరి 2, మేజర్‌న్యూస్:** ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం కాశీబుగ్గ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న పలాస,వజ్రపుకొత్తూరు మండలాల మినీ అంగన్వాడీ కార్యకర్తలకు పదోన్నతి పత్రాలను ఆమె అందజేశారు.అనంతరం 189 అంగన్వాడి సెంటర్లకు పిల్లలకు సంబంధించి ప్రీ స్కూల్ కిట్స్ ను పంపిణీ చేశారు.ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు,బాలింతలు,గరిణీ స్త్రీలకు పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయాలన్నారు.పిల్లలకు మంచి అలవాట్లు,బుద్దులు,చదువు నేర్పించాలన్నారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పిఓ పార్వతి సూపర్వైజర్ లు యు లత,గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ముంగిటకే రెవిన్యూ సేవలు

**- పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకే నేరుగా పంపిణీ**

**- 9వ తేది వరకూ షెడ్యూల్ ప్రకారం పంపిణీ కార్యక్రమం**

**: జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 2, మేజర్‌న్యూస్:** రెవిన్యూ సేవలను ప్రజలముంగిటకే అందిస్తున్నామని, పట్టాదారు పాసుపుస్తకాలు నేరుగా రైతులకు గ్రామంలోనే పంపిణీ చేయటం జరుగుతుందని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. శుక్రవారం అనకాపల్లి మండలం గోపాలపురం గ్రామంలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ గతంలో జిల్లాలో రీ సర్వే జరిగిన 373 గ్రామాలలో రైతులకి జారీ చేసిన 2,01,841 పట్టాదార్ పాస్ పుస్తకాల స్థానంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ముద్రతో కూడిన కొత్త పట్టాదార్ పాసుపుస్తకములు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లాలో జనవరి 2వ తేది నుండి 9వ తేది వరకూ అన్ని మండలాలలో, సంబందిత గ్రామంలోని సచివాలయం వద్ద షెడ్యూల్ ప్రకారం ప్రజా ప్రతినిదుల సమక్షంలో నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టాదారు స్వయంగా వచ్చి వారి వద్ద గతంలో జారీ చేసిన పట్టాదార్ పాస్ పుస్తకమును అక్కడ ఉన్న సంబందిత రెవిన్యూ అధికారి వారికి అందజేసి కొత్త పట్టాదార్ పాసుపుస్తకము పొందాలన్నారు. రీసర్వే లో రికార్డుల తప్పులను సరిచేసి శు ద్ధమైన రికార్డులతో, రైతులకు వారి భూములపై వివాదం లేని పూర్తి హక్కులు, భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంగా నూతనంగా పట్టాదారు పాసుపుస్తకాలు రూపొందించి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారిక ముద్రతో నూతనంగా పట్టాదారు పాసుపుస్తకాలు జారీచేస్తున్నదని, ప్రభుత్వం షెడ్యూలు ప్రకారం వారం రోజులు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని వారికి సంబంధించిన పాసుపుస్తకాలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో షేక్ అయేషా , స్థానిక ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## టి. సిరసపల్లిలో భూమిల రీ సర్వే



**మునగపాక, జనవరి 2, మేజర్‌న్యూస్:** మండలంలో టి. సిరసపల్లి గ్రామంలో భూముల రీ సర్వే కార్యక్రమాన్ని సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి నాగ అప్పారావు ప్రారంభించారు, రీసర్వే కార్యక్రమంలో బి ఐ ఓ ఎస్ వెంకన్న, మండల రీ సర్వే డీటీ భరత్ లు పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో చేపడుతున్న ఈ రీ సర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియం చేసుకోవాలని, మీ భూముల వద్దకు వచ్చినప్పుడు మీ భూమి, ఆధార్, జిరాక్సి కాపిలతో ఉండాలని సరిహద్దుల విషయంలో సామరస్యంగా, సోదర భావంతో ఉండి వచ్చిన మా రెవెన్యూ అధికారులకు చూపించాలన్నారు, ఈ కార్యక్రమంలో వీఆర్వోలు వి సాయి, ఎం నాగేంద్ర, సర్వేయర్లు ఎస్ వెంకటేష్, సత్య, గిరీష్, ప్రసన్న, రైతులు మద్దాల అప్పారావు,బొడ్డేడ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద ఆసుపత్రి భవనానికి 20 లక్షలు మంజూరు

**– భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన అధికారులు**



**దేవరాపల్లి, జనవరి 2, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ఆయుర్వేద ఆసుపత్రి (ఆయుష్)కి సొంత భవనం త్వరలో సమకూరనుంది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో కొంత స్థలాన్ని నూతన భవన నిర్మాణానికి కేటాయించారు. ప్రస్తుతం ఈ ఆసుపత్రి ఎంపీడీఓ పూర్వ భవనం (పాత భవనం)లో నడుస్తోంది. ఇక్కడ పనిచేసే ఆయుర్వేద వైద్యాధికారి ఎనిమిదేళ్ల క్రిందట బదిలీ అయ్యారు. అప్పటి నుంచి 2022 వరకు దిగువ స్థాయి సిబ్బందితో నడిపించారు. ఆ తరువాత ఆ సిబ్బంది బదిలీ కావడంతో ఆసుపత్రి మూతపడింది. దీనిపై పలుమార్లు పత్రికల్లో కథనాలు ప్రచురితమయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆయుష్ వైద్యానికి తిరిగి జవసత్వాలు వచ్చాయి. కొత్త వైద్యులతో పాటు సిబ్బందిని నియమించారు. దీంతో ఈ ఆసుపత్రి గత ఏడాది జనవరి 11న పునఃప్రారంభమయ్యింది. ప్రభుత్వ ఆసుపత్రిలో పాడుబడిన భవనంలో దీనిని ప్రారంభించగా, దానిని ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎంపీడీఓ కార్యాలయ భవనంలోకి మార్చారు ఈ ఆసుపత్రికి శాస్వత భవనం కోసం కేంద్రప్రభుత్వం ఆయుష్ నిధుల నుంచి రూ. 20 లక్షలు మంజూరు చేసింది. నూతన భవన నిర్మాణ స్థలాన్ని ఆయుష్ డీఈఈ పి మన్మధరావు, ఏఈఈ బి. సంజయ్ నాయుడు, ఆయుర్వేద వైద్యాధికారిణి జి. గ్రీష్మ తదితరులు శుక్రవారం పరిశీలించారు. అనంతరం డీఈఈ మాట్లాడుతూ భవన నిర్మాణ పనులకు సంబంధించి మార్కింగ్ ఇచ్చామన్నారు. పనులు వెంటనే ప్రారంభిస్తామన్నారు. మార్చిలోగా పూర్తి చెయ్యడానికి క ృషి చేస్తామన్నారు. దీంతో పాటు కె.కోటపాడులో రూ.30 లక్షలు, గవరవరంలో రూ.30 లక్షల వ్యయంతో నూతన భవనాల నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు.

## 7న కొత్తపెంటలో దేవానంద స్వామీజీ ఆరాధన మహోత్సవం

**– దేశవ్యాప్తంగా స్వామీజీ భక్తులు, శిష్యులు రాక**

**– భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు**



**దేవరాపల్లి, జనవరి 2, మేజర్‌న్యూస్:** సద్గురు దేవానంద సరస్వతీ స్వామీజీ మహరాజ్( రిషికేశ్ ) 26వ పుణ్య తిథి ఆరాధన మహోత్సవాలను మండలంలోని కొత్తపెంటలో ఈ నెల 7న వైభవంగా నిర్వహించనున్నట్టు సద్గురు దేవానంద దివ్య జీవన్ ట్రస్టు సభ్యులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ నెల 6 నుంచి పూజలు, భజన కార్యక్రమాలతో వేడుకలు ప్రారంభమై, ఆఖరి రోజు 7న ముగుస్తాయన్నారు. బుధవారం పుణ్యతిథి ఆరాధన మహోత్సవానికి దేశ వ్యాప్తంగా స్వామీజీ భక్తులు, శిష్యులు, సాధు సత్పురుషులు అధిక సంఖ్యలో తరలిరానున్నారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వామీజీ ఆశ్రమాన్ని ముస్తాబు చేస్తున్నారు. ముగింపు రోజున పతాక ఆవిష్కరణ, నగర సంకీర్తన, గీత పారాయణం, మహాత్ముల ప్రవచనములు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి పీఠాధిపతులు హాజరవుతారన్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ ఆరాధన ఉత్సవాలను విజయవంతం చేయాలని దేవానందాశ్రమం నిర్వాహకులు కోరారు.

## హర్యానా సాఫ్ట్‌బాల్ పోటీలకు వెళ్లే క్రీడాకారులకు స్పీకర్ అయ్యన్న అభినందనలు

**– క్రీడాకారులకు దాతల ఆర్థిక సాయం**



**నర్సీపట్నం, జనవరి 2, మేజర్‌న్యూస్:** హర్యానాలో ఈ నెల 6వ తేదీ నుండి జరగనున్న జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన ఏపీ జట్టును శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అభినందించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి ఎంపికైన 36 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, వారంతా అదుతేంగా రాణించి, పతకాలు సాధించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల ఖర్చుల నిమిత్తం క ృష?దేవిపేట హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం రూ. 35,000, అనకాపల్లికి చెందిన ప్రముఖ విద్యాసంస్థల అధినేత దాడి రత్నాకర్ రూ. 50,000 ఆర్థిక సాయం అందించారు. ఈ మొత్తాన్ని స్పీకర్ అయ్యన్న తన చేతుల మీదుగా క్రీడాకారులకు అందజేశారు. పోటీల్లో గెలిచి వస్తే క్రీడాకారులను ఘనంగా సన్మానిస్తామని స్పీకర్ ఈ సందర్భంగా వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్లు ఎల్. అర్జున్ రావు. డి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**దేవరాపల్లి, జనవరి 2, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ సర్వే నిర్వహించి రైతులకు నూతన పట్టా పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మండలంలోని కాశీపురం, కాశీపతిరాజు పురం, నాగయ్య పేట, సీతంపేట గ్రామాలలో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి. లక్ష్మీదేవి రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రైతుల భూములకు సంబంధించి పూర్తి భద్రత, పారదర్శకత కల్పించడమే ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. నూతన పట్టా పాస్ పుస్తకం ద్వారా రైతు భూమి వివరాలు ఖచ్చితంగా నమోదు చేయబడతాయని, ఇకపై భూమి మార్పులు, చేర్పులకు అవకాశం లేకుండా ప్రతి మడికి ప్రత్యేకంగా ఎల్పిఎం నెంబర్ కేటాయించామని వివరించారు. దీనివల్ల భూ వివాదాలు తగ్గి రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. పట్టా పాస్ పుస్తకం రైతుకు ఒక చట్టబద్ధమైన ఆధార పత్రంగా ఉపయోగపడుతుందని, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు, బీమా సౌకర్యాలు పొందేందుకు ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. భూమిపై రైతు హక్కులను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు భద్రత కల్పించే పత్రంగా ఈ పాస్ పుస్తకం నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగయ్యపేట, కాశీపురం సర్పంచులు కర్రీ పుష్ప, దేముళ్ళు, ఆదిరెడ్డి వరలక్ష్మి, టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు కర్రి సింహాద్రి నాయుడు, ఉప సర్పంచ్ జక్కాన సత్తిబాబు, కొట్టాడ రవి, కొమ్మినేని క ృష్ణ, తమటపు రాధ, వీఆర్వోలు కాసప్ప, జానకి తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో నేడు అభ్యుదయం సైకిల్ ర్యాలీ

**– జయప్రదం చేయాలని కోరిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గపూర్**



**నర్సీపట్నం, జనవరి 2, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం గంజాయి మాదకద్రవ్యాలు యువత వ్యసనాలకు బానిసై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని తెలియజేస్తూ నర్సీపట్నంలో ర్యాలీ నిర్వహిస్తున్నామని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గపూర్ తెలిపారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నర్సీపట్నం టౌన్ పరిధిలో "అభ్యుదయం సైకిల్ ర్యాలీ" కార్యక్రమంలో భాగంగా, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించుట నిమిత్తం "వాక్‌థాన్ రన్" నిర్వహించబడుచున్నది అని తెలిపారు. ఈ కార్యక్రమం నేడు ఉదయం 09:30 గంటలకు నర్సీపట్నం పట్టణంలోని ఎన్‌టిఆర్ గ్రౌండ్ వద్ద వేదికగా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ వాక్‌థాన్‌లో పోలీసు అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గపూర్ పిలుపునిచ్చారు.

## ఎస్ ఇ జడ్ కాలనీలో పవిత్రమైన ఆలయాలు కూడా బూడిత్తో కలిసిపోతున్నాయి



**అచ్చుతాపురం, జనవరి 2, మేజర్‌న్యూస్:** మండలంలో ఎస్ జెడ్ కాలనీ పరిధిలో ఉన్న నాయన పల్లి గ్రామంలో బిల్స్ ఉన్న శ్రీ శ్రీ రాములవారి ఆలయం రోడ్లు బూడిదతో నిండిపోయింది అందువలన గ్రామస్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవాలయాలను పాడవకుండా కాపాడాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## పి జి ఆర్ ఎస్ పై ఎండిఓ విచారణ



**చోడవరం (రావికమతం), జనవరి 2, మేజర్‌న్యూస్:** పెన్షన్ మంజూరు చేయాలని పిజిఆర్ఎస్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎండిఓ ఎన్ సీతారామస్వామి శుక్రవారం విచారణ చేపట్టారు. చోడవరం మండలం గౌరీపట్నం గ్రామానికి చెంది కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న రామక ృష? పెన్షన్ మంజూరు చేయాలని పిజిఆర్ ఎస్ లో జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు ఈ మేరకు ఎండిఓ సీతారామస్వామి రామక ృష? ఇంటికి వెళ్లి వివరాలు సేకరించారు ప్రస్తుతం క్యాన్సర్ రోగులకు పెన్షన్ సౌకర్యం లేదని తెలిపారు. నివేదికను జిల్లా కలెక్టర్ కు పంపుతామన్నారు.. అనంతరం గ్రామ సచివాలయంలో సిబ్బందితో సమావేశం అయ్యారు పారిశుధ్యం పై జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించు చున్నందున ఏరోజుకారోజు పారిశుధ్య పనులు పూర్తిచేయాలని తెలిపారు.

# మన పల్లెకు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొన్న పంచకర్ల

**పరవాడ, జనవరి 2, మేజర్‌న్యూస్:** మన పల్లెకు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు శుక్రవారం మండలంలో గల రావాడ, పరవాడ, కన్నూరు, పెదముషిడివాడ



గ్రామాలలో పర్యటించారు. పరవాడ మండలం సింహాద్రిఎన్టిపిసి, హిందూజా, ఫార్మ పరిశ్రమల కారణంగా తీవ్ర కాలుష్యం ఏర్పాడుతోందని వీటి భారి నుండి రక్షించాలని అంటూ పలువురు ప్రజలు ఎమ్మెల్యే పంచకర్లను వేడుకున్నారు. స్థానికంగా ఎన్ని పరిశ్రమంలో ఉన్నా స్థానికులకు మాత్రం పరిశ్రమంలో ఉపాధి దొరకడం లేదని తమకు ఉపాధి అవకాశాలు కల్పించాలని పలువురు ఎమ్మెల్యే పంచకర్ల కు విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రాలు సమర్పించారు. సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ పరవాడ మండలంలో వాయు కాలుష్యం నీటి కాలుష్యమును మరియు నిరుద్యోగ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తా అని ప్రజలకు తెలిపారు. బొగ్గు లారీల కాలుష్యంపై ఎప్పటికప్పుడు ఆ యాజమాన్యాలకు నిబంధనలు పాటించాలని హెచ్చరికలు జారీ చేస్తున్నామని, పోలీసులు అధిక లోడుతో ప్రయాణిస్తున్న లారీల పై కఠిన చర్యలు తీసుకోవాలని మరొకసారి స్థానిక పోలీస్ సిబ్బందికి ఆయన ఈ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న లారీలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఫార్మాసిటీ యాజమాన్యాలతో ఈ మధ్యకాలంలో చర్చలు జరిపిస్తామని, త్వరలో ఫార్మలో స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగాపరవాడ మండల ప్రధాన కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ నిర్వహిస్తున్న పట్టాదారు పాసుబుక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఈ బోనంగి గ్రామ పంచాయతీకి సంబంధించిన రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు,పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కన్నూరు వెంకటరమణ,జనసేన మండల పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు పైలా జగన్నాథరావు, మాసవరపు అప్పలనాయుడు , జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బుగిడి రామ గోవిందరావు, ఎంపీటీసీ ఓమ్మి వెంకటరావు మడక రమణ ,మడక వెంకటరమణ,మరియు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కూటమి నాయకులు పాల్గొన్నారు. పలువురు డ్వాక్రా మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో తెదేపాను బలోపేతం చేయాలి



**విశాఖపట్నం, జనవరి 2, మేజర్‌న్యూస్:** క్షేత్రస్థాయిలో తెదేపాను బలోపేతం చేయాలని విశాఖపట్నం పార్లమెంట్ పార్టీ అధ్యక్షుల చోడి వెంకట పట్టాభి రామ్ తెలిపారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు సక్రమంగా అందేలా చూడాలన్నారు. సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. 34 వ వార్డు తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షులు, సోషల్ వర్కర్ కండెల రాజు చోడి వెంకట పట్టాభి రామ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కండెల రాజు మాట్లాడుతూ పార్టీలో సీనియర్ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. కూటమి సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. రానున్న జీవీఎంసీ ఎన్నికలలో కూడా కూటమి సర్కారు జెండా ఎగరవేస్తుందని తెలిపారు. పార్టీలో అలాగే పదవులలో దళిత సామాజిక వర్గానికి మరింత ప్రియారిటి ఇవ్వాలని కోరారు. చోడి వెంకట పట్టాభి రామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వములోనే దళితులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. దళిత సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులకు తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. పార్టీలో వారికి కీలక పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని మంచి అవకాశాలు ఉంటాయని స్పష్టం చేశారు.

# ఆర్క్యూ వ్యాలీ స్కూల్ విద్యార్థుల ప్రతిభ అమోఘం

## - భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు




**విశాఖపట్నం, జనవరి 2, మేజర్‌న్యూస్:** ఆర్క్యూ వ్యాలీ స్కూల్ విద్యార్థుల ప్రతిభ అమోఘమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కొనియాడారు. ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్క్యూ వ్యాలీ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన అదుతేాలు అందర్నీ ఆశ్చర్యపరిచాయి. వారి ప్రతిభకు ఏడు రికార్డులు నమోదు అయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ అదుతే నైపుణ్యంతో రికార్డులు సాధించిన ఆర్క్యూ వ్యాలీ స్కూల్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. సుమారు 45 మంది విద్యార్థులు బ్లైండ్ ఫోల్డ్ ద్వారా ప్రదర్శించిన సిక్స్త్ సెన్స్ అదుతేాలు అందరిని అబ్బుర పరిచాయని ప్రశంసించారు. నాకు తెలిసి ఆంధ్ర ప్రదేశ్ లోనే ఈ స్కూలు విద్యార్థులు మాత్రమే ఈ ఘనత సాధించారని అన్నారు. విద్యార్థులను ఇంత అదుతేంగా తీర్చిదిద్దిన స్కూలు చైర్పర్సన్ డాక్టర్ మజ్జి సాయి లక్ష్మికి అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. లేదంటే ఈ పిల్లలు చేసే అదుతేాలను చూసే అవకాశం ఉండేది కాదని తెలిపారు. కళ్లకు గంతలు కట్టుకొని అక్షరాలను, బొమ్మలను, రంగులను గుర్తించడం అనేది సామాన్య విషయం కాదన్నారు. నిజంగా విద్యార్థులు రికార్డులకు అర్హులని కొనియాడారు. ఆర్క్యూ వ్యాలీ స్కూల్ చైర్పర్సన్ డాక్టర్ మజ్జి సాయి లక్ష్మీ మాట్లాడుతూ సాధన ద్వారా ఏదైనా సాధ్యమని తమ విద్యార్థులు నిరూపించారని కొనియాడారు.అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే ఈ కార్యక్రమం ఒక ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ప్రతి ఒక్కరిలో కూడా ఒక శక్తి ఉంటుందని దానిని సరైన విధంగా సద్వినియోగం చేసుకుంటే మానసికంగా, శారీరకంగా ఉన్నతంగా ఎదగడంతోపాటు జీవితంలో పరిపూర?త సాధించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యార్థులు 7 రికార్డులు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసి తమ పిల్లలకు ఆశీస్సులు అందజేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ రికార్డ్స్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ కెవి రమణారావు, సినీ నటులు ప్రసన్నకుమార్,అలీ, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగల్లో శాంతి భద్రతలే లక్ష్యం..

## - ప్రజలలో అవగాహనకు పెందుర్తి పోలీసుల వినూత్న చర్య



**పెందుర్తి, జనవరి 02, మేజర్‌న్యూస్:** రాబోయే పెద్ద పండుగలు, గ్రామ దేవత పండుగలను శాంతియుతంగా, ఆనందంగా జరుపుకునేలా ప్రజలలో అవగాహన కల్పించేందుకు పెందుర్తి పోలీస్ శాఖ ముందడుగు వేశారు. శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా, పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, రద్దీగా ఉండే ప్రాంతాలు, గ్రామ కేంద్రాలు, ప్రజలు అధికంగా గుమికూడే ప్రదేశాలలో హెచ్చరికలతో కూడిన అవగాహన ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీల ద్వారా పండుగల సమయంలో జరగే అక్రమ కార్యకలాపాలపై ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఈ సందరరేగా సీఐ మాట్లాడుతూ, పండుగలు అనేవి ఆనందం, ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకలని తెలిపారు. అయితే పండుగల పేరుతో కోడిపందాలు, పేకాట, గుండాట వంటి జూద కార్యకలాపాలు నిర్వహించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొన్నా లేదా నిర్వహించినా కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జూదం మరియు అసాంఘిక కార్యకలాపాల వల్ల కుటుంబాలు విఛిన్నం కావడం, ఆర్థిక నష్టాలు, గొడవలు తలెత్తడం వంటి దుష్పరిణామాలు చోటుచేసుకుంటాయని తెలిపారు. అందువల్ల ప్రజలు పండుగలను చట్టబద్ధంగా, శాంతియుతంగా జరుపుకొని పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఎక్కడైనా అసాంఘిక లేదా అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనించిన వెంటనే డైల్ 112 కు సమాచారం ఇవ్వాలని, అందించే వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు భరోసా ఇచ్చారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో నేరరహిత, శాంతియుత వాతావరణం కొనసాగించేందుకు ప్రజల సహకారం అత్యంత అవసరమని, పండుగలను అందరూ సుఖశాంతులతో జరుపుకోవాలని పెందుర్తి పోలీస్ శాఖ విజ్ఞప్తి చేశారు.



## యోగా మహిళల ఏయూ జట్టు ఎంపిక



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 2, మేజర్‌న్యూస్:** ఆంధ్రాయూనివర్సిటి యోగా మహిళల జట్టు ఎంపిక జరిగింది. ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటి కి వెళ్లే మహిళల యోగా జట్టు బెంగుళూరు డీమ్డ్ యూనివర్సిటి స్వామి వివేకానందా యోగా అనుసంధాన సంస్థాన లో జనవరి 5 నుంచి 9వ తేదీ వరకు యోగా పోటీలు జరగనున్నట్లు ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్ విజయమోహన్ తెలిపారు. ఈ సందరరేగా క్రీడాకారులను అభినందించారు. ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి తెలియజేస్తూ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొనేందుకు ఏయూ నుంచి పి. జయలక్ష్మి, సిహెచ్ శిరీష, బి. ఢిల్లేశ్వరి, ఎ. సరస్వతి, ఎ. రాజేశ్వరి, బి. వనజ ఎంపికయ్యారన్నారు. కోచ్ గా కె.వి.ఎన్ మూర్తి ఉన్నారని తెలిపారు.

## జాతీయ సీనియర్ వాలీబాల్ టోర్నీకి ఆంధ్ర జట్టు కి ప్రశాంత్



**విశాఖఎడ్యుకేషన్, జనవరి 2 మేజర్‌న్యూస్:** జాతీయ సీనియర్ పురుషు ల వాలీబాల్ టోర్నీలో పాల్గొనే ఆంధ్ర జట్టును శుక్రవారం ప్రకటించారు. వా రణాసిలో జరగనున్న 72వ జాతీయ వాలీబాల్ టోర్నీలో పాల్గొనే ఆంధ్ర పురుషుల జట్టుకు నగరానికి చెందిన అంతర్జాతీయ వాలీబాలర్, జీఎస్టీ అండ్ కస్టమ్స్ విశాఖ శాఖ ఉద్యోగి పిన్నమరాజు ప్రశాంత్ కెప్టెన్ వ్యవహరించ నున్నారు. జట్టులో ఎస్.సుధీర్ కుమార్, ప్రళయకావేరి గణేష్, వీరి వెంకటేష్, మైలపల్లి సత్యం, బీర భానుబాబు, మంతెన మనోజ్ దత్తా, ఐ.కళ్యాణ్కుమా ర్, గుబ్బల శ్రీనివాస్, బుర్ల హేమంత్, బోకం ఆదిత్య, గోపిరెడ్డి వెంకటశివ, పెనుమస్త క ృష? చైతన్య ప్రాతినిధ్యం వహించనున్నారు. ప్రతిష్టాత్మక జాతీయ టోర్నీలో పాల్గొంటున్న ఆంధ్ర జట్టు సభ్యులను అసోసియేషన్ ప్రతినిధులు అభినందించి పతకం సాధించాలని ఆకాంక్షించారు.

## ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి వీర కుమార్ సింగులూరి డాక్టరేట్



**విశాఖఎడ్యుకేషన్, జనవరి 2 మేజర్‌న్యూస్:**ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫిలాసఫీ అండ్ రిలీజియస్ స్టడీస్ డిపార్టుమెంటు ప్రొఫెసర్ బుంగ రవి బాబు, డాక్టర్ ఎన్ సోలమన్ బెన్నీ సంయుక్త పర్యవేక్షణలో "రోల్స్ అండ్ రెస్పాన్సిబిలిటిస్ ఇన్ జర్నలిజం" అనే అంశం పై పరిసోదనకు గాను పిహెచ్డ్ ప్రదానం చేసారు. డిపార్టుమెంటు లో అధ్యాపకులు రీసెర్చ్ స్కాలర్స్ అందరు డాక్టర్ వీర కుమార్ సింగులూరి అబినందనలు తెలియజేస్తూ శు భాకాంక్షలు తెలిపారు. డాక్టర్ వీర కుమార్ సింగులూరి ఈ ప్రాముఖ్యమైన విద్య విజయానికి మనసూార్తీగా శుభాకాంక్షలు తెలిపారు.

# ఉత్తరాంధ్ర కళలకు కేరాఫ్ అడ్రస్



**అక్కయ్యపాలెం, జనవరి 2, మేజర్‌న్యూస్:** కళలకు కేరాఫ్ అడ్రస్ ఉత్తరాంధ్ర అని, అంతర్జాతీయ స్థాయిలో విశాఖలో డాన్స్ కాంగ్రెస్ జరగడం గర్వనీయంగా ఉందంటూ మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఉదయం మద్దిలపాలెం, కళాభారతిలో ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ ట్రెడిషనల్ డాన్స్ కాంగ్రెస్ 2026 వేడుకలను ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ప్రారంభించారు. అనంతరం గంటా మాట్లాడుతూ అంతర్జాతీయంగా ఏర్పాటు చేసే వాటికి ఎంత స్పందన ఉందో, అంత స్పందన ఈ డాన్స్ కాంగ్రెస్ లో కనిపిస్తుందన్నారు. ప్రభుత్వం తరఫున ఇటువంటి కార్యక్రమానికి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. విశాఖ ఆర్థిక క్యాపిటల్ అని, నేడు కల్చరల్ క్యాపిటల్ గా మారుతుందన్నారు. టూరిజంతో పాటు కల్చరల్ ను కూడా అభివ ృద్ధి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రాల నుండే కాకుండా విదేశాల నుండి కూడా కళాకారులు డాన్స్ కాంగ్రెస్ కి రావడం ఆనందంగా ఉందన్నారు. రచయితలు, కళాకారులు ఎంతోమంది ఇక్కడ ఉన్నారన్నారు. కళా రంగానికి వైజాగ్ హబ్ గా మారుతుందని తెలిపారు. మట్టిలో మాణిక్యాలు ఎన్నో ఉన్నాయని, వాటిని వెలికి తీసి ప్రోత్సహించాలంటూ కళలకు, గుర్తింపు గౌరవం తీసుకురావలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. లీడర్ రమణమూర్తి కళాకారులకు ఎంతో ప్రోత్సహిస్తున్నారని, వారి మనవళ్లను కూడా ఈ రంగంలోకి తీసుకురావడం అభినందించదగ్గ విషయం అన్నారు. విశాఖలో హైదరాబాద్ తరహాలో రవీంద్ర భారతి లాంటి ఆడిటోరియం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కొత్త సంవత్సరంలో ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విక్రమ్ గౌడ్ కి గంటా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందరరేగా మణిపూర్ న ృత్య కళాకారిణి, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ దర్శిని జవేరి, కరా?టక ఎఫ్ సి డి ఎఫ్ ఓ సెక్రటరీ సాయి వెంకటేష్, ప్రోగ్రాం డైరెక్టర్ కెవి సత్యనారాయణ, కళాకారులను అతిథులు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ముందుగా కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి, ఆధ్యాత్మిక న ృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. కార్యక్రమంలో లీడర్ రమణమూర్తి, నిర్వాహకులు విక్రమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనందపురం లో సమస్యలను పరిష్కరించాలంటూ ఎమ్మెల్యేకు వినతి



**ఆనందపురం, జనవరి 2, మేజన్‌న్యూస్:** ఆనందపురం మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్థానిక నాయకులు శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుకు వినతిపత్రం ద్వారా అందజేశారు. ఆనందపురం ఎంపీడీవో కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుకు మండల నాయకులు సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ఈ సందరరేగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి మూడు సెంట్ల ఇల్లు స్థలాలు మంజూరు చేయాలని, ఆనందపురం లో గల పూల మార్కెట్‌ను విస్తరించాలని కోరారు. గుడిలోవ దేవస్థానానికి వెళ్లే జాతీయ రహదారిపై దూరం నుంచే కనిపించే విధంగా సింహద్వారం ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే తర్లువాడ కొండపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఆనందపురం–బోకురుపాలెం రోడ్డును విస్తరించడంతో పాటు, నీలకుండీలు జంక్షన్ నుండి చిన్నాపురం వెళ్లే రోడ్డును డివైడర్‌తో రెండు మార్గాలుగా అభివ ృద్ధి చేయాలని సూచించారు. ఆనందపురం డిగ్రీ కళాశాల సమీపంలో ఇంటర్ కళాశాల ఏర్పాటు చేయడానికి అవసరమైన గదులు, తరగతి గదుల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ఇదేక్రమంలో నీలకుండీలు జంక్షన్ వద్ద నాన్‌వెజ్ గొర్రెలు, మేకల మార్కెట్ ఏర్పాటు చేయాలని, అన్ని పంచాయతీల్లో స్మశానవాటికలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అప్పారావు, సర్పంచ్ బి ఆర్ బి నాయుడు, పిఏసిఎస్ పాండ్రంకి అప్పలరాజు రౌతు నాగరాజు , గన్నెడ్డి సోంబాబు, మహంతి శివాజీ తదితరులు పాల్గొని వినతి పత్రం అందజేశారు.

## పలువురు అధికారులకు నూతన శుభాకాంక్షలు

### తెలియజేసిన జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు





**ఆనందపురం, జనవరి 2, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లా విజిలెన్స్.. మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లాలోని పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ గారిని, పోలీస్ కమిషనర్ గారిని, ఆర్.డి.ఓ ని మరియు విశాఖపట్నం పోర్ట్ డిప్యూటీ కమిషనర్ గారిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర అభినందనలు తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని వివిధ మండలాల తహశీల్దార్లను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ ప్రతినిధులుగా: ప్రొఫెసర్ టి. సుబ్బారాయుడు (ఆంధ్ర యూనివర్సిటీ) గుండు అప్పలరాజు (ఇన్వెస్టిగేషన్ జర్నలిస్ట్) బోనెల ఏసేబు దుమ్మెద అప్పల సూరి జలగడుగుల శ్రీనివాసు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.ఈ సందరరేగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. జిల్లా యంత్రాంగం మరియు విజిలెన్స్ కమిటీ సమన్వయంతో ప్రజలకు, ముఖ్యంగా అణగారిన వర్గాలకు మరింత మెరుగైన న్యాయం చేకూరాలని, నూతన సంవత్సరంలో జిల్లా మరింత అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. అధికారులందరూ సానుకూలంగా స్పందించి కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# రైతులకురాజ్యముద్ర తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**వి మాడుగుల, జనవరి 2, మేజర్‌న్యూస్:** శుక్రవారం పొంగలిపాక లో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి తహసిల్దార్ కె రమాదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రెండో తేదీ నుండి 9వ తేదీ వరకు ఈ పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఆమె అన్నారు శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ రైతులకు వారి వారి తాత తండ్రుల నుండి సంక్రమించిన భూములకు చెందిన పట్టాదారు పాసు పుస్తకాలపై రాజకీయ నాయకుల ఫోటోలు ఉండటం చాలా దారుణమని , అన్ని గుర్తించిన కూటమి ప్రభుత్వ అధికార చిహ్నామైన "రాజముద్ర'ను ముద్రించి పాస్ పుస్తకాలను అందజేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ నూతన పాసు పుస్తకాల తయారీలో టెక్నాలజీనిఉపయోగించి పుస్తకం పై ఉండే క్యూ ఆర్ కోడ్ ద్వారా తమ భూమి వివరాలను ఎప్పటికప్పుడు తెలుసు కోవచ్చునని, అలాగే ఒకరి భూమి మరొకరు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకునే పద్ధతికి ఈ పుస్తకం ద్వారా స్వస్తి చెప్పామని ఆయన అన్నారు. అనంతరం డి.సి.సి.బి చైర్మన్ కోన తాతారావు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, తదితరులు ప్రసంగించారు. తదుపరి పొంగలిపాక, శివ రాంపురం, గ్రామాలకు చెందిన 720 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. తదుపరి కింతలి పి ఏ ఎస్ ఎస్ పర్సన్ ఇంచార్జ్ ఉండూరు దేముడు గ్రామంలో గల పడాల చెరువు కు రహదారి నిర్మాణానికి ,రామాలయం ముందు కళ్యాణ మండపం నిర్మాణానికి, అభ్యర్థించ గా వాటి నిర్మాణానికి శాసనసభ్యులు బండారు అంగీకారం వ్యక్తం చేశారు. తదుపరి కింతలి గ్రామంలో సహకార సంఘం భవన నిర్మాణానికి సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ కోన తాతారావు ను నిధులు మంజూరు చేయమని అడగగా సుముకుత వ్యక్తం చేశారు. నెల రోజుల్లో నిధులు మంజూరు చేయడానికి ఆయన హామీ ఇచ్చారు అలాగే శివ రాంపురం గ్రామంలో కూడా ఆలయ నిర్మాణానికి అభ్యర్థించగా, ఎమ్మెల్యే బండారు స్పందిస్తూ ఆలయ నిర్మాణానికి తగిన స్థలం కేటాయిస్తే తిరుమల తిరుపతి దేవస్థానం నుండి నిధులు రప్పిస్తాన ని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, పెద్దేరు జలాశయం చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు, పొంగలపాక సర్పంచ్ నాయుడు సత్యనారాయణ కింతలి సర్పంచ్ మై చర్ల భవాని సన్యాసిరావు, పార్టీ మండల అధ్యక్షులు నందారపు సన్యాసిరావు టిడిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, పుప్పాల రమేష్, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గ(ట్రెడ్డి శివాజీ జనసేన మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతురావు వమ్మలి సర్పంచ్ సుంకరి సింహాచలం నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ వడ్డీ రాజ్ కుమార్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మరియు జనసేన బిజెపి కూటమి నాయకులు నాయకులు, కార్యకర్తలు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల చేతికి నేరుగా పాస్ పుస్తకాల పంపిణీ

**- తహశీల్దార్ జి. ఆనందరావు**



**అనకాపల్లి, జనవరి 2, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఆర్డీఓ షేక్ ఆయేషా ఆదేశాల మేరకు అనకాపల్లి మండల పరిధిలో రీ సర్వే పూర్తయిన నాలుగు గ్రామాలలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పట్టాదార్ పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించామని తహశీల్దార్ జి. ఆనందరావు తెలిపారు. మారేడిపూడి అగ్రహారం గ్రామంలో 75, గోపాలపురం 286, సీహెచ్ ఎన్ అగ్రహారం 409, గొలగాం 709 మంది రైతులకు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరయ్యాయని వీటిని ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి కూటమి నాయకుల సమక్షంలో రైతులకు నేరుగా ఈ-కేవైసీ చేసి అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డీటీ సోమశేఖర్, మండల సర్వేయర్ గోవింద రాజులు, ఆర్ఐ శివ, వీ ఆర్వోలు గోపాలపురం వెంకటేష్, మారేడుపూడి పద్మ, సీహెచ్ ఎన్ అగ్రహారం ఈశ్వరరావు,గొలగాం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల నిధుల ఆడిట్...



**నరసన్నపేట, జనవరి 2, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం నిధుల వినియోగంపై ఆడిట్ నిర్వహించారు. మండలంలోని రావులవలస, వివిన్పురం, ఉర్లాం ప్రైమరీ, ఉర్లా ఉన్నత పాఠశాల, కొత్త పాలవలస, చిక్కాల వలస, బోర్డు మోడల్ ప్రాథమిక పాఠశాల, వి.డి కాలనీ పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏజీ ఆడిట్ నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన ఖర్చులు వివరాలు, మిడ్ డే మీల్ రికార్డ్స్, ఎఫ్ ఎల్ అండ్ రిపోర్ట్స్, ఆర్ఓ వాటర్ ప్లాంట్, పాఠశాల నిధులకు సంబంధించిన రికార్డులు, స్కూల్ గ్రాండ్స్ రికార్డులను తనిఖీ బృందం పరిశీలించారు. మండల విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో ఈ ఆడిట్ నిర్వహించారు. ఐ ఎల్ ఎం స్వాములు, ఎల్ సత్యనారాయణ డి భాస్కరరావు ఈ తనిఖీలలో పాల్గొన్నారు. ఎంఈఓ లో శాంతారావు, దాలినాయుడు ఉన్నారు.

# ఇప్పిలిలో కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ

**- ముఖ్య అతిథులుగా శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ,జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ - భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సు - 911 మంది రైతులకు రాజమద్రతో పాస్ పుస్తకాలు పంపిణీ - ఇప్పిలి పంచాయతీ సమస్యలపై తక్షణ చర్యలు రెవెన్యూ సమస్యల పరిష్కారానికి మరల జనవరి 11 12న ఇప్పిలిలో రెవెన్యూ సదస్సు**



**శ్రీకాకుళం, జనవరి 2, మేజర్‌న్యూస్:** ఇప్పిలి గ్రామంలో రైతులకు రాజముద్రతో కూడిన 911 కొత్త పట్టాదారు పాస్, ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ రైతులకు అందజేశారు. ఇప్పిలి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఇప్పిలి గ్రామంలో బలివాడ కుందువానిపేట కొనుగోలువానిపేట రెవెన్యూ భూములు ఉన్నాయని, ఇప్పిలి భూములు శ్రీకూర్మం పంచాయతీలో ఉన్నాయని వీటి సమస్యలను రెవిన్యూ మంత్రి దృష్టికి తీసుకెళ్లి శ్రీకూర్మం రి సర్వేలో సరిదిద్దు ఎందుకు కృషి చేస్తానని, నోషనల్ ఖాతాలో ఉన్న భూములను సరిదిద్దుతామని, పురాతన శివాలయం అభివృద్ధికి, కాలువల ఆధునికరణకు ఇరిగేషన్ అధికారులతో ప్రతిపాదన సిద్ధం చేస్తామని, ఉపాధి పనులు కల్పించేందుకు ఉపాధి అధికారులతో మాట్లాడి 125 రోజులు పని కల్పించే విధంగా కృషి చేస్తామని, పెన్షన్లకు అర్హులైన వారికి కొత్త పెన్షన్లు మంజూరుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు వాటర్ ట్యాంక్ నిర్మాణం కొరకు చర్యలు, ఇటీవల ప్రభుత్వం తీసుకున్న చర్యల్లో భాగంగా సత్కారం భూ సమస్యలు పరిష్కారం కొరకు జేసి నుండి కొన్ని అధికారాలను ఆర్డీవోకు ఆర్డిఓ నుండి కొన్ని అధికారాలను ఎమ్మార్వోలకు బదరహిస్తూ సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు నిమిత్తం ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. జాయింట్ ఎల్పీఎంలు ఎటువంటి రుసుము చెల్లించకుండా పరిష్కరించడానికి చర్యలు చేపట్టమని, రైతుల భూములపై రైతులకు హక్కులను కల్పిస్తూ కేవలం ప్రభుత్వ రాజముద్రలతో ముద్రించిన పట్టాదారు పాస పుస్తకాలను అందిస్తున్నామని, పాస్ బుక్లలో తప్పులు ఏదైనా దొర్లితే సరిదిద్దు ఎందుకు మరల జనవరి 11, 12 తేదీల్లో రెవిన్యూ సదస్సు ఉంటుందని సమస్య పరిష్కారానికి రెవెన్యూ అధికారులు చర్యలు చేపడతారని, గ్రామంలో స్మశాన వాటికకు రోడ్డును కాంపౌండ్ వాల్ను నిర్మించేందుకు కృషి చేస్తామని, రోడ్లు డ్రైన్లు సత్వరం పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే 22 ఏ భూ సమస్యను పరిష్కరించమని, క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా భూహక్కు పత్రాలను అందిస్తున్నామని, బయోమెట్రిక్ విధానం ద్వారా, ఆన్లైన్లో రషీద్ ఇచ్చి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నామని, జల్జీవన అధికారులతో మాట్లాడి రోడ్లు పాడవకుండా వాటర్ పైప్ లైన్ వేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఎలక్ట్రికల్ కేబుల్ వైర్లను మార్చేందుకు ఎలక్ట్రికల్ అధికారులతో మాట్లాడతామని, పీహెచ్సీ సబ్ సెంటర్ వివరాలను తెలుసుకొని అవసరమైన చర్యలు తీసుకుంటామని. పేర్కొన్నారు. శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి నిరంతరం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. పాస్ పుస్తకాలలో తప్పులు దొర్లితే సరిచేస్తామని తెలిపారు. రాజమద్రతో కూడిన పాస్ పుస్తకాలు అందుకున్న రైతులు చాలా సంతోషం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో మొట్టమొదటిసారి ఇత్తిలి గ్రామంలో పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం చేయడం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం తాసిల్దార్ గణపతి, రెవెన్యూ అధికారులు, సచివాల సిబ్బంది, కూటమి నాయకులు, పీజీ పేట, అలిగాం, ఇప్పిలి, బలివాడ పంచాయతీ సర్పంచులు, కనుగులవానిపేట, కుందువానిపేట, కల్లేపల్లి, ఇప్పిలి గ్రామాల గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణ కోసం సహాయ సహకారాలు అందించనున్న ముత్యాల వెంకటేశ్వరరావు

**- పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోగల ఎస్ రాయవరం మండలం పెనుగోలు గ్రామంలోని గల దేవాలయమునకు**



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 2, మేజర్‌న్యూస్:** దేవాలయాలు మన సంస్కృతి, ఆధ్యాత్మికత, మరియు సమాజం యొక్క కేంద్రాలు అని ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని ఎం వి ఆర్ ప్రధాన కార్యాలయం నందు పాయకరావుపేట నియోజవర్గం ఎస్ రాయవరం మండలం పెనుగోలు గ్రామంలో గల అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయం నిర్మాణ కమిటీ సభ్యులు ఎం వి ఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.దీనిలో భాగంగా ఎం వి ఆర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి,పుష్పగుచ్చాన్ని అందించి సాలువాతో సత్కరించారు.ఈ మేరకు, ఆలయ నిర్మాణం కోసం తమ వంతు ఆర్థిక సహాయం చేయాలని ఎం.వి.ఆర్ ను వారు కోరారు. దానికనుగు ణంగా ఎంవిఆర్ సానుకూలంగా స్పందించారు.దేవాలయాలు మనకు శాంతి, ఆనందం, మరియు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందిస్తాయని, వాటి నిర్మాణం పట్ల తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలని ఎం వి ఆర్ కమిటీ సభ్యులకు సూచించారు.దేవాలయాలు సామాజిక సంబంధాలకి కేంద్రాలని, వాటి పరిరక్షణ పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ చైర్మన్ ఐవీ రత్నం (బాబి), రాజు, కె సత్యనారాయణ తో పాటు అమ్మాజీ మరియు ఎం వి ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.